Published from Ananthapuramu
PRGI NO:APTEL/2023/90641

# ప్రజాభూమి
ఇది ప్రజల వెలుగు
Prajabhoomi Telugu Daily
www.prajabhoomi.com



మత్స్యకారుల ఆర్థిక అభివృద్ధికి కోసం ప్రభుత్వం కట్టుబడి ఉంది

అనంతపురము ANANTHAPURAMU | సంపుటి:03 Vol.No.03 | సంచిక:22 Issue No.22 | శనివారం Saturday | సెప్టెంబరు 13, 2025 13 September 2025 | ఎడిటర్: కె.పురుషోత్తమకుమార్ Editor: K.Purushothamakumar | పేజీలు :12 Pages 12 | వెల: 3 రూ Rs 3\-
published from Vijayawada,Kakinada, Ananthapuramu, Kadapa, Eluru Circulated at AndhraPradesh & Telangana

## సెప్టెంబర్ 15 నుంచి నైరుతి రుతుపవనాల తిరోగమనం : ఐఎండీ



న్యూఢిల్లీ:దేశంలో వ్యవసాయ రంగానికి అత్యంత ప్రాముఖ్యంగా భావించే నైరుతి రుతుపవనాల తిరోగమనంపై భారత వాతవరణ శాఖ(ఐఎండీ) కీలక అప్డేట్ ఇచ్చింది. రుతుపవనాల తిరోగమనం సెప్టెంబర్ 15 నుంచి ప్రారంభమయ్యే అవకాశం ఉందని ఐఎండీ శుక్రవారం వెల్లడించింది. సాధారణంగా జూన్ 1న నైరుతి రుతుపవనాలు దేశంలోకి ప్రవేశిస్తాయి.

మిగతా 2లో

## జగన్ అసెంబ్లీకి రావాలి: పవన్ కల్యాణ్



ఢిల్లీ :భారత రాజ్యాంగాన్ని గౌరవించి వైసీపీ అధినేత జగన్ అసెంబ్లీ సమావేశాలకు హాజరు కావాలని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సూచించారు. బహుశా వైసీపీకి వేరే రాజ్యాంగం ఉందే మోనని, కానీ అది తమ ప్రభుత్వంలో చెల్లదని ఆయన వ్యాఖ్యా నించారు. ఆంధ్రప్రదేశ్‌లో నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా (ఎన్‌ఎస్‌డీ) క్యాంపస్‌ను ఏర్పాటు చేసే ఆలోచన ఉందని పవన్ తెలిపారు. ఈ ముఖ్యమైన ప్రతిపాదనపై ముఖ్యమంత్రి చంద్రబాబుతో త్వరలోనే చర్చించనున్నట్లు ఆయన వెల్లడించారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న ఆయన నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా కార్యాలయాన్ని సందర్శించారు. అనంతరం విలేకరులతో మా ట్లాడుతూ ఈ విషయాలను పంచుకున్నారు. ఎన్‌ఎస్‌డీ క్యాంపస్ ఒక చిన్నపాటి భారతదేశంలా ఉందని పవన్ అభిప్రాయపడ్డారు. తనకు నటనలో శిక్షణ ఇచ్చిన గురువు సత్యమూర్తి ఈ సంస్థ గురించి ఎంతో గొప్పగా చెప్పేవారని ఆయన గుర్తుచే సుకున్నారు. సమాజంలో కళలకు సరైన ప్రోత్సాహం లేకపోతే హింస పెరిగే ప్రమాదం ఉంటుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం తెలుగు సినిమా ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిందని, సినీ పరిశ్రమకు ఏపీ ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని భరోసా ఇచ్చారు. ఇండస్ట్రీకి అవసరమైన సౌకర్యాలు, రాయితీలపై తగిన కార్యాచరణ రూపొందిస్తున్నామని పవన్ స్పష్టం చేశారు.అంతకుముందు, ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి పవన్ హాజరయ్యారు. అపార అనుభవజ్ఞుడైన రాధాకృష్ణన్ ఉపరాష్ట్రపతి పదవికి మరింత గౌరవాన్ని తీసుకువస్తారని, ఆయన నేతృత్వంలో రాజ్యసభలో అర్థవంతమైన చర్చలు జరుగుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.



# పిఠాపురం మాజీ ఎమ్మెల్యే వర్మకు తప్పిన ప్రమాదం

◆ఉప్పాడ తీరంలో ఉగ్రరూపం దాల్చిన సముద్రం◆ధ్వంసమైన కాకినాడ-ఉప్పాడ బీచ్ రోడ్డు◆పర్యవేక్షణలో మాజీ ఎమ్మెల్యే వర్మకు తప్పిన ప్రమాదం◆కొత్తపట్నం గ్రామంలోకి చొచ్చుకొచ్చిన సముద్రపు నీరు◆బంగాళాఖాతంలో అల్పపీడన ప్రభావంతో అలల ఉద్ధృతి◆మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లొద్దని అధికారుల హెచ్చరిక

ప్రజాభూమిప్రతినిధి,ఉప్పాడ:-

కాకినాడ జిల్లా ఉప్పాడ తీరంలో సముద్రం ఉగ్రరూపం దాల్చింది. తీర ప్రాంతాన్ని పరిశీలించేందుకు వెళ్లిన పిఠాపురం మాజీ ఎమ్మెల్యే, టీడీపీ నేత ఎస్వీఎస్ఎన్ వర్మ పెను ప్రమాదం నుంచి త్రుటిలో బయటపడ్డారు. ఆయనను అలలు చుట్టుముట్టడంతో అక్కడున్న వారు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు.బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా ఉప్పాడ తీరంలో అలలు ఉవ్వెత్తున ఎగసిపడుతున్నాయి. దీని ప్రభావంతో ఉప్పాడ-కాకినాడ బీచ్ రోడ్డు తీవ్రంగా దెబ్బతింది. భారీ కెరటాల తాకిడికి రోడ్డు కోతకు గురై పూర్తిగా ధ్వంసమైంది. ఈ పరిస్థితిని పరిశీలించడానికి వర్మ అక్కడికి వెళ్లారు.

ఆయన పరిస్థితిని అంచనా వేస్తుండగా, ఓ భారీ కెరటం ఒక్కసారిగా దూసుకొచ్చి ఆయన్ను చుట్టుముట్టింది. అప్రమత్తమైన ఆయన వెంటనే వెనక్కి జరిగి సురక్షితంగా బయటపడ్డారు.అనంతరం, ఆయన కొత్తపట్నం గ్రామానికి వెళ్లి, సముద్రపు నీటితో నష్టపోయిన మత్స్యకారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా వారిని ఉద్దేశించి వర్మ మాట్లాడుతూ, "ప్రభుత్వం మీకు అన్ని విధాలా అండగా ఉంటుంది. ఈ సమస్యలకు త్వరలోనే పరిష్కారం కల్పిస్తాం" అని భరోసా ఇచ్చారు.



మరోవైపు, అధికారులు ముందు జాగ్రత్త చర్యగా బీచ్ రోడ్డుపై రాకపోకలను పూర్తిగా నిలిపివేశారు. అలల ఉద్ధృతి తగ్గే వరకు ప్రజలు అప్రమత్తంగా ఉండా లని సూచించారు. మత్స్యకారులు వేటకు సముద్రంలోకి వెళ్లవద్దని హెచ్చరికలు జారీ చేశారు.

# భావితరాల కోసమే విజన్

◆శరీరానికి పోషకాల లాగే సమాజానికి మంచి పాలసీలు అవసరం ◆ప్రధాని మోదీ నేతృత్వంలో భారత్ అభివృద్ధి అన్‌స్టాపబుల్◆వచ్చే మూడేళ్లలో అమరావతి ఇన్‌ఫ్రా - 2027 డిసెంబర్‌కు పోలవరం పూర్తి ◆సాగునీటితో రాయలసీమలో కోస్తాను మించిన అభివృద్ధి◆పీపీపీ విధానంలో మెడికల్ కాలేజీలు - ఏమాత్రం నష్టం లేదు◆టెక్నాలజీతో ఇంటెన్సివ్ కేర్ కాదు.. ఇంటిదగ్గరే హెల్త్ కేర్◆అమరావతిలో నిర్వహించిన వే 2 న్యూస్ కాంక్లేవ్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు



ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

రాష్ట్ర అభివృద్ధి కోసం విజన్ కల్పన చేయటంతో పాటు దాన్ని సుసాధ్యం చేసే దిశగా పనిచేయాల్సి ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. భవిష్యత్ తరాల కోసమే విజన్‌ను రూపొందించి అమలు చేస్తున్నామని.. రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఇది తన బాధ్యత అని స్పష్టం చేశారు. జాతీయ స్థాయిలో వికసిత్ భారత్-2047 అమలు చేస్తుంటే రాష్ట్రంలో స్వర్ణాంధ్ర-2047 విజన్ సిద్ధం చేసి అమలు చేస్తున్నామని వెల్లడించారు. శరీరానికి పోషకాలు ఎంత అవసరమో సమాజానికి మంచి పాలసీల అవసరం అంతే ఉందని సీఎం అన్నారు. వచ్చే 22 ఏళ్లలో మన రాష్ట్రం ఎక్కడ ఉండాలన్న అంశాన్ని నిర్దేశించేందుకే విజన్ రూపొందించి అమలు చేస్తున్న ట్టు వివరించారు. అమరావతిలో శుక్రవారం వే 2 న్యూస్ కాంక్లేవ్‌కు హాజరైన ముఖ్యమంత్రి వేర్వేరు అంశాలపై అభిప్రాయాలను వ్యక్తీకరించారు.

మిగతా 2లో



## గోదావరి పుష్కరాలకు శాశ్వత ఏర్పాట్లు చేయాలి: రేవంత్ రెడ్డి

ప్రజాభూమిప్రతినిధి,హైదరాబాద్:-

టెంపుల్ సెంట్రిక్ ఘాట్స్ అభివృద్ధికి ప్రాధాన్య తనివ్వాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. గోదావరి పుష్కరాల సన్నద్ధత, ముందస్తు ప్రణాళికలపై కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో అధికారులతో శుక్రవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ గోదావరి పరివాహక ప్రాంతంలో ప్రముఖ ఆలయాలను మొదటి ప్రాధాన్యతగా తీసుకుని శాశ్వత ఘాట్ల నిర్మాణాలు

మిగతా 2లో

## భారత 15వ ఉప రాష్ట్రపతిగా సీపీ రాధాకృష్ణన్ ప్రమాణం.. హాజరైన ధన్‌ఖడ్



న్యూఢిల్లీ:భారత 15వ ఉపరాష్ట్రపతిగా సీపీ రాధాకృష్ణన్ ప్రమాణ స్వీకారం చేశారు. శుక్రవారం ఉదయం ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన చేత రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమానికి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్, జేపీ నడ్డా, నితిన్ గడ్కరీ, పియూష్ గోయెల్, ధర్మేంద్ర ప్రదాన్ సహా పలువురు కేంద్ర మంత్రులు, లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా, ఎన్డీయే కూటమికి చెందిన నేతలు, ఎంపీలు, పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి మాజీ ఉపరాష్ట్రపతులు జగదీప్ ధన్‌ఖడ్, వెంకయ్యనాయుడు, మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ కూడా హాజరయ్యారు.



మిగతా 2లో

## మెడికల్ కాలేజీలపై జగన్ తప్పుడు ప్రచారం సిగ్గుచేటు
హోంమంత్రి వంగలపూడి అనిత




ప్రజాభూమిప్రతినిధి, అమరావతి:-

రాష్ట్రంలోని వైద్య కళాశాలల నిర్మాణంపై హోంమంత్రి వంగలపూడి అనిత తీవ్ర విమర్శలు చేశారు. అసలు కళాశాలలు నిర్మించకుండానే ప్రజలకు ఆహా అనిపించేశారంటూ జగన్‌పై ఎద్దేవా చేశారు. శుక్రవారం మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయంలోమీడియాతో మాట్లాడుతూ, వైద్య విద్యపై గత ప్రభుత్వం తీరును ఆమె తేటతెల్లం చేశారు. పునాదుల దశలో ఉన్న కళాశాలల్లో అడ్మిషన్లు ఎలా ఇస్తారు? మొండి గోడల మధ్య విద్యార్థులు ఎలా చదువుతారు? అని అనిత ప్రశ్నించారు. కేంద్రం కేటాయించిన నిధుల దుర్వినియోగం జరిగిందని ఆరోపించారు.

మిగతా 2లో



## ఢిల్లీలో మాత్రమే ఎందుకు బాణాసంచాపై నిషేధం

న్యూఢిల్లీ : ఉన్నతవర్గం నివసిస్తున్నందున ఢిల్లీలో మాత్రమే బాణాసంచాపై నిషేధం విధించాలా అని సుప్రీంకోర్టు ఘాటుగా ప్రశ్నించింది. బాణాసంచాపై నిషేధం ఢిల్లీకి మాత్రమే పరిమితం కాకూడదని, దేశవ్యాప్తంగా ఉన్న ప్రజలకు కూడా కాలుష్య రహితమైన గాలిని పొందే హక్కు ఉందని సుప్రీంకోర్టు శుక్రవారం మౌఖికంగా వ్యాఖ్యానించింది. వాయు కాలుష్యంపై నివేదికను సమర్పించాల్సిందిగా వాయు నాణ్యతా నిర్వహణ సంస్థ (సిఎక్యూఎం) ఆదేశించింది. ఈ పిటిషన్‌పై విచారణను రెండు వారాలకు వాయిదా వేసింది. బాణాసంచాపై నిషేధాన్ని దేశవ్యా ప్తంగా అమలు చేసేలా ఒక ప్రణాళికను రూపొందించాల్సిన అవస రం ఉందని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్.గవాయి అభిప్రాయపడ్డారు. అలాగే ఈ పరిశ్రమపై ఆధారపడిన పేద ప్రజలను కూడా పరిగణనలోకి తీసుకోవాలని అన్నారు. శీతాకాలం, దీపావళి పండుగలు వస్తుండటంతో విచారణ చేపట్టింది.

మిగతా 2లో




## కర్ణాటకలో మళ్లీ 'కులగణన'

◆సిద్ధరామయ్య సంచలన ప్రకటన◆సెప్టెంబర్ 22 నుంచి అక్టోబర్ 7 మధ్య సర్వే ◆దీని ద్వారా 7 కోట్లమంది ప్రజల సామాజిక విద్యా పరిస్థితిని అంచనా

కర్ణాటక:కర్ణాటకలో 'కులగణన'గా ప్రసిద్ధిగాంచిన రాష్ట్ర సామాజిక విద్యాసర్వేను చేపట్టనున్నట్లు ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ప్రకటించారు. 420 కోట్ల అంచనా వ్యయంతో రూపొందించిన ఈ సర్వేను జూన్ 12న కర్ణాటక మంత్రివర్గం ఆమోదించినట్లు తెలిపారు. సెప్టెంబర్ 22 నుంచి అక్టోబర్ 7 మధ్య సర్వే నిర్వహిస్తామన్న సీఎం పూర్తి శాస్త్రీయంగా దీన్ని పూర్తిచేస్తామని వివరించారు.సర్వేలో మొత్తం 60ప్రశ్నలు ఉంటాయన్న ముఖ్యమంత్రి 7 కోట్లమంది ప్రజల సామాజిక విద్యా పరిస్థితిని అంచనా వేసేందుకు ఇది తోడ్పడుతుందన్నారు. రాష్ట్ర వెనకబడిన వర్గాల కమిషన్ ఛైర్మన్ మధుసుదన్ నాయక్ నేతృత్వంలో సర్వే చేసి డిసెంబర్‌లోగా రిపోర్టును కమిషన్ ప్రభుత్వానికి సమర్పించాల్సి ఉంది.

మిగతా 2లో

◆అవకతవకలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం
◆వారం రోజుల్లో మరింత యూరియా రాష్ట్రానికి చేరుకోనుంది :మంత్రి అచ్చెన్నాయుడు

## రైతులు ఆందోళన చెందవద్దు... రాష్ట్రంలో ఎరువులు సరిపడా నిల్వలు ఉన్నాయి



ప్రజాభూమి ప్రతినిధిఅమరావతి;

రాష్ట్రంలో ఎరువులు ఎటువంటి కొరత లేకుండా అందుబాటులో ఉన్నాయని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు స్పష్టంచేశారు. రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. విజయవాడలోని క్యాంప్ ఆఫీస్ లో మాట్లా డుతూ రాష్ట్రంలో ప్రస్తుతం యూరియా, డీఎపి, పొటాష్, కాంప్లెక్స్ ఎరువులు సహా అన్నిరకాల ఎరువులు సరిపడా నిల్వలుగా ఉన్నాయని తెలిపారు. జిల్లా వారీగా ఎరువుల నిల్వలను పరిశీలిస్తూ, కలెక్టర్లు, వ్యవసాయ శాఖాధికారులతో ప్రతిరోజూ సమీక్షలు జరుగుతున్నాయని అన్నారు. మార్కెట్‌లో ఎరువుల కొరత లేకుండా, రైతుల అవసరాలకు అనుగుణంగా సరఫరాలు కొనసాగుతున్నాయని స్పష్టం చేశారు. రైతుల కోసం కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని, ఒక్క రైతు కూడా ఇబ్బందులు పడకుండా చూడటమే లక్ష్యమని మంత్రి పేర్కొన్నారు. రైతు సంతోషంగా ఉంటేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది. అందుకే రైతుల సమస్యల పరిష్కారం మా మొదటి కర్తవ్యం అని మంత్రి స్పష్టం చేశారు. ఎరువుల కొరత పేరుతో రైతులను మోసం చేయాలనుకునే డీలర్లు, డిస్ట్రిబ్యూటర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

మిగతా 2లో

## విశాఖ స్టీల్ ప్లాంట్‌పై మోదీ 'సైలెంట్ కిల్లింగ్' ఆపరేషన్ చేపట్టారు: షర్మిల

ప్రజాభూమిప్రతినిధి,విజయవాడ:-

విశాఖ ఉక్కు కర్మాగారాన్ని ప్రైవేటీకరించేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 'ఆపరేషన్ సైలెంట్ కిల్లింగ్' చేపట్టారంటూ ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల సంచలన ఆరోపణలు చేశారు. లక్షల కోట్ల విలువైన స్టీల్ ప్లాంట్ భూములను కైవసం చేసుకునేందుకే ఈ కుట్ర జరుగుతోందని ఆమె తీవ్రస్థాయిలో విమర్శించారు. విశాఖ స్టీల్ ప్లాంట్ పరిరక్షణపై ఎంబీ భవన్‌లో నిర్వహించిన అఖిలపక్ష సమావేశంలో ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు."విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీ క రణపై బీజేపీ నాటకాలు ఆడు తోంది. రాష్ట్రంలో ఉన్న 25 మంది ఎంపీలు బీజేపీకి వత్తాసు పలుతుకున్నారు. 2021లో అప్పటి ప్రతిపక్ష నేతగా ఉన్న చంద్రబాబు... స్టీల్ ప్లాంట్ పరిరక్షణ కోసం టీడీపీ ఎంపీలు రాజీనామా చేసేందుకు సిద్ధంగా ఉన్నారని కేంద్రానికి లేఖ రాశారు. ఒకప్పుడు వాజ్‌పేయి హయంలో ప్రైవేటీకరణ చేయాలని అనుకుంటే అడ్డుపడ్డాను అని ఆయన గొప్పలు చెప్పారు. మరి ఇప్పుడు ఎందుకు మౌనంగా ఉన్నారు?

మిగతా 2లో

ప్రజాభూమి

శనివారం ,సెప్టెంబరు 13, 2025



# సంపాదకీయం

## ఏపీకి మరో కేంద్ర మంత్రి పదవి!?



ప్రధాని మోదీ తన మంత్రివర్గ విస్తరణకు సమాయత్తం అవుతున్నారు. ఉపరాష్ట్రపతి ఎన్నిక పూర్తి కావటంతో.. ఇప్పుడు బీజేపీ జాతీయాధ్యక్షుడు, ఆ తరువాత మంత్రివర్గ విస్తరణ దిశగా కార్యాచరణ కొనసాగుతోంది. అందులో భాగంగా ఏపీకి మరో మంత్రి పదవి దక్కనుందని తెలుస్తోంది. ఇప్పటికే బీజేపీ నుంచి ఒకరు, టీడీపీ కి చెందిన ఇద్దరు కేంద్ర మంత్రివర్గంలో కొనసాగుతున్నారు. ఇప్పుడు మరో అవకాశం రావటంతో... ఏ పార్టీ నుంచి ఎవరికి ఛాన్స్ దక్కుతుందనేది ఆసక్తి కరంగా మారుతోంది. ఇక్కడ.. చంద్రబాబు, పవన్ నిర్ణయం కీలకంగా మారనుంది.ఏపీకి మరో కేంద్ర మంత్రి పదవి దక్కనుంది. త్వరలో బీహార్ ఎన్నికలు జరగనుండగా.. ఆ తరువాత తమిళనాడు, పశ్చిమ బెంగాల్ లోనూ ఎన్నికలకు సమయం సమీపి స్తోంది. దీంతో.. ఈ రెండు రాష్ట్రాల ఎన్నికలు బీజేపీ అధినాయకత్వానికి ప్రతిష్ఠాత్మకంగా మారుతున్నాయి. ఈ రెండు రాష్ట్రాల కు మంత్రివర్గ విస్తరణలో ప్రాధాన్యత దక్కనుంది. తమిళనాడు మాజీ బీజేపీ చీఫ్ అన్నామైలకు కేంద్ర మంత్రి పదవి దాదాపు ఖాయమైంది. కేంద్రంలో టీడీపీ నుంచే ఇద్దరు కేంద్ర మంత్రులుగా ఉన్నారు. జనసేన నుంచి అప్పట్లో అవకాశం ఇచ్చినా.. పవన్ ఆసక్తి చూపలేదు. టీడీపీకి ఒక కేంద్ర మంత్రి, మరొకటి సహాయ మంత్రి పదవి దక్కాయి. ఏపీ కేబినెట్ లో బీజేపీకి ఒక మంత్రి పదవి కేటాయించారు.

కాగా, ఇప్పుడు మారుతున్న సమీకరణాల్లో భాగంగా కేంద్ర కేబినెట్ లో ఏపీకి మరో బెర్తు ఇచ్చేందుకు బీజేపీ అధినాయకత్వం సిద్దంగా ఉన్నట్లు తెలుస్తోంది. అదే సమయంలో ఏపీ కేబినెట్ లోనూ బీజేపీకి మరో మంత్రి పదవి పైన ప్రతిపాదన చేసినట్లు సమాచారం. కొత్తగా దక్కే మంత్రి పదవి పైన టీడీపీ, జనసేనలో ఎవరికి దక్కుతుందనేది చంద్రబాబు - పవన్ తీసుకునే తుది నిర్ణయం మేరకు ఉంటుందని తెలుస్తోంది. ఇదే సమయంలో సామాజిక సమీకరణాలు కీలకం కానున్నాయి. కేంద్ర కేబినెట్ లో మంత్రి పదవి తీసుకోవాలని పవన్ తాజా ఆలోచనగా తెలుస్తోంది. పవన్ నుంచి ఇద్దరు ఎంపీలు ఉన్నారు. కాగా, అందులో మచిలీపట్నం ఎంపీ బాలశౌరి సీనియర్. నాగబాబును రాష్ట్రంలో కాకుండా కేంద్ర మంత్రిగా పంపించే ప్రతిపాదన పైన పవన్ ఆలోచన చేస్తున్నట్లు సమాచారం. రేసులో ఉన్నదెవరు ప్రస్తుతం ఉత్తరాంధ్ర.. కోస్తా జిల్లాలకు కేంద్ర కేబినెట్ లో అవకాశం దక్కింది. దీంతో, ప్రాంతీయ - సామాజిక సమీకరణాల్లో భాగంగా రాయలసీమ నుంచి బీసీ లేదా ఎస్సీ వర్గానికి అవకాశం ఇవ్వాలనేది సీఎం చంద్రబాబు ఆలోచనగా తెలుస్తోంది. ఇందులో చిత్తూరు, హిందూపూర్ ఎంపీల్లో ఒకరికి అవకాశం దక్కుతుందని భావిస్తున్నారు. అదే సమయంలో సీమ నుంచి రెడ్డి వర్గానికి అవకాశం పైనా ఆలోచన చేస్తున్నట్లు సమాచారం. రెడ్డి వర్గానికి ఇస్తే వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి పేరు ప్రధానంగా రేసులో వినిపిస్తోంది. జనసేనకు దక్కితే బాలశౌరి పేరు వైపు మొగ్గు చూపే అవకాశం ఉంది. బీజేపీ తీసుకుంటే పురందేశ్వరి లేదా సీఎం రమేశ్ లో ఒకరిని ఎంపిక చేస్తారా అనే చర్చ జరుగుతోంది. దీంతో.. దసరా తరువాత కేంద్ర కేబినెట్ లో ఏపీ నుంచి కొత్తగా ఎవరికి అవకాశం వస్తుందనేది అధికారికంగా స్పష్టత వచ్చే అవకాశం కనిపిస్తోంది.

# భావితరాల కోసమే విజన్

మొదటిపేజీ తరువాయి

వచ్చే దశాబ్ద కాలంలో ఏపీ ఎలా ఉండబోతోందన్న అంశాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ..."రాష్ట్రంలోని స్టేక్ హోల్డర్లను భాగస్వాములను చేస్తూ ఈ తరహా కాంక్లేవ్ నిర్వహించడం మంచి పరిణామం. 25 ఏళ్ల క్రితం భారతీయులకు సరైన గుర్తింపు లేని సమయంలో తెలుగు బిడ్డ పీవీ నరసింహారావు సంస్కరణలకు శ్రీకారం చుట్టారు. అప్పటి నుంచి భారతదేశం అభివృద్ధి అన్‌స్టాపబుల్‌గా మారింది. 2038 నాటికి భారత దేశం నెంబర్-1 అవుతుంది. ఇందులో తెలుగు వారి పాత్ర ప్రధానంగా ఉండాలని భావిస్తున్నాను. ఈ ఏడాది..గతేడాది డబుల్ డిజిట్ గ్రోత్ సాధించగలిగాం. 2028-29 నాటికి రూ. 29,29,402 కోట్ల మేర జీఎస్డీపీ సాధించగలం. 2029-2034 నాటికి రూ. 57,21,610 కోట్ల జీఎస్డీపీ సాధించేలా ప్రణాళికలు రూపొందించాం. దీన్ని సాధించే బాధ్యత ఎన్డీఏ కూటమి తీసుకుంటుంది. 2028-29 నాటికి తలసరి ఆదాయాన్ని రూ.5,42,985 సాధిస్తాం. 2029-2034 నాటికి తలసరి ఆదాయం రూ.10.55 లక్షల కోట్ల సాధించగలం. ఇదేమీ అసాధ్యం కాదు...నిర్దిష్టమైన ఆలోచన తోనే ప్రణాళికలు వేశాం. దీనికి సంకల్పంతో పాటు మెగా డ్రీమ్స్ ఉండాలి. విజన్ 2020 సాకారం అయ్యాక కూడా విజన్ డాక్యుమెంట్లపై ఇంకా అనుమానాలు సరికాదు. భారత్ లాంటి దేశాల్లో సంక్షేమం, అభివృద్ధి రెండింటినీ సమతూకంగా అమలు చేయాలి. సూపర్ సిక్స్ ద్వారా సంక్షేమం చేస్తున్నాం... అభివృద్ధికి అదే తరహాలో నిధులిస్తున్నాం. రాజకీయాలు అవసరమే కానీ...సమాజం గురించే ఆలోచించాలి. రాజకీయాలే ఆలోచించి ఉంటే హైదరాబాద్ అభివృద్ధి జరిగేది కాదు.. విద్యుత్ సంస్కరణలు వచ్చేవి కావు. సీఎంగా భావితరాల కోసం ఆలోచన చేయాలి. 1994లో చాలా కఠిన నిర్ణయాలు తీసుకున్నాను. ఇప్పుడు సంపద సృష్టిస్తున్నాం..పేదలకు అందిస్తున్నాం. ప్రజలందరికీ ప్రయోజనం కలిగేలా మంచి పబ్లిక్ పాలసీలు తీసుకువచ్చాం" అని ముఖ్యమంత్రి అన్నారు. మూడేళ్లలో అమరావతి ఇన్‌ఫ్రా పనులు-2027 డిసెంబర్‌కు పోలవరం పూర్తిప్రధాని మోదీ నాయకత్వంలో భారతదేశ అభివృద్ధి అన్‌స్టాపబుల్ అని ముఖ్యమంత్రి అన్నారు. ప్రపంచంలోని వివిధ దేశాల్లో సంక్షోభాలు వస్తున్నాయని.. నేపాల్, బంగ్లాదేశ్, ఫ్రాన్స్ ఇలా చాలా దేశాలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితులు చూస్తున్నామని సీఎం వ్యాఖ్యానించారు. సుస్థిరతకు, నాయకత్వానికి మారుపేరు భారతదేశమేనని అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో సీఎంగా సంస్కరణలు ప్రారంభించి అన్ని ప్రాంతాలకు అభివృద్ధిని వికేంద్రీకరించామని అన్నారు. దీనిపై మాట్లాడుతూ.. "విశాఖ, అమరావతి, విజయవాడ, తిరుపతి వంటి నగరాల అభివృద్ధిపై దృష్టి పెడుతున్నాం. సేవల రంగం ద్వారా ఎక్కువ గ్రోత్ సాధించేలా చర్యలు చేపడుతున్నాం. అమరావతిలో ప్రారంభించిన ప్రతి పని రాబోయే మూడేళ్లల్లో పూర్తి అవుతుంది. రూ.50 వేల కోట్ల విలువైన మౌలిక వసతుల పనులు పూర్తి అవుతాయి. ప్రధాని చేతుల మీదుగా ఇవి ప్రారంభం అవుతాయి. 2019లో గెలిచి ఉంటే 2021 నాటికి పోలవరం పూర్తి అయ్యేది. గత ప్రభుత్వ నిర్వాకం వల్ల డయాఫ్రం వాల్ దెబ్బతింది. అధికారంలోకి వచ్చాక పోలవరంపై దృష్టి పెట్టాం. 2027 డిసెంబరు నాటికి పోలవరం పూర్తి చేస్తాం. కియా ఫ్యాక్టరీ కోసం గొల్లపల్లి రిజర్వాయరును ఒక్క ఏడాదిలో పూర్తి చేసి నీరిచ్చాం. హంద్రీ-నీవా ప్రాజెక్టు కాల్వల విస్తరణ పనులు కేవలం 100 రోజుల్లో పూర్తి చేసి నీరు ఇచ్చాం." అని సీఎం అన్నారు. అమరావతి అభివృద్ధి అక్కడితో ఆగదు "అమరావతిలో మొత్తం ప్రైవేట్ భూములే. హైటెక్ సిటి రాక ముందు హైదరాబాద్ లో ఎకరం రూ. 1 లక్ష ఉండేది...ఇప్పుడు రూ.100 కోట్లకు చేరింది. పరిశ్రమలు, రహదారుల లాంటి అభివృద్ధి జరిగితే భూమి విలువ పెరుగుతుంది. అమరావతి రైతుల్లో ఏ ఒక్కరికీ అన్యాయం జరగదు. అమరావతి అభివృద్ధి నిరంతరం. అభివృద్ధిని కొంత మేరకే పరిమితం చేస్తే... అమరావతి ఓ చిన్న మున్సిపాల్టీగా మిగిలిపోతుంది. హైదరాబాద్ తరహాలో అమరావతి కూడా గుంటూరు-విజయవాడ-తెనాలి తదితర ప్రాంతాలు కలిసి మహానగరంగా రూపొందుతుంది. భూములిచ్చిన వారిని ఆదుకుంటాం. విస్తరణ విషయంలోనూ ఏ మాత్రం ఇబ్బంది లేకుండా అభివృద్ధి చేస్తాం. ఇప్పుడు ఉండే భూమి ఇప్పటికే సరిపోతుంది. భవిష్యత్ అవసరాల మేరకు రైతులతో మాట్లాడి అమరావతిని అభివృద్ధి చేస్తాం. అమరావతిలో 2026 జనవరికి క్వాంటం వ్యాలీ అందుబాటులోకి వస్తుంది. ఇప్పుడు క్వాంటం కంప్యూటింగ్‌కు అవసరమైన అనుబంధ సంస్థలు పెట్టుబడులతో ముందుకు వచ్చాయి. అలాగే జాతీయ, అంతర్జాతీయ ప్రముఖ విద్యా సంస్థలు కొన్ని ఉన్నాయి. మరికొన్ని రాబోతున్నాయి." అని ముఖ్యమంత్రి తెలిపారు. భూమి ఇస్తే మెడికల్ కాలేజీ కట్టినట్టేనా..?మెడికల్ కళాశాలకు భూమి మాత్రమే ఇచ్చి నిర్మాణం పూర్తి అయినట్టుగా కొందరు ప్రచారం చేసుకుంటున్నారని విమర్శించిన సీఎం..పీపీపీ విధానంలో వీటిని నిర్మించేందుకు చర్యలు చేపట్టామని వివరించారు. కాలేజీలను ఎక్కడా ప్రైవేటుకు అప్పగించటం లేదని స్పష్టం చేశారు. ఇంజనీరింగ్ కాలేజీల విషయంలో నాడు నేను తీసుకున్న నిర్ణయాల వల్లే రైతు కూలీల పిల్లలు సాఫ్ట్ వేర్ ఇంజనీర్లు అయ్యారని అన్నారు. రాష్ట్రంలో ఏ ఒక్కరికీ అన్యాయం జరగదని..వైద్య విద్యార్థులకు, వైద్య సేవలకు ఇబ్బంది రాకుండా చేసే బాధ్యత ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు. ఒకటికి వందసార్లు ఆలోచన చేసే ఈ నిర్ణయం తీసుకున్నామని స్పష్టం చేశారు. సంజీవని ద్వారా సాంకేతికతతో అందరికీ ఆరోగ్యాన్ని అందించేలా ప్రాజెక్టును అమలు చేస్తున్నామని అన్నారు. త్వరలోనే రాష్ట్రమంతటా అందుబాటులోకి వస్తుందని తెలిపారు. వైద్య చికిత్సలు ఇంటెన్సివ్ కేర్ లో కాకుండా ఇంటిదగ్గరే అందేలా సాంకేతికత తీసుకువస్తున్నామన్నారు. పోలవరం బనకచర్ల లింకుపై అడిగిన సీఎం ప్రశ్నకు సమాధానమిస్తూ .. గతంలో ట్యాంకర్లల్లో నీళ్లు తీసుకెళ్లాల్సిన పరిస్థితి రాయలసీమలో ఉండేదని.. ఇప్పుడు హంద్రీనీవాతో నీళ్లు ఇచ్చాక పరిస్థితి మారిందని అన్నారు. నీళ్లు ఇచ్చిన తర్వాత గోదావరి జిల్లాలతో పోలిస్తే అనంతపురం జిల్లానే జీఎస్డీపీలో అగ్రస్థానంలో ఉందన్నారు. ఉద్యాన పంటల వల్లే ఇది సాధ్యమైందన్నారు. కేవలం సముద్రంలో వృధాగా పోయే జలాలను మాత్రమే బనకచర్లకు వినియోగించుకుంటామని స్పష్టం చేశారు. అలాగే పీ4 ద్వారా పేదరికం లేని సమాజంతో పాటు ఆర్థిక అసమానతలు రూపుమాపేందుకే నిరంతరం శ్రమిస్తానని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

## ఉప రాష్ట్రపతిగా సీపీ రాధాకృష్ణన్ ప్రమాణం

మొదటిపేజీ తరువాయి

ఇటీవలే జరిగిన ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో రాధాకృష్ణన్ గెలుపొందిన విషయం తెలిసిందే. మంగళవారం జరిగిన ఎన్నికలో ఆయనకు 452 ఓట్లు రాగా, విపక్షానికి చెందిన ఆయన ప్రత్యర్థి జస్టిస్ బీ సుదర్శన్ రెడ్డికి 300 ఓట్లు లభించాయి. 152 ఓట్ల తేడాతో ఎన్డీఏ అభ్యర్థి రాధాకృష్ణన్ విజయం సాధించారు. ఈ నేపథ్యంలో ఆయన నిన్న మహారాష్ట్ర గవర్నర్ పదవి నుంచి వైదొలిగిన విషయం తెలిసిందే. గుజరాత్ గవర్నర్ ఆచార్య దేవవ్రత్‌కు మహారాష్ట్ర గవర్నర్‌గా అదనపు బాధ్యతలు అప్పగించారు. ఆర్ఎస్ఎస్, జనసంఘ్ లాంటి సంస్థలతో 16 ఏండ్లకే రాధాకృష్ణన్ రాజకీయ జీవితం ప్రారంభమైంది. 1996లో తమిళనాడు బీజేపీ కార్యదర్శిగా, 2003 నుంచి 2006 మధ్య అధ్యక్షుడిగా పనిచేశారు. ఆ సమయంలో ఆయన రాష్ట్రంలో 93 రోజుల పాటు 19 వేల కి.మీ రథయాత్ర నిర్వహించారు. 2024, జూలై 31న ఆయన మహారాష్ట్ర గవర్నర్‌గా బాధ్యతలు స్వీకరించారు. అంతకు ముందు జార్ఖండ్ గవర్నర్‌గా ఏడాదిన్నర పాటు చేశారు. తెలంగాణ ఇన్‌చార్జి గవర్నర్‌గా, పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్‌గానూ పనిచేశారు. 1998, 1999లో కోయంబత్తూర్ నుంచి ఆయన రెండుసార్లు ఎంపీగా చేశారు. అభిమానులు ఆయనను తమిళనాడు మోదీగా పిలుస్తారు.

## సెప్టెంబర్ 15 నుంచి నైరుతి రుతుపవనాల తిరోగమనం

మొదటిపేజీ తరువాయి

మొదట కేరళలోకి ప్రవేశించిన ఈ రుతుపవనాలు జులై 8 నాటికి దేశమంతటా విస్తరించి వర్షాలు అందిస్తాయి. తిరిగి సెప్టెంబర్ 17 నాటికి వాయువ్య దిశగా తిరోగమనిస్తూ అక్టోబర్ 15 నాటికి పూర్తిగా నిష్క్రమిస్తాయి.కానీ ఈ ఏడాది నైరుతి రుతుపవనాల సెప్టెంబర్ 15 నుంచే తిరోగమనానికి అనుకూల పరిస్థితులు ఉన్నాయని ఐఎండీ తెలిపింది. వాయువ్య దిశగా రాజస్థాన్ నుంచి తిరుగుముఖం పడతాయని పేర్కొంది. ఈ సంవత్సరం నైరుతి రుతుపవనాలు అంచనాల కంటే ముందుగా దేశంలోకి ప్రవేశించాయి. ఈ సంవత్సరం రుతుపవనాలు మే 24న కేరళలో ప్రవేశించాయి. 2009 తర్వాత రుతుపవనాలు అంచనాల కంటే ముందుగా రావడం ఇదే మొదటిసారి. 2009లో రుతుపవనాలు మే 23న ప్రవేశించాయి. జులై 8 సాధారణ తేదీకి తొమ్మిది రోజుల ముందే దేశ వ్యాప్తంగా విస్తరించాయి.ఈసారి నైరుతి రుతుపవన కాలంలో దేశంలో 836.2 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. ఇది సాధారణ వర్షపాతం 772.5 మి.మీ. కంటే ఎనిమిది శాతం ఎక్కువ. జూన్ నంచి సెప్టెంబర్ కాలంలో 87 సెంటీమీటర్ల, దీర్ఘకాల సగటు వర్షపాతం కంటే 106 శాతం వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని ఐఎండీ అంచనా వేసింది. 50 సంవత్సరాల సగటు వర్షపాతం 96 నుంచి 104 శాతం మధ్య నమోదైతే దానిని 'సాధారణం'గా పరిగణిస్తారు.ఇప్పటికే మన దేశంలో సాగుభూమిలో 52శాతం వర్షంపైనే ఆధాపడి రైతులు పంటలు పండిస్తారు. మొత్తం వ్యవసాయ ఉత్పత్తిలో ఈ సాగు భూమి నుంచి ఏకంగా 40% దిగుబడి వస్తుంది. అందుకే భారత ఆహార భద్రత, ఆర్థిక స్థిరత్వంలో ఈ నైరుతి రుతుపవనాలు కీలక పాత్ర పోషిస్తాయి. దేశవ్యాప్తంగా తాగునీరు, విద్యుత్ ఉత్పత్తికి ముఖ్యమైన జలాశయాలను తిరిగి నింపడానికి ఈ రుతుపవనాలే ఆధారం. అంతేకాకుండా దేశ జీడీపీ తోడ్పాటుకు ఇది ఎంతో కీలకంగా ఉంది.

ఇదిలా ఉండగా, రానున్న నాలుగు పాటు తూర్పు, మధ్య భారత్‌లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని గురువారం ఐఎండీ అంచనా వేసింది. సెప్టెంబర్ 16 వరకు బంగాల్, సిక్కిం, ఒడిశా, అరుణాచల్ ప్రదేశ్, నాగాలాండ్, మణిపూర్, అసోం, మేఘాలయ రాష్ట్రాల్లోని భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశముందని పేర్కొంది. సెప్టెంబర్ 14 వరకు ఉత్తరప్రదేశ్, జమ్ముకశ్మీర్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కరుస్తాయని తెలిపింది. కొన్ని ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు, మరికొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు పడే అవకాశం ఉందని ఐఎండీ వెల్లడించింది. కర్ణాటక, తీర ఆంధ్రప్రదేశ్, యానం, తెలంగాణ, కేరళ, మహే ప్రాంతాల్లో రాబోయే ఐదు రోజుల పాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిస్తాయని అంచనా వేసింది. అదే సమయంలో తీర ఆంధ్రప్రదేశ్, యానం, రాయలసీమ ప్రాంతాల్లో బలమైన ఉపరితల గాలులు వీచే అవకాశం ఉందని ఐఎండీ పేర్కొంది.

## ఢిల్లీలో మాత్రమే ఎందుకు బాణాసంచాపై నిషేధం

మొదటిపేజీ తరువాయి

దేశంలోని ఇతర ప్రాంతాలు మరియు నగరాల్లో నివసించే పౌరులకు జాతీయ రాజధాని నగరంలోని ఉన్నతవర్గానికి లభించినంత ఉపశమనం ఎందుకు ఇవ్వకూడదని జస్టిస్ బి.ఆర్.గవారు ప్రశ్నించారు. ఇది జాతీయ రాజధాని నగరం లేదా సుప్రీంకోర్టు ఈ ప్రాంతంలో ఉన్నందున, భారతదేశంలోని ఇతర ప్రాంతాలకు కాకుండా కాలుష్య రహిత గాలి ఇక్కడ ఉండాలా అని ప్రశ్నించారు.వాయుకాలుష్యాన్ని ఎదుర్కోవడానికి ఉన్నతవర్గానికి సొంత మార్గాలు ఉన్నాయని వాయుకాలుష్య కేసుల్లో అభిప్రాయం వ్యక్తం చేసే సీనియర్ న్యాయవాది అపరాజితా సింగ్ పేర్కొన్నారు.

## కర్ణాటకలో మళ్లీ 'కులగణన'

మొదటిపేజీ తరువాయి

దసరా సెలవుల సమయంలో అన్ని ప్రభుత్వ పాఠశాలల్లోని లక్షా 75 వేలమంది ఉపాధ్యాయులు సర్వేలో పాల్గొంటారు. ఇందుకు 20 వేల రూపాయలను వారి ఇవ్వనున్నారు.సర్వేలో 325 కోట్లు ఇందుకే కేటాయించారు. 2015లో సోషల్ అండ్ ఎడ్యుకేషన్ సర్వే కోసం కర్ణాటక ప్రభుత్వం 165 కోట్లు ఖర్చుచేసింది. అయితే సర్వే అశాస్త్రీయంగా జరిగిందంటూ ఆధిపత్య వొక్కలిగలు, వీర శైవ లింగాయత్‌లు అభ్యంతరం వ్యక్తం చేశారు. కొత్త సర్వే కోసం డిమాండ్ చేయడంతో ఆ సర్వేను రద్దు చేశారు. తాజాగా కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, రాహుల్‌గాంధీ, ఇతర నేతల ఆదేశాలతో కొత్త సర్వే నిర్వహించేందుకు కర్ణాటక ప్రభుత్వం సిద్ధమైంది.

## మెడికల్ కాలేజీలపై జగన్ తప్పుడు ప్రచారం సిగ్గుచేటు

మొదటిపేజీ తరువాయి

వైద్య కళాశాలల నిర్మాణానికి అవసరమైన ₹5,800 కోట్లలో కేవలం ₹1,450 కోట్లు మాత్రమే గత ఐదేళ్లలో ఖర్చు పెట్టారని చెప్పారు. జగన్ మాటలు ప్రజల నమ్మే పరిస్థితి లేదన్నారు, అసత్యాలు జగన కి ప్రజలు ప్రతిపక్ష హోదా కూడా ఇవ్వలేదు. ఈ విధంగా కొనసాగితే, వచ్చేసారి 11 సీట్లు కూడా మిగలవు అన్నారు.పీపీపీ విధానం (ప్రైవేట్ పబ్లిక్ పార్ట్‌నర్‌షిప్)ను సమర్థించిన అనిత, ఇది ప్రైవేటీకరణ కాదని, నిర్మాణం మాత్రమే ప్రైవేట్ భాగస్వామ్యంతో జరగడం, నిర్వహణ మాత్రం పూర్తిగా ప్రభుత్వానిదే అవుతుందని వివరించారు. జగన్ పీపీపీ విధానానికి ఎందుకు భయపడుతున్నారో అర్థం కావడం లేదన్నారు.పీపీపీ విధానంలో టెండర్లకు ముందుకొస్తే బెదిరింపులకు పాల్పడుతున్నారు. అభివృద్ధిని జగన్ అడ్డుకుంటున్నారు అని ఆమె ఆరోపించారు.ఆహా అనిపించే కళాశాలలు ఎక్కడ ఉన్నాయో చెపితే... జగన్‌ను నేనే అక్కడికి తీసుకెళ్తా. ఆయన 'ఆహా' అంటారో... 'ఓహో' అంటారో ప్రజలే చూస్తారని హోంమంత్రి అన్నారు.

## రైతులు ఆందోళన చెందవద్దు...

మొదటిపేజీ తరువాయి

రైతుల సమస్యలు వెంటనే పరిష్కరించేలా జిల్లా కలెక్టర్లు, వ్యవసాయ శాఖాధికారులు 24 గంటలు పనిచేస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలోని సహకార సంస్థలు, రైతు సేవా కేంద్రాలు, ప్రైవేట్ వ్యాపారుల వద్ద 82,054 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని తెలిపారు. వివిధ పోర్టుల నుండి మరియు తయారీ సంస్థల నుండి 29,236, మెట్రిక్ టన్నుల యూరియా జిల్లాలకు రవాణా దశలో ఉందన్నారు. 1,06,412 మెట్రిక్ టన్నుల యూరియా పలు పోర్టులు, తయారీ సంస్థల ద్వారా రాష్ట్రానికి సెప్టెంబర్ నెలాఖరకు చేరుకుంటాయని అన్నారు. రైతుల అవసరాలను గుర్తించిన కేంద్రం గురువారం రాష్ట్రానికి మరో 24,894 మెట్రిక్ టన్నుల యూరియాను కేటాయించారని, ఈనెల 15 తేదీ నుండి 22వ తేదీ లోపు విశాఖపట్నం పోర్టుకు యూరియా చేరుకుంటుందని తెలిపారు. ఈ యూరియా నిల్వలతో కరీఫ్ సీజన్ కు సరిపడా యూరియా అందరికి లభిస్తుందని, రాష్ట్రంలో ఎక్కడా కూడా యూరయా కొరత అనే మాట వినిపించదన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు చొరవ ఫలితమే ఈ కేటాయింపు అని అన్నారు. వైసీపీ హయాంలో ఎరువుల కొరత రైతుల ఆందోళనలు తప్పితే రైతు సంక్షేమాన్ని మరిచారని మండిపడ్డారు. రైతు కష్టాన్ని అర్థం చేసుకున్న ఏకైక నాయకుడు చంద్రబాబు అని కొనియాడారు. కేంద్రం సహకారానికి రాష్ట్ర ప్రజల తరపున మంత్రి అచ్చెన్న కృతజ్ఞతలు తెలియజేశారు.

## విశాఖ స్టీల్ ప్లాంట్‌పై మోదీ 'సైలెంట్ కిల్లింగ్' ఆపరేషన్ చేపట్టారు

మొదటిపేజీ తరువాయి

బీజేపీ ఇవాళ కేంద్రంలో అధికారంలో ఉందంటే, అది ఆంధ్ర ఎంపీలు ఇచ్చిన మద్దతుతోనే. టీడీపీ, జనసేన బీజేపీతో బహిరంగ పొత్తు పెట్టుకుంటే.. వైసీపీ రహస్య పొత్తు పెట్టుకుంది. స్వార్థ రాజకీయాల కోసం అందరు కలిసి బీజేపీని మోస్తున్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ విషయంలో ఎంపీల మధ్య ఐకమత్యం లేదు. పార్లమెంట్ వేదికగా విశాఖ స్టీల్ ప్లాంట్ అమ్ముతున్నాం అంటే ఒక్కరు మాట్లాడలేదు. పోలవరం ఎత్తు తగ్గించాం అని చెప్పినా ఐకమత్యం లేదు. ప్రజాస్వామయంగా ఎన్నికైన ఎంపీలు రాష్ట్ర ప్రయోజనాల కోసం కొట్లాడాలి. విశాఖ స్టీల్ భూముల విలువ రూ.4 లేదా 5 లక్షల కోట్లు. 20 వేల ఎకరాల కోసం ప్రధాని మోదీ ఆపరేషన్ సైలెంట్ కిల్లింగ్ చేపట్టారు. అందుకే రా మెటీరియల్ ఇవ్వడం లేదు... క్యాప్టివ్ మైన్స్ ఇవ్వడం లేదు... లాజిస్టిక్స్ ఇవ్వడం లేదు. విశాఖ స్టీల్ ప్లాంట్ పై ప్రైవేటీకరణ కత్తి వేలాడుతోంది. పార్లమెంట్ వేదికగా రాష్ట్ర ఎంపీలు అందరూ విశాఖ స్టీల్ ప్లాంట్ కోసం ఉద్యమం చేయాలని కాంగ్రెస్ పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నాం. స్టీల్ ప్లాంట్ కోసం కాంగ్రెస్ పార్టీ అలుపెరగని పోరాటం చేస్తుంది" అని వైఎస్ షర్మిల స్పష్టం చేశారు.

## గోదావరి పుష్కరాలకు శాశ్వత ఏర్పాట్లు చేయాలి

మొదటిపేజీ తరువాయి

చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. బాసర నుంచి భద్రాచలం వరకు గోదావరి పరివాహకంలోని బాసర, కాళేశ్వరం, ధర్మపురి, భద్రాచలంతోపాటు ఇతర ప్రముఖ ఆలయాలను క్షేత్రస్థాయిలో సందర్శించి శ్శాశ్వత ఏర్పాట్లు చేయాల్సిన అనువైన వాటి జాబితాను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. జాతీయ రహదారులు, రాష్ట్ర పరిధిలోని జాతీయ రహదారుల సమీపంలో ఉన్న గోదావరి పరివాహక ఆలయాలకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ప్రస్తుతం ఉన్న ఘాట్లను విస్తరించడంతోపాటు రోడ్లు, ఇతర సౌకర్యాలను శాశ్వత ప్రాతిపదికన పనులు చేపట్టేలా ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. పుష్కరాల సమయంలో దాదాపు రెండు లక్షల మంది ఒకేసారి ఘాట్స్ వద్ద స్నానమాచరించేందుకు వీలుగా ఉండేలా అభివృద్ధి చేయాలని, ప్రతీ ఆలయానికి స్థానిక పరిస్థితులకు అనుగుణంగా వేర్వేరరుగా ఘాట్ల డిజైన్లు రూపొందించాలని ఆదేశించారు. పర్యాటక శాఖ, నీటిపారుదల శాఖ, దేవాదాయ శాఖలు సమన్వయంతో పనిచేయాలన్నారు.

## కామ్రేడ్ ఏచూరి సీతారాం,ఆర్ఎస్ఎస్‌ల ప్రథమ వర్ధంతి వేడుక



**పోడూరు ప్రజాభూమి ప్రతినిధి**

విప్లవ యోధులు సీతారాం ఏచూరి, ఆర్ ఎస్ ఎస్ లు అని సిపిఎం జిన్నూరు శాఖ కార్యదర్శి కొప్పర్తి నరసంహామూర్తి అన్నారు. పశ్చిమగోదావరి జిల్లా పోడూరు మండలం జిన్నూరు కామ్రేడ్ తాళాబత్తుల గాంధీ ఇంటి ఆవరణంలో సి.పి.యం మండల కమిటీ, గ్రామశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం సీతారాం ఏచూరి, ఆర్ఎస్ ఎస్ ల ప్రథమ వర్ధంతి వేడుకను ఘనంగా నిర్వహించారు.జరిగిన ఈ గ్రామ శాఖ సభకు కొప్పర్తి నరసింహామూర్తి అధ్యక్షత వహించారు. తొలుత ఏచూరి చిత్రపటానికి పార్టీ నాయకులు తాళాబత్తుల గాంధీ, నరసింహా మూర్తి. పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈసమావేశానికి ముఖ్య అధితిగా వ్యవసాయకార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు హాజరైనారు.ఈసందర్భంగా నరసింహామూర్తి, గాంధీ మాట్లాడుతూ ఏచూరి 1974లో స్టూడెంట్ ఫెడరేషన్ అఫ్ ఇండియాలో సభ్యునిగా చేరి రాజకీయ ప్రస్థానం ప్రారంభించారన్నారు. తరువాత భారత కమ్యూనిస్ట్ పార్టీ సభ్యునిగా చేరారన్నారు. 1978లో అఖిల భారత ఎస్ఎఫ్ఐ. సంయుక్త కార్యదర్శి గా, ఆతర్వాత అధ్యక్షునిగా ఎన్నికయ్యారని తెలిపారు.ఆతర్వాత అంచెలంచెలుగా ఎదిగి సిపిఎం ప్రధానకార్యదర్శిగా ను,1988లో కేంద్ర కార్యవర్గంలో ను, 1999లో పొలిట్ బ్యూరోలో ఏచూరికి చోటు దక్కిందన్నారు. 2005లో బెంగాల్ నుంచి రాజ్యసభకు ఎన్నికైనారని వారు తెలిపారు. ఆర్ ఎస్ ఎస్ పార్టీకోసం ఎంతో తన జీవితాన్ని త్యాగం చేసారని సీతారాం ఏచూరి, ఆర్ ఎస్ ఎస్ ల అడుగుజాడలలో మనం అందరం నడవాలని సూచించారు. జార్జి మాట్లాడుతూ దేశంలో రాజ్యాంగ విలువలు, మత సామరస్యం, లౌకికవాద కామ్రేడ్‌లు ఆర్ ఎస్ ఎస్,ఏచూరి సీతారాంలుఅని కొనియాడారు.రాజ్యాంగ పరిరక్షణకు ,లౌకికవాద పరిరక్షణకోసం దేశంలో ప్రజలందరినీ ఐఖ్యం చేసి మతోన్మాద రాజకీయ శక్తులను దేశం నుండి తరిమికొట్టడమే సీతారాం ఏచూరికి ఆర్ ఎస్ ఎస్ లకు మనమిచ్చే నివాళి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు కాకర వెంకటేశ్వర్లు, మూడే మోజేష్, పార్టీ సానుభూతి పరులు బంగారు నాయుడు,డి సత్యనారాయణ, సాయి సుబ్బారావు, పాల్గొన్నారు.

## పాలకొల్లు వాహనదారులకు అందు బాటులో ఎంఆర్ఎఫ్ టైర్ల, వీల్ అలైన్మెంట్ షో రూమ్ ప్రారంభించిన రీజనల్ సేల్స్ మేనేజర్ రేణు వర్గీస్



**ప్రజాభూమి ప్రతినిధి పాలకొల్లు :**

పాలకొల్లు పట్టణంలో ని ఛాంబర్స్ కళ్యాణ మండపం వద్ద సంత మార్కెట్ రోడ్లో నూతనంగా ఏర్పాటు చేసిన ఎంఆర్ఎఫ్ టైర్ల మరియు వీల్ అలైన్మెంట్ షో రూమ్ ను శుక్రవారం రీజనల్ సేల్స్ మేనేజర్ రేణు వర్గీస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ఖాతాదారులతో మాట్లాడుతూ భారతదేశంలో అభివృద్ధి చెందుతున్న రోడ్ల దృశ్య వాహనాలకు అత్యాధునిక టెక్నాలజీతో అధిక నాణ్యత, మన్నిక గల టైర్లను తయారు చేస్తున్నామని, సురక్షితంగా వాహనదారులు ప్రయాణం చేసే విధంగా తాము టైర్లను తయారు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా అమెరికా నుంచి వచ్చిన నూతన టెక్నాలజీతో ఏర్పాటు చేసిన వీల్ అలైన్మెంట్ పరికరాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వరుణ్ టైర్స్ పాలకొల్లు శాఖ ఫ్రాంచైజ్ ఓనర్ యంద్రపల్లి శ్రీనివాసరావు ను ఆయన అభినందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సేల్స్ మేనేజర్ విష్ణు సాయి నస, డిప్యూటీ జనరల్ మేనేజర్ అనిల్ దామోదరన్, అధిక సంఖ్య లో ఖాతా దారులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులను సన్మానించిన ఉపాధ్యాయులు

**ఉప్పలగుప్తం ప్రజాభూమి..**

జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల వన్నె చింతలపూడినందు ఇటీవల జరిగిన జనరల్ ట్రాన్స్ఫర్ నందు బదిలీపై వెళ్లిన శ్రీ కామన గణేశ్వర రావు (పిడి) పిఇస్ మాస్టర్ పి ప్రకాష్, తెలుగు భాష ఉపాధ్యా యురాలు వై సత్య జ్యోతి మరియు ఈ పాఠశాలకు ఎల్లవేళలా సహకరించే పరమట విష్ణు ప్రసాద్ కి జిల్లా ఉత్తమ ఉపా ధ్యాయ అవార్డు వచ్చినందుకు గాను పాఠశాల ప్రధానోపాధ్యా యులు మరియు ఉపాధ్యాయులు, విద్యార్థులు వారిని ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమం లో పాఠశాలకు బదిలీపై వచ్చిన అడబాల శ్రీనివాస్, పి.డి పదుచూరి విష్ణేశ్వరుడు మరియు తెలుగు భాష ఉపాధ్యా యులు మామిడి శెట్టి శ్రీనివాస రావు ని బదిలీ పై పాఠశాలకు వచ్చిన సందర్భంగా వారిని కూడా ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమమునకు పాఠశాల చైర్మన్ ఎలిపే ముత్యాల బాబు అధ్యక్షులుగా సభ నిర్వహించి ప్రధానోపా ధ్యాయుల జి నాగ సత్యనారాయణ సీ ఆర్ పి కుమారిని ఘనంగా సత్కరించి ప్రధానోపాధ్యా యులు జి నాగ సత్య నారాయణ ఆధ్వర్యంలో కార్యక్రమం ఘనంగా నిర్వహించడమైనది.



## గూగూడు లో 15 లక్షల ఎంపీ లార్డ్స్ నిధులతో శుద్ధ త్రాగునీటి కేంద్రం ఏర్పాటు: ఎంపీ అంబికా



**ప్రజా భూమి, అనంతపురం ప్రతినిధి**

అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ సమస్యను తక్షణమే పరిష్కరించాలనే సంకల్పంతో ముందడుగు వేశారు. శుక్రవారం గూగూడు గ్రామంలో శుద్ధ త్రాగునీటి కేంద్రం ఆర్ ఓ వాటర్ ప్లాంట్ ను ప్రారంభించిన ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యే బండారు శ్రావణి గూగూడు ప్రజలు తాగునీటి సమస్య గురించి ఎంపీ దృష్టికి తీసుకు రాగా వెంటనే స్పందించి తాగునీటి సమస్యకు పరిష్కారంగా ఆర్.ఓ. వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు ఎంపీ లాడ్స్ నుండి నిధులు మంజూరు చేసారు. గూగూడు లో జరిగే జాతర మహోత్సవాలకు రాష్ట్ర, దేశ నలుమూలల నుండి వచ్చే భక్తులకు త్రాగునీటి సమస్య లేకుండా ఈ వాటర్ ప్లాంట్ ఉపయోగపడుతుందన్నారు. ఎంపీ లాడ్స్ నిధుల ద్వారా రూ. 15 లక్షల రూపాయలను మంజూరు చేసి ఆధునిక సాంకేతికతతో కూడిన ఆర్. ఓ. వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు చర్యలు చేపట్టారు. గ్రామంలో ఉన్న సమస్యలన్నీ ఒక్కొకటిగా పరిష్కారం చేసే దిశలో ఈ మధ్యనే ప్రధాన మురుగు నీటి కాలువ సమస్యను పరిష్కారం చేసి, మరో వైపు చెట్లు పెంచే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇప్పుడు తాగు నీటి సమస్యను తీర్చడం వల్ల గ్రామస్తులు ఎంపీ అంబిక లక్ష్మీనారాయణ కు కృతజ్ఞతలు తెలిపారు. గూగూడు గ్రామంలో శిథిలావస్థలో ఉన్న అంగన్వాడీ భవనం పునర్నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తానని తెలిపారు. 5 లక్షల ఎంపీ నిధులతో త్వరలోనే బస్ షెల్టర్ నిర్మిస్తామని తెలిపారు. రాజ్య సభ సభ్యులు బీద మస్తాన్ రావు ఎంపీ నిధులతో ముఖ్య అతిథి గృహం త్వరలోనే భూమి పూజ కార్యక్రమం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగనమల నియోజకవర్గం ద్విసభ్య కమిటీ సభ్యులు ఆలం నరసా నాయుడు, మాజీ ఎంపీపీ ఆకుల ఆంజినేయులు, మాజీ జడ్పిటిసి వెంకట నరసా నాయుడు స్థానిక తెలుగుదేశం నాయకులు మంజునాథ్, లవ్ కుమార్, బంధుకు రాజా, వెంకటేశ్వర్ రెడ్డి, కార్యకర్తలు, గూగూడు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## నూకాలమ్మ సన్నిధిలో దసరా ఉత్సవాలు పోస్టర్లు చైర్మన్ రాజన పండు

**ప్రజాభూమి జంగారెడ్డిగూడెం**



పట్నంలో విచ్చేసి ఉన్న నూకాలమ్మ అమ్మవారి ఆలయంలో ఈనెల 22 నుంచి అక్టోబర్ 2 తేదీ వరకు దసరా శరన్నవరాత్రుల ఉత్సవాలు ఘనంగా నిర్వహించనున్నట్లు ప్రతి సంవత్సరం నిర్వహించినట్లే ఈ సంవత్సరం కూడా ఘనంగా నిర్వహించాలని ఆలయ కమిటీ సభ్యులు చైర్మన్ రాజన పండు తెలిపారు ఈ ఉత్సవాల్లో అమ్మవారిని ప్రతిరోజు వివిధ రూపాల్లో అలంకరించనున్నట్లు చెప్పారు ఆలయ ప్రాంగణంలో శుక్రవారం ఉత్సవాలకు సంబంధించిన పోస్టర్లు ఆవిష్కరించినట్లు పండు తెలిపారు

## మాదిగ ఉద్యోగుల సమాఖ్య ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయుల అభినందన సభ విజయవంతం



**ప్రజాభూమి పోరుమామిళ్ల :**

పోరుమామిళ్లలోని అంబేద్కర్ భవనంలో రాష్ట్ర స్థాయి మరియు జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలైన బండి పరిమల జ్యోతి , కొడవటిగంటి సుదర్శన్ మరియు సగిలి బాలయ్యను మాదిగ ఉద్యోగుల సమాఖ్య జాతీయ నాయకులు ఓబులాపురం శోభన్ కుమార్ ఆధ్వర్యంలో రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడు సగిలి జాకోబ్ అధ్యక్షతన ఘనంగా సన్మానిస్తూ అభినందన సభ జరిగింది. ఈ సమావేశానికి మాదిగ ఉద్యోగులు ఎమ్మార్పీఎస్ నాయకులు స్థానిక ప్రజా సంఘాల నాయకులు విద్యావేత్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. అవార్డు గ్రహీతలకు శాలువాలు కప్పి, జ్ఞాపికలు అందజేసి మెడల్స్ తో సత్కరించారు. ఈ సందర్భంగా శోభన్ కుమార్ మాట్లాడుతూ %–

%"ఉపాధ్యాయుడు కేవలం పాఠాలు చెప్పేవాడు కాదు, ఒక తరం భవిష్యత్తును తీర్చిదిద్దేవాడు. విద్యా కాంతితో చీకటిని తొలగించి సమాజానికి వెలుగు నింపే మహత్తర సేవ ఉపాధ్యాయుడిదే. బండి పరిమల జ్యోతి, కొడవటిగంటి సుదర్శన్ సగిలి బాలయ్య తమ అంకితభావం, కృషి, విద్యార్థుల పట్ల చూపిన ప్రేమతో ఈ అవార్డుకు అర్హులయ్యారు. వారి సేవలు కొత్త తరాలకు ఆదర్శప్రాయంగా నిలుస్తాయి అని హృదయపూర్వకంగా అభినందించారు. ఈ సందర్భంగా సమాఖ్య నాయకులు మరియు ముఖ్య అతిథిగా హాజరైన కాశినాయన మండలం విద్యాశాఖ అధికారి నిర్మల ఉపాధ్యాయులపై ప్రశంసలు కురిపిస్తూ ు విద్యా రంగంలో చేసిన అపార్శిత శ్రమ, పాఠశాలల్లో విద్యార్థులలో నైపుణ్యాలను పెంపొందించే కృషి, సమాజ వికాసానికి ఉపాధ్యాయ వృత్తి అందించే సేవలు అమూల్యమని పేర్కొన్నారు. సమానత్వం, కృషి, పట్టుదల వంటి విలువలు ఉపాధ్యాయుల వ్యక్తిత్వంలో ప్రతిబింబిస్తున్నాయని వారు అభినందించారు. అనంతరం ఎమ్ఈఓ నిర్మల ను ఘనంగా సన్మానించారు. అవార్డు గ్రహీత ఉపాధ్యాయులు సందర్భంగా అవార్డు గ్రహీతలు మాట్లాడుతూఈ గుర్తింపు మాకు గౌరవకరమైనదే కాకుండా, మరింత బాధ్యతను పెంచింది. ఈ అవార్డు తల్లిదండ్రులకు మరియు తమ గురువులకు అంకితం చేస్తున్నామన్నారు. పిల్లల కలలు నిజం కావడానికి, పాఠశాలలు అభివృద్ధి చెందడానికి, సమాజం ముందుకు సాగడానికి మా కృషి నిరంతరం కొనసాగుతుంది" అని తెలిపారు. సమావేశం చివర్లో ఉపాధ్యాయులపై పాటలు, ప్రసంగాలు చేసి కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ కార్యక్రమంలో మాదిగ ఉద్యోగుల సమాఖ్య జాతీయ నాయకులు చిన్నబాబు నియోజకవర్గం అధ్యక్షుడు ఓబయ్య కమలాపురం ప్రసాద్ ఈరి బాలజోజి ఈరిఆనంద్ గడిగోట బాల ఓబయ్య భూతపాటి ప్రభాకర్ సగిలి గురయ్య అవులూరి గురయ్య సింహాచలం, దేవరాజు, రాయపాటి ప్రసాద్ , ఇజ్రాయెల్ మానవహక్కుల సంఘం నాయకులు ముత్యాల ప్రసాద్ బండి ఓబులేసు నాయకులు సగిలి ప్రసాదరావు పసుపుల ప్రసాద్ డి యల్ చంద్రశేఖర్ రాయపాటి పాపయ్య తిరివీధి జయరాములు నాలిపోగు మనోజ్ సాగర్ ఎమ్మార్పీఎస్ నాయకులు గురయ్య, వై ప్రసాద్ సగిలి విజయ్ భారత విద్యార్థి ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి వీరపోగు రవి తదితరులు పాల్గొన్నారు.

## చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు - ఎస్పై. తిరుపాల్ నాయక్

**ప్రజాభూమి, వేంపల్లె**

చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఎస్పై. తిరుపాల్ నాయక్ పేర్కొన్నారు. సీఐ నరసింహులు ఆదేశాల మేరకు, అందిన సమాచారం మేరకు గండి – పులివెందుల బైపాస్ రోడ్డు సమీపంలో జూదం ఆడుతున్న 8 మందిని అరెస్టు చేసినట్లు ఎస్సై. తిరుపాల్ నాయక్ తెలిపారు. వారి వద్ద నుంచి రూ. 82,300 రూపాయలను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే ఎంతటి వారినైన ఉపేక్షించేది లేదని ఎస్పై తిరుపాల్ నాయక్ హెచ్చరించారు.

## భూ కబ్జాలకు పాల్పడి ఉంటే నిరూపించాలి మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ కల్లూరి రమణారెడ్డి

**ప్రజా భూమి పోరుమామిళ్ల :**



భూకబ్జాలకు పాల్పడి ఉంటే నిరూపించాలని మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ కల్లూరు రమణారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారంపోరుమామిళ్ల పట్టణంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బద్వేలు నియోజకవర్గం బూత్ కమిటీల సమన్వయకర్త కల్లూరి రమణారెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత రెండు రోజులుగా కొన్ని టీవీ చానల్లో మరియు పత్రికలో ప్రచురితమైన భూ ఆక్రమణల వార్తలను ఆయన ఖండించారు. తాను ఎక్కడా భూములను ఆక్రమించలేదని, నేను నా స్వయంకృషితో వ్యాపారాలు చేస్తూ ఉన్నత స్థాయికి వచ్చానని అక్రమ మార్గాల ద్వారా ఎప్పుడు ఎప్పుడు డబ్బులు సంపాదించలేదన్నారు. నేను మొదటి నుండి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తూ అన్ని సక్రమంగా ఉంటేనే కొంటాను అదేవిధంగానే అమ్ముతానని పేర్కొన్నారు. నాపై గిట్టనివారు నా ఎదుగుదల చూడలేక తప్పుడు కథనాలు విస్తున్నారన్నారు. నామీదవస్తున్న కథనాలు పూర్తిగా అసత్యమని స్పష్టం చేశారు. కొంతమంది వ్యక్తులు నిరాధార ఆరోపణలు చేస్తు దుష్ప్రచారం చేస్తున్నారు. రంగసముద్రం పంచాయతీలోని సర్వే నంబర్ 930/2లో 0.35 సెంట్ల స్థలానికి సంబంధించి భూమి లేని పరిస్థితిలోనూ వ్యక్తిగత పేరుమీద తప్పుడు ఎక్కెస్ రిజిస్టర్ చేయించుకున్నారు. దేవుని పేరు అడ్డం పెట్టుకొని అధికారులు, మీడియా, ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నం చేస్తున్న వారు పాలకొలను రాఘవేంద్రరెడ్డి, బైరెశెట్టి శ్రీనివాసులు" అని ఆరోపించారు.

## మార్కాపురం వాసికిరాజా రామ్మోహన్ రాయ్ సోషల్ఎం నో పవర్మెంట్ అవార్డు కు ఎంపిక

### 14 న అవార్డు అందుకోనున్న డాక్టర్ మహబూబ్ అలీ



**ప్రజాభూమి మార్కాపురం**

మార్కాపురం రాజా రామ్మోహన్ రాయ్.సోషల్ఎంపవర్మెంట్అవార్డులు 2025.ఈ అవార్డుకి ఎంపికైన ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనారిటీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ షేక్ మహబూబ్ అలీ. కి వరించినఈ అవార్డు భారతదేశం లోనేఅంతట 11 మందికి మాత్రమే వరించింది వీరిలో.డాక్టర్ షేక్ మహబూబ్ వలి ని కూడా ఎంపిక చేయడం జరిగింది. ఈ అవార్డు కలకత్తా నగరం పశ్చిమ బెంగాల్లో రాష్ట్రంలోఈనెల 14వ09వ2025 తేదీన.షేక్ మహబూబ్ వలి ని ఇవ్వనున్నారు.ఈ అవార్డు డాక్టర్ షేక్ మహబూబ్ వలి ది 101 వ అవార్డు. గత కొన్ని రోజుల ముందు లండన్ బుక్ ఆఫ్ ఓల్డ్ రికార్డులో మహబూబ్ వలి పేరును నమోదు చేయడం జరిగినది 100 అవార్డులు అందుకోవడం.సందర్భంగా.ఇంతవరకు షేక్ మహబూబ్ వలి అనేక రంగాల్లో వందకు పైగా అవార్డులు సర్టిఫికెట్లు మరియు మెడలు పొందడం జరిగినది డాక్టర్ షేక్ మహబూబ్ వలి పేరు మీద నాలుగు ప్రపంచ రికార్డులు నమోదు అయి ఉన్నాయి. ఇది ఎంతో గర్వకారణం అని పలువురు వక్తలు. మన మార్కాపురం మన మార్కాపురం వ్యక్తికి రావడం మన ఊరికి మన జిల్లాకు ఎంతో పేరు వచ్చిందని అన్నారు

## సబ్ కలెక్టర్ కార్యాలయం ముందులో విద్యార్థుల ఆందోళన

**ప్రజాభూమి మార్కాపురం**



మార్కాపురం పట్టణం లోని డిగ్రీ కళాశాలల యాజమాన్యాలు అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు విద్యార్థుల నిరసన వ్యక్తం చేసిన పలు కళాశాల విద్యార్థులు.ప్రభుత్వం ఫీజు రీయంబర్స్మెంట్ విడుదల చేయక పోవడంతోయాజమాన్యాలు తమపై ఒత్తిడి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్న విద్యార్థులు అనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయంలోని ఏవోను కలిసి తమ సమస్యల వినతి పత్రాన్ని అందజేసిన విద్యార్థులు అధికారులు విద్యార్థుల పట్ల ఎలా వహిస్తారో వేచి చూడాల్సిందే.

## ఉపాధ్యాలములు సమస్యలను పరిష్కరించాలి

**ప్రజాభూమి మార్కాపురం**



మార్కాపురం జిల్లా పరిషత్ ఉన్నతా ధా ళా ల లో యూటిఎఫ్ 2. రగాధరితాతో పోస్టరు ఆవిష్కరించారు ఈ కార్య క్రమం రాష్ట్ర నాయకులు డి ఎ 0జ వీరారెడ్డి మట్లాడుతూ మా తాన ప్రభుత్వం ఏరా డిన తర్వాత ఉద్యోగ, ఉపాధ్యాయులు ఎన్నో ఆశలు పెట్టు కున్నారని, కానీ హెూదాన ప్రభుత్వం ఏర్పడి 15 నెలలు కావస్తున్నా ఉద్యోగ్, ఉపా ధ్యాయులకు సంబంధించిన ఆర్థిక పరమైన విషయాలపై నూతన ప్రభుత్వం, అందగా లేకపోవటం ఉపాధ్యాయ వర్గాలు ఆందోళన ఏర్పడింది. 3. డి ఎ లు పెండింగ్ ఉన్నది. ఒక్కడి.ఎ.కండా ప్రకటించక పోవడం పిఆర్సి గడువు పూర్తి అం 2 సంబలు అయినప్పటినే చైర్మన్ ను నిరిమించక పోవడం, 1. తకువాతే పోవడం ఉఐంధ్యాయి వర్గాలు ఆవేదనను మారేవైనది మరల జిల్లా కార్ల పోట్లాడుతూ 2 సంబలగా పెండింగ్ ఉన్న వెంకటేస్వెంట్ వీడియో చేయ క పోవటం, డి ఎ, ఆరు, పిఆర్సి అరియర్లు పోవటం ఉపాధ్యాయులను ఇనాగా కలిసి వేస్తోందన్నారు. యూఎస్ఎ . అనివార్ సాయిలు పి ప్రభాకర్ మాట్లాడుతూ పాఠశాలల్లో బోధనంతర ఏనులను కల్పిస్తు అధిక్ బిరాలను ఏప్రిల్లో ఉపాధ్యాయులు లను ఒత్తి ఒక సరిచేయటం. టార్గెట్లు పెట్టి వెంటనే సమాచారం ఇవ్వమనటం ఉపాధ్యా. వర్గాలను బోధనలు దారం వేస్తుందన్నారు జిల్లా కార్య దొరిగి వెంకట్బేను మాట్లాడు ధూ నెక పనులను తగ్గించి, పరీక్షల వీనా వాన్ని మార్చ్ పై విషయాలన్నింటిని ముఖ్య మంత్రి చెపికి చేసుకోవాల్లని యు ఎఫ్. రాష్ట్రవ్యాప్తంగా ఈగిని 15 నుండి 19 వరకు 'ర ఫరిజాతాను నిర్వాహిస్తుందన్నారు' ఈకార్య క్ర మంలు జిల్లా నాయకులు పం అధ్యక్ష కార్య దర్శులు విన్నిమండలాల ఆర్ చిన్నారెడ్డి. ఆర్బిటిబి . శ్రీనివాస్ పి. జియారామిరెడ్డి, వి రాజేష్ల ఎ. చంద్రసేన, డి. వెంకటరెడ్డి, కృష్ణభగరి శ్రీకవాసరెడ్డి, కాశింపరా తదితరులు పాల్గొన్నారు.

## ప్రింటింగ్ రంగాన్ని పరిశ్రమగా గుర్తించాలి

### రాష్ట్ర ప్రింటర్స్ అధ్యక్షుడు పి. బసవయ్య




**ప్రజాభూమి ప్రతినిధి, పాలకొల్లు :**

రాష్ట్రంలో ప్రింటింగ్ పరిశ్రమ లక్షలాదిమందికి జీవనోపాధి కల్పిస్తోందని, అయితే ఈ రంగాన్ని సేవారంగంలో చేర్చడం వల్ల పలు ప్రయోజనాలను కోల్పోతోందని, అందుచేత ప్రింటింగ్ రంగాన్ని పరిశ్రమగా గుర్తించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామని రాష్ట్ర ప్రింటర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పి. బసవయ్య అన్నారు. పాలకొల్లులో జరిగిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆఫ్ సెట్ ప్రింటర్స్ అసోసియేషన్ కార్యవర్గ సమావేశంలో ఆయన ప్రసంగించారు. మారుతున్న టెక్నాలజీ చిన్న ప్రింటింగ్ ప్రెస్ లకు పెను సవాలుగా మారుతోందని, అందుచేత ప్రభుత్వానికి సంబంధించి ఏ జిల్లాలోని ప్రింటింగ్ పనులు ఆ జిల్లాలోని వారికే ఇవ్వడానికి ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు. ప్రింటింగ్ రంగంపై విద్యుత్ ఛార్జీల భారాన్ని తగ్గించడం కోసం ప్రింటింగ్ ప్రెస్ లను కేటగిరి 2 నుంచి కేటగిరి 3 కి మార్చాలని ఆయన కోరారు. ఈ విషయాలతో పాటు సమావేశం పలు అంశాలపై తీర్మానాలను ఆమోదించింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న క్లస్టర్స్ ప్రోగ్రామ్ నేషనల్ కన్సల్టెంట్ ఈద్పుగంటి ఫణిపూర్ణచంద్రరావు ప్రింటింగ్ రంగంలో క్లస్టర్స్ గురించి, ఈ విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న ప్రోత్సాహం గురించి ప్రసంగించారు.రాష్ట్రంలో అన్ని జిల్లాల నుంచీ ప్రింటింగ్ రంగ ప్రతినిధులు హాజరైన ఈ సమావేశానికి పాలకొల్లు మాస్టర్ ప్రింటర్స్ అసోసియేషన్ ఆతిథ్యమిచ్చింది. రాష్ట్ర కార్యదర్శి బి. మల్లేశ్వరరావు, కోశాధికారి ఎస్. శ్రీనివాస్, పాలకొల్లు అసోసియేషన్ తరపున ముత్యాల రామారావు, కె. సూర్యనారాయణ, కె.ఎస్. శ్రీనివాసకుమార్, ఆర్. విజయ కుమార్, తోట శ్రీనివాసరావు, ఇంటి శివరామ్ గోపాల్, ఇనుకొండ కాశీ విశ్వనాథం తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# ప్రజాభూమి

ఏలూరు, పశ్చిమగోదావరి 4

శనివారం , 13 సెప్టెంబర్, 2025


## జీలుగుమిల్లి మండలంలో ఆయుధం డిపో ఏర్పాటుకు సమీక్ష సమావేశం

**ఆయుధ డిపో ఏర్పాటుపై నౌకాదళ అధికారులతో ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ సమావేశం.**

**2 వేలు మంది యువతకి ఉద్యోగ అవకాశాలు**

ప్రజా భూమి, జీలుగుమిల్లి



పోలవరం నియోజకవర్గంలో రూ.2 వేల కోట్లతో నౌకాదళ ఆయుధగారం ప్రాజెక్టు ఏర్పాటు చేసేందుకు జరుగుతున్న ప్రయత్నాల్లో భాగంగా ఎంపీ పుట్టా మహేష్ కుమార్ చొరవతో ఈరోజు నేవీ అధికారులతో ఏలూరు జిల్లా కలెక్టరేట్ లో సమావేశం జరిగింది. సమావేశంలో పాల్గొన్న ఎంపీ, ఈ ప్రాజెక్టు కోసం జీలుగుమిల్లి ప్రాంతంలో స్థల పరిశీలన కూడా చేసిన విషయాన్ని గుర్తుచేస్తూ, ప్రాజెక్టు పురోగతిపై నౌకాదళ అధికారులను ప్రశ్నించారు. నేవీ అధికారులు మాట్లాడుతూ జీలుగుమిల్లి ప్రాంతంలో 3 గ్రామాల పరిధిలో 1166 ఎకరాలు గుర్తించామని, భూసేకరణ పూర్తయితే త్వరలోనే పనులు మొదలుపెడతామని, 10 ఏళ్లలో ఇది పూర్తి అవుతుందని సమాధానం ఇచ్చారు.నౌకాదళ అధికారులతో సమావేశం ముగిసిన తర్వాత విలేఖరులతో మాట్లాడిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్.. వెనుకబడ్డ మారుమూల ప్రాంతాలు కూడా పట్టణాలతో సమంగా అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబుగారి సహకారంతో పట్టుబట్టి పోలవరం ప్రాంతానికి ఈ నేవీ ఆర్మ్స్ డిపో ప్రాజెక్టును తీసుకువచ్చానన్నారు. కాకినాడ, విశాఖ తీర ప్రాంతం ఇక్కడికి దగ్గరగా ఉండటం వల్ల కూడా కేంద్రం తమ ప్రతిపాదనను ఆమోదించిందని, ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని, అపోహలు వీడి స్థానిక ప్రజలంతా సహకరించాలని ఎంపీ కోరారు. ఈ ప్రాజెక్టు వల్ల ప్రారంభంలో 500 నుంచి 1000 మందికి భవిష్యత్తులో 2000 మందికి స్థానికంగా ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఎంపీ చెప్పారు. స్థానిక యువతకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున నైపుణ్య శిక్షణ ఇచ్చే ఏర్పాట్లు కూడా చేస్తామని అన్నారు.

దాదాపు 2 వేల మంది నేవీ సిబ్బంది ఇక్కడ పనిచేస్తారని అధికారులు తమకు చెప్పారని, స్కూళ్లు, కాలేజీలు, ఆసుపత్రులు, హోటళ్ల వంటివి రావడంతో భవిష్యత్తులో ఇక్కడ ప్రత్యక్షంగా, పరోక్షంగా దాదాపు 10 వేల మందికి ఉపాధి లభిస్తుందని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అన్నారు. ప్రతిష్ఠాత్మకమైన "కేంద్రీయ విద్యాలయం" సంస్థను కూడా ఇక్కడ ఏర్పాటు చేస్తారని నేవీ అధికారులు చెప్పారన్నారు. ఈ ప్రాజెక్టు వల్ల పర్యాటకం కూడా అభివృద్ధి అవుతుంది. నిర్మాణాలు ప్రారంభించినప్పటి నుంచే 60 శాతం మంది పనివారిని స్థానికంగానే తీసుకుంటామని నేవీ అధికారులు తమకు హామీ ఇచ్చారన్నారు.

నేవీ ప్రాజెక్టుకు భూమి కేటాయించే ప్రాంతంలో 400 నుంచి 500 నివాస గృహాలు ఉన్నాయని, వారికి వేరే చోట వసతి కల్పిస్తారనీ, R&R ప్యాకేజీ కింద 470 కోట్లు కేటాయిస్తున్నారనీ ఎంపీ పుట్టా మహేష్ కుమార్ వెల్లడించారు. ఈ సందర్భంగా మాట్లాడిన పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు.. నిర్వాసితులకు పూర్తి న్యాయం చేశాకే పనులు ప్రారంభిస్తారని, త్వరలో గ్రామసభలు నిర్వహించి ప్రజల అంగీకారం తీసుకుంటామన్నారు. ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కృషివల్లే ఈ ప్రాజెక్ట్ పోలవరం ప్రాంతానికి వచ్చిందని చెబుతూ ఎంపీ కి కృతజ్ఞతలు తెలిపారు ఎమ్మెల్యే బాలరాజు.



జీలుగుమిల్లి ప్రాంతంలో ఆయుధ కర్మాగారం ప్రాజెక్టు నిర్మాణం పూర్తయి, పోలవరం నియోజకవర్గం పారిశ్రామికంగా అభివృద్ధి చెందితేనే ఈ ప్రాంతంలోని ప్రజలు, యువత జీవన విధానం మారుతుందని ఎంపీ స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టును కొందరు అడ్డుకోవాలని చూస్తున్నారని, రూ .2 వేల కోట్ల అంచనా వ్యయంతో చేపట్టే ఈ ప్రాజెక్టు వెళ్లిపోతే పోలవరం నియోజవర్గంలో అభివృద్ధి కుంటుపడుతుందని ఎంపీ తెలిపారు. నేవీ ప్రాజెక్టు ఈ ప్రాంతానికి రావటం పోలవరం నియోజకవర్గానికే కాకుండా ఏలూరు జిల్లాకి, రాష్ట్రానికి కూడా గర్వకారణం అని, దీనివల్ల ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అభిప్రాయ పడ్డారు. జీలుగుమిల్లి ప్రాంతంలో ఏర్పాటు చేయబోయేది డిపో మాత్రమే, తయారీ కర్మాగారం కాదని, ఎటువంటి తప్పుడు ప్రచారాలు నమ్మవద్దని మరోసారి కోరిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్, ప్రజల్లో అపోహలు ఉంటే తొలగిస్తామని , మీడియా సహకరించి ప్రజలను చైతన్యం చేయాలని కోరారు. అభివృద్ధిని అడ్డుకునే శక్తుల పట్ల జాగ్రత్తగా ఉండాలని ఈ సందర్భంగా ప్రజలను కోరుతున్నట్లు కలెక్టర్ వెట్రిసెల్వి చెప్పారు. నేవీ అధికారులతో జరిగిన సమావేశంలో ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తో పాటు ఎమ్మెల్యే చిర్రి బాలరాజు, ట్రైకార్ ఛైర్మన్ బొరగం శ్రీనివాస రావు, కలెక్టర్ వెట్రిసెల్వి, నేవీ అధికారులు, ఇతర ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

## బీసీలకు ఇచ్చిన ఎన్నికల వాగ్దానాలు వెంటనే అమలు చేయాలి : బీసీ సంక్షేమ సంఘం

తాడేపల్లిగూడెం,ప్రజా భూమి :



2024 ఎన్నికల ముందు చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం బీసీలకు ఇచ్చిన వాగ్దానాలను తక్షణమే అమలు చేయాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకరరావు ఆధ్వర్యంలో, పశ్చిమ గోదావరి జిల్లా అధ్యక్షులు వర్తనపల్లి కాశీ డిమాండ్ చేశారు.ఈ రోజు జిల్లా కలెక్టరేట్‌లో బీసీ సంఘం నాయకులు ఐదు ప్రధాన డిమాండ్లతో కలెక్టర్‌కు మెమోరాండం సమర్పించారు. అనంతరం మీడియాతో వారు మాట్లాడుతూ, చట్టసభలలో 33 శాతం, స్థానిక సంస్థలలో 34 శాతం రిజర్వేషన్లు ఇస్తామని కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఇప్పటికీ నెరవేరలేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఎస్సీ, ఎస్టీలకు లభించే రిజర్వేషన్ల మాదిరిగానే, బీసీలకు కూడా వారి జనాభా దామాషా మేరకు రిజర్వేషన్లు కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ఏప్రిల్‌తో స్థానిక సంస్థల ఎన్నికల గడువు ముగుస్తున్నా, ఇప్పటి వరకు కుల గణన పూర్తి చేయకపోవడం, స్థానిక ప్రాదేశిక నియోజకవర్గాల విభజన జరగకపోవడం వల్ల బీసీలకు రిజర్వేషన్లు ఎలా అమలు చేస్తారో ప్రభుత్వం సమాధానం చెప్పాలని కోరారు.కమిషన్ నిబంధనల ప్రకారం ఆరు నెలలలోపు ఎన్నికలు నిర్వహించే వీలున్నందున, ఆ లోపు కుల గణన పూర్తి చేసి, ప్రాదేశిక నియోజకవర్గాల విభజన జరిపి, బీసీలకు 34 శాతం స్థానిక సంస్థల రిజర్వేషన్లు కల్పించాలని వారు డిమాండ్ చేశారు. రాజ్యాంగ-న్యాయపర చిక్కులను అధిగమించి బీసీలకు హక్కు దక్కేలా చూసిన తరువాతే స్థానిక సంస్థల ఎన్నికలు జరగాలని స్పష్టం చేశారు.అలాగే బీసీల సాధికారిత కోసం రాష్ట్ర ప్రభుత్వం బీసీ సబ్ ప్లాన్ రూపొందించి, బడ్జెట్లో ప్రత్యేక నిధులు కేటాయించి, వాటిని నోడల్ ఏజెన్సీల ద్వారా సమర్థవంతంగా వినియోగించాలన్నారు. అదేవిధంగా అమరావతి రాజధానిలో మహాత్మా జ్యోతిబాపూలే-సావిత్రిబాయి పూలేల స్మృతి వనాన్ని దేశ గౌరవంగా నిలిచేలా అద్భుత కళాఖండంగా నిర్మించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో తాడేపల్లిగూడెం నియోజకవర్గ అధ్యక్షుడు కేశవభట్ల విజయ్, అత్తిలి బాబి, సుధీర్, కోడవర్తి శివ పాల్గొన్నారు.

## 15న విజయవాడలో జరిగే భవన నిర్మాణ కార్మికుల ధర్నాకు తరలిరండి

### జిల్లా కార్యదర్శి చిట్టి బొమ్మ కొండలరావు

ప్రజాభూమి, జీలుగుమిల్లి



ఏలూరు జిల్లా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ మిత్రులారా తెలుగుదేశం పార్టీ తన ఎన్నికల మేనిఫెస్టోలో భవన నిర్మాణం కార్మికులకు ఇచ్చిన వాగ్దానం ప్రకారం బిల్డింగ్ వర్కర్స్ హెల్పేర్ బోర్డు ద్వారా సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 15వ తేదీన రాష్ట్ర లేబర్ కమిషనర్ కార్యాలయం ముట్టడించాలని ఏపీ బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ పిలిపించిందని జిల్లా కార్యదర్శి చిట్టి బొమ్మ కొండలరావు అన్నారు. అనేక రాష్ట్రాల్లో భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ పథకాలు అమలవుతున్నాయి. దేశంలోని అన్ని ఇతర రాష్ట్రాల్లో అమలవుతున్న సంక్షేమ పథకాలకు అదనంగా ఈ కాలంలో అనేక కొత్త సంక్షేమ పథకాల అమలవుతున్నాయి. దేశంలోని చాలా రాష్ట్రాల్లో బిల్డింగ్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డులో మన రాష్ట్రం కన్నా తక్కువ నిధులు ఉన్న సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారు. మన రాష్ట్రంలో బిల్డింగ్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డు ద్వారా సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ అనేక రూపాల్లో ఆందోళన పోరాటాలు నిర్వహించాం.రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఎన్నికల హామీని అమలు చేయాలని ఒక్క రూపాయి కూడా ఆర్థిక భారం లేని సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 15వ తేదీన రాష్ట్ర లేబర్ కమిషనర్ ఆఫీస్ ముట్టడి కార్యక్రమంలో వేలాదిగా భవన నిర్మాణ కార్మికులు పాల్గొనాలని జీలుగుమిల్లి మండలం ములగలంపల్లి మదర్ తెరిసా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు పల్లంటి రాంబాబు, షేక్ అమీర్ భాష, షేక్ మస్తాన్ జూపూడి రమేష్,భవన నిర్మాణ కార్మికులు కలిసి ములగలంపల్లి గ్రామం నుంచి పెద్ద ఎత్తున కార్మికులు విజయవాడ వెళ్లాలని కరపత్రాలు పంపిణీ చేశారు.

## దేశవ్యాప్త బాణసంచా నిషేధంపై గ్రామాలలో హర్షం

ప్రజాభూమి, జీలుగుమిల్లి



దేశవ్యాప్తంగా బాణసంచా కాల్చడం సుప్రీంకోర్టు నిషేధించడంతో గ్రామాలలో సైతం హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయి. అనేక ప్రమాదాలు, అనేక గొడవలు, డబ్బు వృధాతోపాటు ఆరోగ్యం క్షీణించడం తోపాటు అనేక వాటికి ఫుల్ స్టాప్ పెట్టినట్లు అయిందని హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఒక్క రోజులోనే కోట్లాది రూపాయలు బుగ్గ పాలు అవడం, ఆ ప్రభావం గ్రామం అంత పడటం ఇకనుండి చెలి చీటీ అని ఆనందం వ్యక్తం చేస్తున్నారు. పది రూపాయలు వస్తే నువ్వు ?100 కి అమ్మడం, ఈ సంవత్సరం సామాను వచ్చే సంవత్సరానికి అమ్మడం అవి పేలడం ప్రమాదాలు జరగటం వంటికి ఫుల్ స్టా పడినట్లు అయింది. ఏది ఏమైనా ఇది నిరంతర ప్రతిగా జరిగితే ఎంతో బాగుంటుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.దేశవ్యాప్తంగా బాణసంచా నిషేధానికి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పిలుపుసుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బీఆర్ గవాయ్ దేశవ్యాప్తంగా బాణసంచాపై నిషేధం విధించాలని పిలుపునిచ్చారు. ఇతర నగరాల ప్రజలకూ స్వచ్ఛమైన గాలిని పొందే హక్కు ఉండాలని అన్నారు. "ప్రముఖ వ్యక్తులు ఉన్నారని దిల్లీకి మాత్రమే విధానాలు రూపొందించబోం," అని సీజేఐ చెప్పారు. దిల్లీ-ఎన్సీఆర్లో బాణసంచా నిషేధిస్తూ ఇచ్చిన ఉత్తర్వులకు వ్యతిరేకంగా దాఖలైన పిటిషన్పై విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు ఈ వ్యాఖ్యలు చేసింది..

## దసరా ఉత్సవాల పత్రిక ఆవిష్కరణ

ప్రజాభూమి జంగారెడ్డిగూడెం



పట్నంలో విచ్చేసి ఉన్న కన్యకాపరమేశ్వరి ఆలయంలో శుక్రవారం దసరా ఉత్సవాల కరపత్రాన్ని ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఆవిష్కరించారు ఆలయంలో 10రోజుల పాటు విశేష పూజలు నిర్వహిస్తారని ఆలయ కమిటీ తెలిపింది. ఈ నెల 22 నుంచి వచ్చే నెల 4 తేదీ వరకు పలు కార్యక్రమాలు ఉంటాయన్నారు చివరి రోజున గ్రామోత్సవం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు

## 13వ తేదీన జరిగే జాతీయ లోక్ అదాలత్ లో ఎక్కువ కేసులు పరిష్కారం అయ్యేలా చూడాలి: జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎస్.శ్రీదేవి

ప్రజాభూమి ఏలూరు ప్రతినిధి



జాతీయ న్యాయసేవాధికార సంస్థ న్యూఢిల్లీ మరియు రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశాలు ప్రకారం ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా వ్యాప్తంగా 13 వ తేదీ రెండవ శనివారం ఈ సంవత్సరంనకు సంబంధించి 3వ జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నామని, ఎక్కువ కేసులు పరిష్కారం అయ్యేలా చూడాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎస్.శ్రీదేవి తెలిపారు. శుక్రవారం జిల్లా న్యాయమూర్తి ఛాంబరులో పత్రికా విలేకరులు సమావేశాన్ని జిల్లా న్యాయమూర్తి ఎస్.శ్రీదేవి నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా న్యాయమూర్తి ఎస్.శ్రీదేవి మాట్లాడుతూ ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా వ్యాప్తంగా 34 లోక్ అదాలత్ బెంచీలను ఏర్పాటు చేశామని, కక్షిదారులు తమ కేసులను పరిష్కరించు కోవడానికి ముందుకు రావాలని అన్నారు. మండల న్యాయ సేవాధికార సంస్థలను సంప్రదించి ఎక్కువ మొత్తంలో కేసులు పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. ఈ జాతీయ లోక్ అదాలత్ నందు 4,802 పెండింగ్ కేసులను రాజీయోగ్యమైనగా గుర్తించడం జరిగిందని,అలాగే 2225 ప్రీ లిటిగేషన్ కేసులను గుర్తించడం జరిగిందని తెలియజేశారు.గత జాతీయ లోక్ అదాలత్ నందు 6325 పెండింగు కేసులను,141 ప్రీ లిటిగేషన్ కేసులను రాజీ చేయడం జరిగిందని తెలిపారు.కక్షిదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని మరిన్ని కేసులు పరిష్కారానికి కృషి చేసుకుని సమయాన్ని,డబ్బును ఆదాచేసుకోవాలని సూచించారు.బార్ ఆసోసియేషన్ ప్రెసిడెంటు కోనె సీతారాం మాట్లాడుతూ కేసులు పరిష్కారానికి న్యాయవాదులు కృషి చేస్తున్నారని, కేసులు పరిష్కారానికి న్యాయవాదులు తోడ్పాటు ఉంటుందని తెలిపారు. కక్షిదారులు ఈ జాతీయ లోక్ అదాలత్ వినియోగించుకుని కేసలు నుండి విముక్తి కాగలరని సూచించారు.జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్నప్రసాదు మాట్లాడుతూ కక్షిదారులు సౌకర్యార్థం అన్ని కోర్టులలో పరిధిలో తగినన్ని బెంచీలను ఏర్పాటు చేయడం జరిగిందని, అలాగే ప్రత్యక్షంగా హాజరు కాలేని కక్షిదారులు ఆన్లైన్ ద్వారా కేసులను పరిష్కరించు వచ్చునని సూచించారు.

## నూతన వాహనాన్ని ఆవిష్కరించిన మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ యస్.యస్. రంగనాయకులు

ప్రజాభూమి జంగారెడ్డిగూడెం



మారుతున్న కాలానికి అనుగుణంగా నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని పొల్యూషన్ కంట్రోల్ చేస్తూ కొత్త వాహనాలను పలు కంపెనీలు తయారు చేస్తున్నారని జంగారెడ్డిగూడెం మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ యస్ . యస్ రంగనాయకులు అన్నారు శుక్రవారం జంగారెడ్డిగూడెంలోని పవన్ హోండా షోరూమ్ లో కంపెనీ నూతనంగా లాంచ్ చేసిన షైన్ 100%ఎఇ% ద్విచక్ర వాహనాన్ని షో రూమ్ యజమాని చిన్ని హరీష్ గుప్తా తో కలిసి ఎంవీఐ ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద మధ్యతరగతి వారికే కాకుండా అన్ని వర్గాల వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు అన్ని విధాలుగా ఉపయోగపడుతూ ఎక్కువ మైలేజీ ఇచ్చే వాహనం అని అన్నారు ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని కోరారు డౌన్ పేమెంట్ రూ 5,999 లు చెల్లించి వాహనాన్ని పొందవచ్చని హరీష్ గుప్తా తెలియజేశారు పూర్తి వివరాలకు 7337441037 హోండా షోరూంలో సంప్రదించాలని కోరారు

## ఎయిడ్స్ పై అవగాహన 5కె మారథాన్ రెడ్ రన్

### విజేతలకు నగదు, ప్రశంసా పత్రాలను అందజేసి, అభినందించిన జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్విలి ...

ప్రజాభూమి ఏలూరు ప్రతినిధి.



జిల్లా కలెక్టరేటు జిల్లా కలెక్టరు ఛాంబర్లో శుక్రవారం ఎయిడ్స్ పై అవగాహనకు 5కె మారథాన్ ర్యాలీ విజేతలకు నగదు, ప్రశంసా పత్రాలను కె.వెట్రిసెల్వి అందించి అభినందించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ దేశ భవిషత్తు యువత చేతిలో ఉందని, యువత మంచి ఆలోచలతో అడుగులు వేసి దేశ,రాష్ట్ర అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఎయిడ్స్ వ్యాప్తి అరికట్టడానికి, ఎయిడ్స్ వ్యాధి గ్రస్తులకు మద్దతుగా నిలవడానికి మారథాన్ 5 కే రెడ్ రన్ ను ర్యాలీని ఒక సాధనంగా చూడాలన్నారు. విద్యార్థిని,విద్యార్థులు,ట్రాన్స్ జెండర్స్ లకు నగదు బహుమతు లకు ఎంపికైనవారు. మొదటి బహుమతి బాలుర విభాగములో పవన్ ప్రభుత్వ జూనిర్ కళాశాల కోటదిబ్బ, ఏలూరు కళాశాలకు బాలికల విభాగములో ఆర్.నాగమణి ప్రభుత్వ వ్యాయమ కళాశాల, ట్రాన్సజెండర్ విభాగములో సి.హెచ్.సన్నిధి కు ప్రథమ బహుమతి లకు ఎంపికైన్నారు. ద్వీతీయ బహుమతులకు బాలుర విభాగాములో జి.వెంకట లోకేష్ ఆదిత్య జూనియర్ కళాశాల, బాలికల విభాగములో కె.రమ్య దుర్గ భవాని ప్రభుత్వ వ్యాయామ కళాశాల గోపన్నపాలెం, ట్రాన్సజేండర్ విభాగములో సంయుక్తలకు ఎంపికైనారు. తృతీయ బహుమతులకు బాలుర విభాగములో ఆర్.దినేష్ ప్రభుత్వ జూనియర్ కళాశాల, బాలికల విభాగములో ఎస్.స్వాతి సర్ సి ఆర్ ఆర్ ఉమెన్స్ కాలేజీ కైవసం చేసుకున్నారు. విజేతలకు ప్రథమ రూ 10 వేలు, ద్వితీయ రూ 7 వేలు చొప్పున, తృతీయ రూ 5 వేలు చొప్పున మరియు ప్రశంసా పత్రాలను జిల్లా కలెక్టరు అందజేశారు.

## నర్సాపురం- చెన్నై మధ్య వందే భారత్ రైలు -కేంద్రమంత్రి శ్రీనివాస్ వర్మ ప్రకటన పట్ల హర్షం

ప్రజాభూమి ప్రతి నిధి,పాలకొల్లు:



నర్సాపురం -చెన్నై స్టేషన్లో మధ్య వందే భారత్ రైలు మంజూరుకు రైల్వే శాఖ ఆమోదం పొందిందని, పది నెలల కృషి ఫలితంగా ఈ సౌకర్యం సాధించామని కేంద్రమంత్రి భూపతిరాజు శ్రీనివాస్ వర్మ ప్రకటించడంతో పశ్చిమగోదావరి జిల్లా ప్రాంతవాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. భీమవరంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎం మాధవ్ నేతృత్వంలో సారధ్యం యాత్ర నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా జరిగిన సభలో కేంద్రమంత్రి శ్రీనివాస్ వర్మ వందేభారత్ రైలు మంజూరు విషయం ప్రకటించడంతో జిల్లాలోని ప్రజలందరూ హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ రైలు రైలు మంజూరుకు కృషి చేసినందుకు అభినందనలు, కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

## హాజరుకాని అధికారులపై జడ్పీ చైర్పర్సన్ ఆగ్రహం




ప్రజాభూమి ఏలూరు ప్రతినిధి

శుక్రవారం ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా పరిషత్ కార్యాలయంలో జిల్లా పరిషత్ స్థాయి సంఘ సమవేశం ఘనంగా నిర్వహించబడింది. ఈ సమావేశానికి జిల్లా పరిషత్ చైర్పర్సన్ ఘంటా పద్మశ్రీ ప్రసాద్ అధ్యక్షత వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈఓ ఎం.శ్రీహరి, జడ్పీటీసీ సభ్యులు, వివిధ శాఖల శాఖాధిపతులు పాల్గొని, శాఖల వారీగా అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష జరిపారు.సమావేశానికి గైర్హాజరైన శాఖాధికారులపై చైర్పర్సన్ స్పందిస్తూ, వారికి నోటీసులు జారీ చేసి తక్షణమే వివర ణలు సమర్పించాలని,మళ్ళీ ఈ విధంగా పునరావృతం కాకుండా చూసుకోవాలని ఆదేశించారు.

## గతంలో చింతమనేనికి విధించిన రెండేళ్ల జైలు శిక్షను కొట్టి వేస్తూ ఏలూరు జిల్లా న్యాయస్థానం తీర్పు

ప్రజాభూమి ఏలూరు ప్రతినిధి



దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ పై గతంలో భీమడోలు కోర్టు విధించిన రెండేళ్ల జైలు శిక్షను ఏలూరు జిల్లా న్యాయస్థానం కొట్టి వేస్తూ తీర్పునిచ్చింది.2011లో చింతమనేని ప్రభాకర్ ఒక పబ్లిక్ మీటింగ్లో అప్పటి మంత్రి వట్టి వసంత కుమార్ పై దాడి చేశారని ఆయన గన్మెన్ దెందులూరు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఈ కేసు లో భీమడోలు న్యాయమూర్తి పూర్వాపరాలు పరిశీలించిన తర్వాత ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్కు రెండేళ్ల శిక్ష విధించారు అయితే చింతమనేని ప్రభాకర్ ఈ తీర్పును సవాల్ చేస్తూ ఏలూరు జిల్లా కోర్టులో తిరిగి పిటిషన్ దాఖలు చేశారు పూర్వాపరాలు పరిశీలించిన జిల్లా న్యాయమూర్తి ఈ కేసులో చింతమనేని ప్రభాకర్ కు విధించిన శిక్షణ రద్దు చేస్తూ శుక్రవారం తీర్పునిచ్చారు. ఈ కేసులో సమర్థవంతంగా వాదనలు వినిపించి న్యాయాన్ని గెలిపించడంలో కృషిచేసిన సీనియర్ న్యాయవాది నెరుసు మురళి గంగాధర్, న్యాయవాది వీరమాచినేని ప్రభాకర్ లను చింతమనేని ప్రభాకర్ ప్రత్యేకంగా అభినందించారు

## ఆయుధ డిపో నిర్మిస్తే ఊరుకునేది లేదు - తెల్లం దుర్గారావు

ప్రజా భూమి, జీలుగుమిల్లి



ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలం వంకవారి గూడెం గ్రామ పంచాయతీ పరిధిలో జాతీయ ఆయుధ డిపో నిర్మాణ విషయం పై ఈరోజు ఏలూరు జిల్లా కలెక్టర్ సమీక్ష మందిరంలో ప్రెస్ మీట్ ఏర్పాటు చేసి ఏలూరు ఎంపీ పొట్ట మహేష్ యాదవ్ డిపో విషయంపై మాట్లాడడం చాలా బాధాకరమని అన్నారు. స్థానిక గిరిజనులు మాకు ఇక్కడ ఆయుధ డిపో ఏర్పాటు చెయ్యవద్దంటూ గ్రామసభలను అడ్డుకున్న మరల ఈ విషయం తెరపైకి తేవడం కేవలం గిరిజనులకు అన్యాయం చేయడమే అంటూ అన్నారు. ఈ ఆయుధ కర్మాగారం నిర్మిస్తే గిరిజనులు స్థానిక సాంప్రదాయం,సంస్కృతి దూరమవుతామని అన్నారు. ఈ విషయంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెనక్కి తగ్గకపోతే కలిసివచ్చే ప్రజా సంఘాలు, గిరిజన సంఘాలు, వామపక్ష పార్టీలు, మరియు ఇతర పార్టీలతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమాలు చేయడానికి వెనకాడబోమని అన్నారు. ఏలూరు ఎంపీ మాట్లాడుతూ డిపో ఏర్పాటు చేయడం వల్ల స్థానికులకు భారీ ఉద్యోగాలు వస్తాయి అనడం అవన్నీ అవాస్తవమని అన్నారు. పోలవరం నిర్మించే ముందు ఇదే మాట అప్పటి ప్రభుత్వ ప్రజా ప్రతినిధులు ఇవే మాటలు చెప్పి నిర్వాసితులకు తీవ్ర అన్యాయం చేశారు.వెంటనే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆయుధ డిపో నిర్మాణ పనులు నిలిపి వేస్తున్నట్లు స్పష్టమైన ప్రకటన చేయకపోతే ఉద్యమ బాట పట్టడానికి సిద్ధమంటూ ఆయన అన్నారు.

# ప్రజాభూమి

## కాకినాడ, కోనసీమ 5

శనివారం , 13 సెప్టెంబర్, 2025


## ఎంపీడీవో కార్యాలయం బాలల చట్టాలపై అవగాహన

ప్రజా భూమి, గండేపల్లి



జిల్లా స్త్రీ మరియు శిశు అభివృద్ధి సంస్థ మరియు జగ్గంపేట ఐసీడీస్ ప్రాజెక్ట్ అధికారిణి మిరియాల పూర్ణిమ అధ్యక్షతన గండేపల్లి మండల పరిషత్ కార్యాలయం నందు గ్రామ స్థాయి బాలల సంక్షేమ మరియు పరిరక్షణ కమిటీ అధికారులకు మండల స్థాయిలో బాలల పరిరక్షణ మరియు బాలల చట్టాలపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా గండేపల్లి ఎంపీడీవో కర్రి హరికృష్ణ సత్య రెడ్డి విచ్చేసి మాట్లాడుతూ బాల్య వివాహాలను నిర్మూలించ వలసిన బాధ్యత గ్రామ స్థాయి కమిటీ అధికారులందరికి ఉందని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ అధికారి సి హెచ్ వెంకటరావు మాట్లాడుతూ బాలల హక్కులు మరియు రక్షణకు కృషి చేయాలన్నారు.సమాజంలో ప్రతీ ఒక్కరూ బాల్య వివాహాలను నిలుపుదల చేయడంలో ప్రతీ ఒక్కరి పైన ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ బి శ్రీనివాసరావు, ఏవో కర్రీ చంద్ర రావు, ఐసీడీస్ సూపర్ వైజర్లు నాగ పార్వతి, సునీత గ్రామ సర్పంచ్ లు, పంచాయతీ కార్యదర్శులు,ఏయన్ యమ్ లు, వార్డు మహిళ సంరక్షణ కార్య దర్సులు,స్కూల్ టీచర్స్, అంగన్వాడీ సిబ్బంది, పాల్గొన్నారు

## తాళ్ళురు హైవే దాబా వద్ద బంగారం చోరీ

ప్రజాభూమి, గండేపల్లి



గండేపల్లి మండలం తాళ్లూరు 16 నెంబర్ జాతీయ రహదారి దాబా హొటల్ వద్ద 600 గ్రాముల బంగారం చోరీ అయినట్లు గండేపల్లి ఎస్ఐ యువి శివ నాగబాబు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు నెల్లూరు కు చెందిన అంబూరి మునిరాజు నెల్లూరు శ్రీ గోల్డ్ జ్యువెలరీ షాపునందు పనిచేస్తున్నట్లు, తరచూ అతని ఓనర్ చెప్పిన ప్రకారం విజయనగరం విశాఖపట్నం ఏరియా లలో గోల్డ్ షాపులకు బంగారు వస్తువులు పట్టుకొని వెళుతున్నట్లు,అదేవిధంగా రెండు రోజుల క్రితం నెల్లూరు నుంచి 1 కేజీ 200 గ్రాముల బంగారు వస్తువులు పట్టుకొని వచ్చి విజయనగరం వైజాగ్ లో సుమారు 600 గ్రాముల గోల్డ్ వస్తువులు షాపులకు ఇచ్చి, మిగిలిన 600 గ్రాముల గోల్డ్ వస్తువులతో బుధవారం రాత్రి నెల్లూరు వస్తుండగా తాళ్లూరు దాబా వద్దకు వచ్చేసరికి బస్సు డ్రైవర్ భోజనం నిమిత్తం ఆగినట్లు తెలిపారు.ఆపగా ఫిర్యాదు అయిన మునిరాజు రాత్రి సమయంలో బస్సు దిగి భోజనం చేసి మరలా తిరిగి చూసుకునేసరికి తన బ్యాగు మరియు బ్యాగ్ లో ఉన్న 600 గ్రాముల బంగారు వస్తువులు (చెవి దిద్దులు మరియు గాజులు) కనిపించకుండా పోయినట్లు ఇచ్చిన రిపోర్టుపై గండేపల్లి పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టడం జరిగిందని ఎస్ ఐ శివ నాగబాబు తెలిపారు.

## ఏపీ క్వాంటమ్ వ్యాలీ హ్యాకాథాన్ ఆదిత్య యూనివర్శిటీ విద్యార్థుల ప్రతిభ

ప్రజాభూమి, గండేపల్లి



గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య యూనివర్సిటీ కి చెందిన ఇంజనీరింగ్ విద్యార్థుల నాలుగు బృందాలు అమరావతి క్వాంటమ్ వ్యాలీ హ్యాకథాన్ 2025కు సెమీ ఫైనల్స్‌కు అర్హత సాధించారని డిప్యూటీ ప్రో.ఛాన్సలర్ డా. ఎం. శ్రీనివాస రెడ్డి తెలిపారు. ఈ నాలుగు బృందాల నుండి మూడు బృందాలు ఫైనల్స్‌కు ఎంపికై, ఈ నెల చివరిలో అమరావతిలో జరగనున్న ఏపీ క్వాంటమ్ వ్యాలీ హ్యాకాథాన్ ఫైనల్స్‌లో పాల్గొనున్నారు.భీమవరంలోని ఎస్ఆర్‌కేఆర్ ఇంజనీరింగ్ కాలేజీలో ఈ రీజియనల్ సెమీ ఫైనల్ రౌండ్‌లో పాల్గొన్న నాలుగు బృందాలలో మూడు బృందాలు ఎంపికై, రెండు బృందాలు రూ. 10,000/- ఒక బృందానికి రూ.5000/- నగదు బహుమతి మరియు ప్రశంసా పత్రాలు అందుకున్నట్లు తెలియజేసారు. ఈ విజయం ఆదిత్య యూనివర్సిటీ బృందాలలోని క్వాంటమ్ టెక్నాలజీలో ఆవిష్కరణ శీలత మరియు సమస్యలు పరిష్కరించే సామర్థ్యాన్ని తెలియజేస్తోంది. ఈ సందర్భంగా, డిప్యూటీ ప్రో ఛాన్సలర్ డా. శ్రీనివాస్ రెడ్డి, వైస్ ఛాన్సలర్ ఎమ్. శ్రీనివాస్, మరియు ప్రో వైస్ ఛాన్సలర్లు డా. రమేష్ అధిరెడ్డి, డా. రమాశ్రీ, డీన్స్, మరియు ఫ్యాకల్టీ సభ్యులు విజేతలను అభినందించారు. ఫైనల్స్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి విజయం సాధించాలని శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ విజయం తో ఆదిత్య యూనివర్సిటీ బృందాలు దేశ స్థాయి పోటీల్లో మెరుగైన స్థాయి చూపి తమ సత్తా చాటారు అని ప్రొఫెసర్ ఎం.బి.శ్రీనివాస్ అభినందనలు తెలిపారు. క్వాంటమ్ టెక్నాలజీలో భారతదేశాన్ని ముందు ఉంచేందుకు ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థులకు గొప్ప అవకాశాన్ని అందిస్తున్నాయి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్లు డా. లలిత ,వై. శ్రీనివాస్ పాల్గొన్నారు.

## గిరిజన ప్రాంతాలకు బస్సు సౌకర్యం కల్పించిన ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ

## ఎమ్మెల్యేకి జేజేలు పలికిన గిరి పుత్రులు





ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు

కాకినాడ జిల్లా శంఖవరం మండలంలో మారు మూల ప్రాంతం అయిన వేళంగి,పెద మల్లాపురం తదితర 30 గిరిజన గ్రామాలకు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ఆర్ ట్ సి బస్సు సౌకర్యం ఏర్పాటు చేస్తూ గతం లోలాగానే బస్ సర్వీసును శుక్రవారం పునఃప్రారంభించారు.దశాబ్దాల కాలంగా బస్సు సర్వీస్ లేక గిరిజన గ్రామాల ప్రజలు పడుతున్న ఇబ్బందులు చూసి చలించి పోయిన ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ఆర్ టీ సి ఉన్నతాదికార్ల తో మాట్లాడి బస్ సర్వీసును పునరుద్ధరించారు.ఎమ్మెల్యే సత్యప్రభ ఆర్టీసీ అధికారులు, కూటమి నాయకులతో కలిసి జెండా ఊపి బస్సు సర్వీసులు శుక్రవారం ప్రారంభించారు.అనంతరం ఎమ్మెల్యే సత్యప్రభ గిరిజన మహిళలతో కలిసి బస్సులో పెద మల్లాపురం నుండి వేళంగి గ్రామం వరకు ప్రయాణం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యప్రభకు ఆయా గ్రామాల గిరిజనులు కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ మీడియాతో మాట్లాడుతూ గిరిజన గ్రామాల ప్రజల సమస్యలను చాలా దగ్గర నుండి చూసానని,అందుకనే రహదారి మార్గాలు,బస్సు సర్వీసు కూడా ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.కూటమి ప్రభుత్వం గిరిజన గ్రామాల ప్రజల అభివృద్ధికి కట్టుబడి ఉందని అన్నారు.గిరిజన గ్రామాలు ఆర్థికంగా సామాజికంగా మరింత గా ముందుకు వెళ్లాలని లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని సత్యప్రభ అన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ టిడిపి నాయకులు పర్వత సురేష్, ఏపీఎస్ఆర్టీసీ కాకినాడ జిల్లా రీజనల్ మేనేజర్ ఎం.శ్రీనివాసరావు, తుని డిపో మేనేజర్ జి.జి.వి రమణ,కూటమి నాయకులు బచ్చల గంగ,కీర్తి సుభాష్,బద్ది రామారావు,పెంటకోట మోహన్,దాసం శేషారావు,గాబు సుభాష్,కరణం సుబ్రహ్మణ్యం,రాజాల చిట్టిబాబు,పలివెల సతీష్,మెరపల నరసయ్య,తలపంటి బుజ్జి,గాబు కృష్ణమూర్తి,కీర్తి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పాడ సముద్రతీరాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ షణ్మోహన్..





ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం

కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గం యు కొత్తపల్లి మండలం ఉప్పాడ సముద్రం అలల తాకిడికి గురవుతున్న తీర ప్రాంతాన్ని శుక్రవారం రెవిన్యూ, మత్స్య, పంచాయతీరాజ్, పంచాయతీ, ఆర్ అండ్ బి శాఖల అధికారులతో కలిసి పరిశీలించిన జిల్లా కలెక్టర్ షణ్మోహన్‌యు.కొత్తపల్లి మండలం ఉప్పాడ, సుబ్బమ్మపేట వద్ద ఉధృతంగా వస్తున్న సముద్ర అలల తాకిటికీ దెబ్బతిన్న రోడ్డును, సమీప జనవాసంలోకి చేరిన సముద్రం నీటిని పరిశీలించి, అధికారులతో చర్చించి, తక్షణ పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించిన జిల్లా కలెక్టర్‌తీర ప్రాంత ప్రజలతో మాట్లాడి ధైర్యం చెప్పిన జిల్లా కలెక్టర్.-సముద్ర అలల తాకిడికి ఎవరు ఆందోళన చెందాల్సిన పనిలేదని రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలో తీరప్రాంత రక్షణకు శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకుంటుని వెల్లడించిన జిల్లా కలెక్టర్

## మత్స్యకారుల ఆర్థిక అభివృద్ధికి కోటం ప్రభుత్వం కట్టుబడి ఉంది

### ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ

### ఏలేరు జలాశయంలో చేప పిల్లలు విడుదల చేసిన ఎమ్మెల్యే సత్యప్రభ,కలెక్టర్ షన్మోహన్



ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

కాకినాడ జిల్లా ఏలేరు రిజర్వాయర్ ప్రాజెక్టులో ఆ ప్రాజెక్ట్ అభివృద్ధి కమిటీ చైర్మన్ బస్వా వీరబాబు ఆధ్వర్యంలో ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ, కాకినాడ జిల్లా కలెక్టర్ షన్మోహన్ సగిలి మత్స్యశాఖ అధికారులతో కలిసి 10 లక్షల చేప పిల్లలను శుక్రవారం విడుదల చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యప్రభ మాట్లాడుతూ చేప పిల్లల విడుదల ద్వారా స్థానిక మత్స్యకారుల జీవనోపాధిని బలోపేతం చేయడం, వారికి స్థిరమైన ఆదాయ మార్గాలను అందించడంద్వారా ,వారి ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచడం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రధాన లక్ష్యంగా పెట్టుకోవడం జరిగిందన్నారు.ఈ జలాశయం లో చేపల పెంపకం ద్వారా ఏలేరు పరిసర గ్రామాల్లో ఉన్న పది గ్రామాలకు చెందిన మత్స్యకారులకు ఉపాధి అవకాశాలు పెరుగడంతో పాటు కుటుంబాల ఆర్థిక స్వావలంబనకు దోహదపడతాయన్నారు.ఎన్డీఏ కూటమి ప్రభుత్వం మత్స్యకారుల సంక్షేమానికి,వారి సామాజిక ఆర్థిక అభివృద్ధికి పూర్తిగా కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాకినాడ జిల్లా కలెక్టర్ సన్మోహన్ సగిలి మాట్లాడుతూ ఆధునిక యంత్ర పరికరాలతో పాటు మరిన్ని పథకాలు,శిక్షణ కార్యక్రమాలు,సబ్సిడీ నిధులు అందించి వారి జీవితం మరింత సుస్థిరంగా మారేలా కృషి చేస్త మని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షన్మోహన్ సగిలి అన్నారు .ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ పథకాలను మత్స్యకారులు సక్రమంగా వినియోగించుకుని లబ్ధి పొందాలని, ప్రతి మత్స్యకారుడు,ప్రతి మత్స్యకార కుటుంబం ప్రగతి పథంలో నడవాలని,వారి జీవితం సంతోషంగా,సమృద్ధిగా ఉండాలని ఆకాంక్షిస్తున్నానని ఎమ్మెల్యే సత్యప్రభుతో పాటు జిల్లా కలెక్టర్ అన్నారు.ఈ కార్యక్రమంలో డిఎఫ్ఒ కృష్ణారావు,ఎడి లావణ్య,ఇన్స్పెక్టర్ రాజేంద్ర,ఎఫ్ డి ఒలు రామకృష్ణ,ఎంపిడివో సూర్యనారాయణ, నూకబాబు,కూటమి నాయకులు జ్యోతుల పెదబాబు,పెంటకోట మోహన్,బొదిరెడ్డి గోపి,మూది నారాయణ స్వామి,చిక్కాల లక్ష్మణరావు,బ్యాంకు రాజు, నూకటాటి ఈశ్వరుడు,పెంటకోట శ్రీధర్,దనేకుల భద్రం,మైరాల కనకారావు,పలివెల శ్రీనివాస్,వాగు రాజేష్,రుచి రమేష్,కోణాల వెంకటరమణ,పెంద్ర శ్రీను భారీ సంఖ్యలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీసీల రక్షణ చట్టం కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం

### మీడియా సమావేశంలో కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం

రాష్ట్రంలో ఉన్న బీసీల రక్షణ చట్టం కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని, అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి తమ ప్రభుత్వ%శీ% కట్టుబడి ఉందని, విష ప్రచారాలను చేయడంలో వైసీపీ విష వృక్షంగా తయారైందని రాష్ట్ర కార్మిక శాఖమంత్రి వాసంశెట్టి సుభాష్ తీవ్రంగా విమర్శించారు. తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరంలోని ప్రెస్ క్లబ్లో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలోని శెట్టి బలిజ సామాజికవర్గాన్ని ఓసిల్లో చేరుస్తున్నారంటూ వైసీపీ కోనసీమ జిల్లా అధ్యక్షుడు చిర్ల జగ్గిరెడ్డి చేస్తున్న దుష్ప్రచారాన్ని మంత్రి ఖండించారు. కులాల మధ్య చిచ్చు రేపుతూ జగ్గిరెడ్డి అవగాహన రాహిత్యంతో అసత్య ప్రచారాలు చేస్తున్నారని మంత్రి సుభాష్ మండిపడ్డారు. వైసీపీ జిల్లా అధ్యకుడిగా ఉన్న వ్యక్తికి కనీస అవగాహన లేకుండా మాట్లాడడం శోచనీయమన్నారు.శెట్టి బలిజల గురించి మాట్లాడే నైతిక అర్హత వైసీపీ నాయకులకు లేదని సుభాష్ స్పష్టం చేశారు. బిసిల రక్షణకోసం ప్రత్యేక చట్టం తీసుకు రావాలన్న కృతనిశ్చయంతో ప్రభుత్వం ఉందన్నారు. బీసీల రక్షణ చట్టంపై ఇప్పటికే పలుమార్లు బిసి మంత్రులు, శాసనసభ్యులతో సమావేశం నిర్వహించామన్నారు. స్థానిక సంస్థల్లో బిసిల రిజర్వేషన్లను 24 శాతానికి తగ్గించిన వైసీపీ నేడు బిసీల పట్ల మొసలీ కన్నీరు కారుస్తోందన్నారు. బీసీలకు అగ్రతాంబూలం ఇచ్చిన పార్టీ తెలుగుదేశమని, బార్లు, వైన్ షాపుల్లో శెట్టిబలిజలకు 10 శాతం అవకాశం కల్పించిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. సూపర్ సిక్స్ బంపర్ హిట్ కావడంతో వైసీపీ నాయకులకు దిమ్మతిరిగి అవాకులు చవాకులు మాట్లాడుతున్నారని దుయ్య బట్టారు. యూరియా పై కూడ రైతుల్లో అనవసరం భయాందోళనలు కల్పించి దుష్ప్రచారానికి వైసీపీ తెర తీసిందని మంత్రి సుభాష్ ఆగ్రహం వ్యక్తంచేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పరిపాలనదక్షత వల్ల రాష్ట్రంలో యూరియా కొరత



లేకుండా చేశారన్నారు. రాష్ట్రంలో యూరియా కొరత ఉందనడం పూర్తిగా అవాస్తవమన్నారు. కేవలం రైతులను భయాందోళనలకు గురిచేసి రాజకీయ లబ్ధి పొందాలనే దురుద్దేశంతోనే వైసీపీ విష ప్రచారానికి తెరలేపిందని సుభాష్ వెల్లడించారు. జగన్ రెడ్డి తన ఐదేళ్ల పాలనలో ఏటా సగటున 5 లక్షల టన్నుల యూరియా మాత్రమే రైతులకు అందించారని, కానీ కూటమి ప్రభుత్వం వచ్చాక ఈ ఖరీఫ్ సీజన్‌లో 7 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను అందుబాటులోకి తెచ్చామనిఆయన వివరించారు. ఇప్పటికే ఆగస్టు నెలాఖరు నాటికి 5,69,712 టన్నులు, ఈ నెలలో మరో 94,482 టన్నులు సరఫరా చేశారని తెలిపారు. వాస్తవాలు తెలియకుండా వైసీపీ పేటీఎం బ్యాచ్ తప్పుడు కథనాలతో కృత్రిమ కొరతను సృష్టించడం వారి దిగజారుడు తనానికి నిదర్శనమని ఆయన విమర్శించారు. రామచంద్రపురం నియోజకవర్గాన్ని కాకినాడ జిల్లాలో కలిపే విషయమై మంత్రి స్పందిస్తూ ప్రజాభిప్రాయాన్ని స్వీకరించి అధిష్టానానికి తీసుకెళ్తానన్నారు. బీసీల ఉన్నతి కోసం ప్రవేశపెట్టిన ఆదరణ పథకాన్ని గత వైసిపి ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని, కూటమి ప్రభుత్వం ఆ పథకాన్ని తిరిగి రూ.1000 కోట్లతో పునరుద్ధరించామన్నారు. బీసీలను అన్ని రంగాల్లో రాజకీయంగా సామాజికంగా, ఆర్థికంగా అణగతొక్కి ఇప్పుడు ముసలి కన్నీరు కారుస్తున్నారన్నారు. అలాగే గత వైసిపి కార్మికుల సంక్షేమాన్ని పూర్తిగా గాలికి వదిలేసిందని విమర్శించారు. డూప్లికేషన్ పేరుతో కార్మికులకు దక్కాల్సిన సంక్షేమ పథకాలు అందకుండా చేసిందన్నారు. కార్మికుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. అన్ని జిల్లా కేంద్రంలో ఈఎస్ఐ డిస్పెన్సరీలు ఏర్పాటుకు కృషి చేస్తామని ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ కుడిపూడి సత్తిబాబు, కూటమిపార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు నిత్యావసరాలు పంపిణీ



ప్రజాభూమి, వి.ఆర్.పురం.

ఎన్డీఏ కూటమి రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్య మంత్రి వర్యులు కొణిదల పవణ్ కళ్యాణ్ ఆదేశాల మేరకు, రంపచోడవరం నియోజకవర్గం శాసనసభ సభ్యురాలు మిరియాల శిరీష దేవి సూచనల మేరకు పోలవరం ప్రాజెక్టు ముంపుకు గురైన వరద బాధితులకు ఎన్డీఏ కూటమి రాష్ట్ర ప్రభుత్వం పంపించిన నిత్యవసర సరుకులను మండలంలోని రేఖపల్లి పంచాయితీలోనీ అన్నవరం, రేఖపల్లి గ్రామాల్లోని ప్రజలకు మంచి నూనె, కందిపప్పు, ఉల్లిపాయలు, బంగాళదుంప నిత్యవసర సరుకులను ఎన్డీఏ కూటమి నాయకులు, స్తానిక ప్రజా ప్రతినిధులు చేతుల మీదుగా శుక్రవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి వాళ్ళ రంగారెడ్డి, ప్రధాన కార్యదర్శి బురక కన్నా రావు, నియోజకవర్గం వాణిజ్య విభాగ అధ్యక్షులు బీరక సూర్య ప్రకాష్ రావు, జనసేన అధ్యక్షుడు ములకల సాయి కృష్ణ, ప్రధాన కార్యదర్శి బాగుల అంజన్ రావు, సర్పంచ్ పూనెం సరోజిని, ఎంపీటీసీ పూనెం ప్రదీప్, పోడియం శ్రీరామ్మూర్తి, పంకు సత్తిబాబు, చిన్నబాబు, సోడే మల్లయ్య, వీఆర్వో సుబ్బారావు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దసరా ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలి

### కలెక్టర్ మహేష్ కుమార్



ప్రజా భూమి అమలాపురం ప్రతినిధి

దసరా ఉత్సవాలు స్థానిక పట్టణంలో చారిత్రాత్మక నేపథ్యం కలిగిన ఉత్సవా లుగా ప్రసిద్ధిగాంచినవని, ఈ ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో ఎటువంటి అ వాంఛనీయ సంఘటనల కు తావు లేకుండా విజయ దశమి రోజు రాత్రి చెడుపై మంచి విజయానికి సంకే తంగా జరుపుకునే ఊరే గింపు ఉత్సవాలను అధి కారులు ఉత్సవ కమిటీ సభ్యులు సమన్వయంతో నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ అన్నారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ నందు జిల్లా డివిజన్ స్థాయి పోలీసు అధికారులు మున్సిపల్ కమిషనర్లు దేవాదాయశాఖ అధికారులు ఉత్సవ కమిటీ పెద్దలతో సమావేశం నిర్వ హించి దసరా ఉత్సవాల నిర్వహణ సన్నద్ధత అం శాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొమ్మిది రోజులు వివిధ అవతారా లలో మహిషాసుర సేనల ను నాశనం చేసిన పరాశక్తి తొమ్మిదో రోజున మహిషా సురున్నీ సంహరించింద న్నారు ఈ విజయానికి సూచనగా విజయదశమి పండుగను జరుపుకుంటార న్నారు. ప్రాచీన కలలలో ఒకటైన తాలింఖానాను ప్రతి సంవత్సరం స్థానికంగా నిర్వహించి కర్రలు, కత్తులు వంటి ఆయుధాలుతో సాగించే ఈ సాహస విన్యాసాలు పూర్వపు రాచరిక వ్యవస్థలోని యుద్ధరంగాన్ని వీరుల పోరాటపటిమని తలపి స్తాయన్నారు. స్థానికంగా ఏడు వీధులలో ఈ యొక్క విన్యాసాలు ఉంటాయని తెలిపారు కొంకాపల్లి వీధిలో 188 ఏళ్ల నుండి వాహన ఐరావతం హంస వాహనంతో ఊరేగిం పు చెడీ తాలింకానా ప్రద ర్శనలు ఉంటాయన్నారు. మహిపాల వీధిలో రాజ హంస వాహనం ప్రదర్శన, రవణం వీధిలో మహిషా సుర మర్ధిని ప్రదర్శన, గుండు వీధిలో శేషశయన వాహనం, రవణం మల్ల య్య వీధిలో గరుడ విష్ణు వాహనం ప్రదర్శనలు నిర్వహిస్తారనీ ఉత్సవాలు కమిటీ పెద్దలు తెలిపార న్నారు. ముందస్తు ఏర్పాటు చర్యలపై ఈనెల 26న మర ల పూర్తిస్థాయి ఏర్పాట్లపై సమీక్షా సమావేశం నిర్వ హిస్తామన్నారు. అధికారు లు వచ్చావ్ కమిటీ పెద్దల సమన్వయం తో ఈ యొక్క ఉత్సవాలను విజయవం తం చేయాలని ఆయన ఆదేశిం చారు. విద్యుత్ శాఖ మున్సిపల్ కమిషనర్లు ఈ ఏడు వీధులలో విద్యుత్తు కేబుల్ వైర్లు ఊరే గింపులకు అడ్డంకి లేకుండా చూడాలన్నారు జిల్లా ఎస్పీ బి కృష్ణారావు మాట్లాడుతూ ఏడు వీధుల ప్రదర్శనలకు సంబంధించి క్రమ పద్ధతిలో ఎటువంటి వివాదాలకు ఆస్కారం లేని విధంగా పూర్వపు సాంప్రదాయ పద్ధతులను పాటిస్తూ నిర్వహించేలా పోలీస్ శాఖ సహకారం అందిస్తుందని శాంతి భద్రతల పరిరక్షణకు పూర్తిగా తోడ్పాటును అం దిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ కే మాధవి ఆర్డీవోలు పి శ్రీకర్ డి అఖిల దేవాదాయ ధర్మాదాయ శాఖ సహాయ కమిషనర్ సత్యనారాయణ జిల్లా స్థాయి అధికారులు డీఎస్పీలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఉచిత బస్సు పాసులు మంజూరు చేయాలి

### - పి డి ఎస్ యు విజృంభణ డిమాండ్

ప్రజాభూమి, జగ్గంపేట

రాష్ట్రంలో ఉన్న విద్యార్థులకు ఉచిత బస్సు పాసులు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం నాడు జగ్గంపేట సర్వీసు రోడ్ లో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి డి ఎస్ యు విజృంభణ) ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పి డి ఎస్ యు (విజృంభణ) రాష్ట్ర కార్యదర్శి కే.సతీష్ మాట్లాడుతూ రాష్ట్రంలో హైస్కూల్, జూనియర్ కళాశాలలు, ఐటిఐ కాలేజీలు, యూనివర్సిటీలలో చదువుతున్న విద్యార్థులు బస్సు పాసుల నిమిత్తం అధిక మొత్తంలో సొమ్ములు చెల్లించుకుంటూ,ఆర్థిక ఇబ్బందులతో చదువులు సాగిస్తున్నారని ఆయన అన్నారు. ఎన్నో ఏళ్లుగా ఈ సమస్య సమస్యగానే మిగిలిపోయింది. ఎన్ని ప్రభుత్వాలు మారినా విద్యార్థుల పట్ల చులకన భావం చూపిస్తున్నారే తప్ప వారి సమస్య పరిష్కరించడం లేదని ఆయన విమర్శించారు. అలాగే ఫిట్నెస్ లేని బస్సులు కూడా ఉన్నాయని ఆ బస్సుల్లో రావడం వల్ల అనేక ప్రమాదాలకు గురవుతున్నారని ఆయన తెలిపారు.కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత కొత్త బస్సులు ఏర్పాటు చేస్తామని చెప్పి ఇప్పటి వరకు ఏర్పాటు చేయలేదని ఆయన తెలిపారు. తక్షణమే కొత్త బస్సులు ఏర్పాటు చేసి, కాలం చెల్లిపోయిన బస్సులను పక్కనపెట్టి, విద్యార్థులకు ఉచిత బస్సు పాసులు మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సాయి, నారాయణ,గంగాధర్, స్వామి, అభిషేక్ ,తేజ ప్రసాద్, కనకరాజు, సాయి, బాపిరాజు, దొర తదితర విద్యార్థులు పాల్గొన్నారు.



## ఎస్పీ అనుమతి కోసం తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డిని పుట్లూరులో ఆపిన పోలీసులు



**ప్రజాభూమి, పుట్లూరు**

తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి శుక్రవారం యల్లనూరు మండలం తిమ్మంపల్లి గ్రామం నుండి గుడ్లూరు మండలంలోని మడ్డిపల్లి, నారాయణరెడ్డిపల్లి, పుట్లూరు మీదుగా తాడిపత్రికి బయలుదేరిన పెద్దారెడ్డిని పోలీసులు ఎస్పీ అనుమతి లేదని పుట్లూరు గ్రామం నందు ఆపడం జరిగినది. అనంతరంఎస్పీ అనుమతి తీసుకున్న పోలీసులు పెద్దారెడ్డిని పోలీస్ బందోబస్తుతో తాడిపత్రి పట్టణంలోని తన నివాసనికి చేరుకున్న మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి.ఇంటి బయట ఉన్నటువంటి మున్సిపల్ శాఖ అధికారులు రెవిన్యూ శాఖ అధికారులతో మాట్లాడిన మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డిమీ ఇంటికి టౌన్ ప్లాన్ అప్రూవల్ లేదని టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ సుజాత కేతిరెడ్డి పెద్దారెడ్డికి తెలియజేయడంతో మీ సర్వే అంతా పూర్తి అయ్యాక నాకు రాతక పూర్వకంగా ఇవ్వండి అని అధికారులను పెద్దారెడ్డి కోరడం జరిగింది. అనంతరంమున్సిపల్ శాఖ అధికారులు రెవిన్యూ శాఖ అధికారులు అంగీకరించి కొలతలను ప్రారంభించారు.సర్వే నెం 1 నుండి 16 వరకు పూర్తిగా రెండు పక్కల కొలతలు వేసి నాకు వ్రాత పూర్వకంగా ఇవ్వాలని అధికారులని కోరడం జరిగింది.

## రాష్ట్రస్థాయి నృత్య పోటీలకు శ్రీ శేఖర్ అకాడమి విద్యార్థిని



**ప్రజాభూమి, హిందూపురం టౌన్**

హిందూపురం పట్టణానికి చెందిన విద్యార్థిని రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైంది. బుక్కపట్నంలోని ( డైట్ )జిల్లా విద్యా శిక్షణా సంస్థ లో జరిగిన జిల్లా స్థాయి కళా ఉత్సవ్ (2025-26) లో భాగంగా అత్యుత్తమ ప్రతిభ కనపరిచిన ముగ్గురిని రాష్ట్ర స్థాయికి ఎంపిక చేయడం జరిగింది. అందులో హిందూపురం పట్టణానికి చెందిన శ్రీ శేఖర్ అకాడమికి చెందిన పదో తరగతి విద్యార్థిని కే.అంజన ప్రియ తృతీయ స్థానం సాధించి రాష్ట్రస్థాయికి ఎంపికయింది. అకాడమీకి చెందిన విద్యార్థిని రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం పట్ల శ్రీ శేఖర్ అకాడమి కరెస్పాండెంట్ చంద్రశేఖర్, తల్లిదండ్రులు, ఉపాధ్యాయ బృందం హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

## తనకల్లు వద్ద ప్రమాదంలో మండల వాసి మృతి

**ప్రజాభూమి, ముదిగుబ్బ**



శ్రీ సత్యసాయి జిల్లా తనకల్లు మండలం మండ్లిపల్లి వద్ద శుక్రవారం బొలెరో లారీ ఢీకొన్న సంఘటన లో ముది గుబ్బ మండలవాసి మృతి చెందాడు. మండలంలోని దొరిగళ్ళకు చెందిన ప్రతాప్ (28) అదే గ్రామానికి చెందిన రైతు ప్రసాద్ కు చెందిన టమోటాలను విక్రయించేందుకు మదనపల్లి వద్ద వడ్డీపల్లి మార్కెట్ కు తన బొలెరోలో తీసుకెళ్లాడు. తిరుగు ప్రయాణంలో మండ్లీపల్లి వద్ద లారీని ఢీకొంది. ఈ ఘటనలో ప్రతాప్ అక్కడకక్కడే మృతి చెందాడు. కాగా స్థానిక వందేమాతరం అంబులెన్స్ సభ్యులు స్పందించి క్షతగాత్రున్ని కదిరికి తరలించి చికిత్స అందించారు. అనంతరం మెరుగైన చికిత్స కొరకు అనంతపురం కు తరలించినట్లు ఎస్సై గోపి చెప్పారు. దీనిపై కేసు నమోదు చేసుకునే దర్యాప్తు సాగిస్తున్నట్లు పేర్కొన్నారు.

## ఉపాధ్యాయుల అపరిస్కృత సమస్యలు పరిష్కారించాలి ఏపీటీఎఫ్ సభ్యులు

**ప్రజా భూమి ధర్మవరం ప్రతినిధి**

ఉపాధ్యాయుల అపరిష్కృత సమస్యలను పరిష్కరించాలని కోరుతూ పట్టణ శాఖ ఆధ్వర్యంలో మండల తహసిల్దార్ కార్యాలయం వద్ద రాష్ట్ర సంఘం పిలుపుమేరకు సెప్టెంబర్ 11. నుండి 17 వరకు నిరసన వారం లో భాగంగా భోజన విరామ సమయం లో నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమం లో రాష్ట్ర కౌన్సిలర్ బి కే ముత్యాలప్ప, ఏపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు సానే రవీందర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వం ఏర్పడి 16 నెలలు కాలం పూర్తి అయినా ఉపాధ్యాయ, ఉద్యోగస్థులు సమస్యలు పరిష్కారం చేయక పోవడం దురదృష్టంకరం అన్నారు.12 వ పి ఆర్ సి వెంటనే ప్రకటించి,ఐ ఆర్ ఇవ్వాలన్నారు. పెండింగ్ లో ఉన్న నాలుగు డి ఏ లను వెంటనే ప్రకటించాలి అని, సిపిఎస్ రద్దు చేసి ఓ పి ఎస్ అమలు చేయాలి అని డిమాండ్ చేశారు. అన్ని రకాల పెండింగ్ బిల్లు చెలించాలి అని,ఈ హెచ్ ఎస్ పరిమితిని 25 లక్షలకు పెంచాలి అని,అసిస్టెంట్ బుక్స్ విధానం రద్దు చేయాలి అన్నారు. ధర్మవరం మండల పట్టణ శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శివానంద, ఈశ్వరయ్య,గోపి, అంజి నాయక్ మాట్లాడుతూ,అన్ని వర్గాలకు న్యాయంచేస్తున్న ఉద్యోగస్తుల సమస్య లు పరిష్కారం చేయక పోవడం అన్యాయం అన్నారు.వెంటనే సమస్య లు పరిష్కారం చేయాలని లేకపోతే దశలవారీగా ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. అనంతరం ధర్మవరం తహసీల్దార్ కు సమస్య తో కూడిన వినతి పత్రం అందించారు.ఈ కార్యక్రమం లో రాష్ట్ర కౌన్సిలర్ శ్రీనివాసులు,జెన్నే నాగప్ప,ఉమాపతి, పెద్దారెడ్డి శ్రీనివాసులు,వాసు శంకర్ నారాయణ, కృష్ణవేణి,కళావతి బషీర్ అహ్మద్, హేమంత్, అమనుల్లా, నాగరాజు,వెంకటేష్, శ్రీనివాస్ రెడ్డి మరియు ఏపీటీఎఫ్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు




## సత్యకుమార్ యాదవ్ అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై టి.ఎం. అశ్వర్థ నారాయణ బృందం బీజేపీలో చేరిక

### ధర్మవరం రాజకీయాల్లో కేతిరెడ్డి బలహీనతలు, బీజేపీ బలాలు స్పష్టమవుతున్నాయ్ -హరీష్ బాబు

**ప్రజా భూమి ధర్మవరం ప్రతినిధి**



ధర్మవరం నియోజకవర్గంలోని 25వ వార్డు పార్థసారథి నగర్%-%2కు చెందిన టి.ఎం.అశ్వర్థ నారాయణ,మేదర కుల నాయకులు, వారి మిత్రబృందం రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ చేస్తున్న ప్రజా సేవలు, అభివృద్ధి కార్యక్రమాలు మరియు భారతీయ జనతా పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితులై శుక్రవారం బీజేపీలో చేరారు.వీరిని మంత్రి సత్య కుమార్ యాదవ్ నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు బీజేపీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ, భారతీయ జనతా పార్టీలోకి అడుగుపెట్టిన టి.ఎం.అశ్వర్థ నారాయణ,మేదర కుల నాయకులు, సహచర బృందం అందరికీ ధర్మవరం శాసనసభ్యుడు, రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తరపున హృదయపూర్వక స్వాగతం తెలియజేస్తున్నానుఅన్నారు.అలాగే మంత్రి సత్యకుమార్ యాదవ్ నేతృత్వంలో జరుగుతున్న అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలను హరీష్ బాబు వివరించారు. ఆయన మాట్లాడుతూ,ధర్మవరం పట్టణంలో జంతు జనన నియంత్రణ కోసం కుక్కల స్టెరిలైజేషన్ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం,ధర్మవరం రామ్‌నగర్‌లో మౌలిక వసతుల అభివృద్ధి కోసం 15వ ఆర్థిక సంఘం నిధులతో ?122.87 లక్షల వ్యయంతో సిసి రోడ్లు,డ్రైన్లు, తాగునీటి పైప్‌లైన్, వాకింగ్ ట్రాక్ నిర్మాణం ప్రారంభించడం,నిరుపేదలకు ఉచిత మోకాళ్ల శస్త్రచికిత్సలు వైదేహి ఆసుపత్రి (బెంగళూరు) లో నిర్వహించడానికి సహకరించడం,ముదిగుబ్బలోని హంద్రీ-నీవా కాలువ ద్వారా 16 చెరువులకు నీరు చేరేలా కార్యక్రమాన్ని ప్రారంభించడం వంటి అనేక సంక్షేమ చర్యలను మంత్రి సత్యకుమార్ యాదవ్ చేపట్టారని వివరించారు.ఇదే సమయంలో ధర్మవరం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామి రెడ్డి తీరును ఆయన తీవ్రంగా విమర్శించారు. ఆయన మాట్లాడుతూదేశానికి ప్రాతినిథ్యం వహించి ఉపరాష్ట్రపతిగా సేవలందించిన వెంకయ్య నాయుడు ని కేతిరెడ్డి ఏకవచనంలో సంబోధించడం బాధాకరమని తెలిపారు. నిజాయితీ, క్రమశిక్షణ, ప్రజాసేవకు అంకితం అయిన సత్యకుమార్ యాదవ్ ని వెంకయ్య నాయుడు పీఏ అంటూ వ్యంగ్యం చేయడం ప్రజలకు అవమానం అని పేర్కొన్నారు.అలాగే కేతిరెడ్డి పాలనలో జరిగిన అనేక అక్రమాలను హరీష్ బాబు బయటపెట్టారు.బీజేపీ కార్యకర్తలపై ప్రెస్ క్లబ్‌లో రౌడీలతో దాడి చేయించి అక్రమంగా లేఅవుట్లలో ఫ్లాట్లు పంచడం,ధర్మవరం చెరువులో రైతుల నీటిని ఆపేసి తన వినోదం కోసం బోటు షికార్లు చేయించడం వంటి ఘోరాలు గుర్తు చేశారు.మేము ప్రజా సేవకులం. ఎక్కడ అన్యాయం జరిగినా,దౌర్జన్యం జరిగినా,ప్రమాదం జరిగినా, ఎటువంటి సమయాల్లోనైనా ప్రజల కోసం నిలబడుతున్నాం. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు చంద్రశేఖర్,రూరల్ అధ్యక్షులు చంద్ర, శ్యామ్ రావు, మైనార్టీ నాయకులు నబి రసూల్, పోతునాగేపల్లి లక్ష్మీనారాయణ, పోతుకుంట రాజు, శారదమ్మ,రాధమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## మానవ సేవ చేయుటలోనే దైవ సేవ బంధం ఉంది

### శ్రీ సత్య సాయి సేవ సమితి కన్వీనర్ నామా ప్రసాద్

**ప్రజా భూమి ధర్మవరం ప్రతినిధి**



మానవ సేవ చేయుటలోనే దైవ సేవ బంధం ఉందని శ్రీ సత్య సాయి సేవా సమితి(గాంధీనగర్) కన్వీనర్ నామా ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా వారు పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో నారాయణ సేవా కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం ఆసుపత్రిలోని 380 మందికి భోజనపు ప్యాకెట్లను,వాటర్ ప్యాకెట్స్ లను, అదేవిధంగా గర్భిణీ స్త్రీలకు ప్రత్యేకంగా స్వీట్లును ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు, సిస్టర్ల చేతుల మీదుగా రోగులకు, వారి సహాయకులకు అందజేశారు. అనంతరం నామా ప్రసాద్ మాట్లాడుతూ,ఈ కార్యక్రమానికి దాతగా కాకి ఉపేంద్రనాథ్, విజయ్ కుమార్ వారు నిర్వహించడం పట్ల ప్రత్యేకంగా కృతజ్ఞతలను తెలియజేశారు. దాతల సహాయ సహకారములతోనే ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ, పుట్టపర్తి బాబా ఆశయాలను అమలుపరుస్తున్నామని తెలిపారు. ఇటువంటి సేవా కార్యక్రమాలకు ఆసక్తి గలవారు ఎవరైనా ఉంటే సెల్ నెంబర్ 9966047044 గాని 9030444065కు గాని సంప్రదించాలని తెలిపారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ తిపేంద్ర నాయక్ మాట్లాడుతూ,శ్రీ సత్య సాయి సేవ సమితి వారు చేస్తున్న ఈ సేవలు ఎంతోమందికి స్ఫూర్తినిస్తాయని తెలిపారు.వీరి భోజన కార్యక్రమం రోగులకు వరంగా మారిందని, తృప్తికరంగా భోజనాన్ని చేసే అవకాశాన్ని కల్పించిన సేవాసమితి వారికి ప్రభుత్వ ఆసుపత్రి తరపున ప్రత్యేక కృతజ్ఞతలను తెలియజేశారు.ఈ కార్యక్రమంలో 27 మంది సేవాదళ్ సభ్యులు పాల్గొన్నారు తెలిపారు.

## వైసీపీ సీనియర్ నేత తోపుదుర్తి భాస్కర్ రెడ్డి ఇక లేరు..!

### - గుండెపోటుతో ఆకస్మిక మరణం

**ప్రజాభూమి, అనంతపురము ప్రతినిధి**




కాంగ్రెస్ పార్టీలో ఉంటూ వైఎస్ రాజశేఖర్ రెడ్డి కుటుంబంతో సన్నిహితంగా మెలిగిన, ప్రస్తుతం వైఎస్ఆర్సిపిలో కొనసాగుతున్న సీనియర్ నేత తోపుదుర్తి భాస్కర్ రెడ్డి శుక్రవారం మధ్యాహ్నం గుండెపోటుతో ఆకస్మికంగా మృతి చెందారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో తోపుదుర్తి భాస్కర్‌రెడ్డి సతీమణి తోపుదుర్తి కవితమ్మ జెడ్పీ చైర్‌పర్సన్‌గా పని చేశారు. కాంగ్రెస్ పార్టీలో సుదీర్ఘ కాలం కొనసాగిన తోపుదుర్తి భాస్కర్‌రెడ్డి వివాద రహితుడిగా పేరు తెచ్చుకున్నారు. వైఎస్ఆర్‌సీపీ ఆవిర్భావం తర్వాత వైఎస్ జగన్ వెంట తోపుదుర్తి భాస్కర్‌రెడ్డి దంపతులు నడిచారు. తోపుదుర్తి భాస్కర్‌రెడ్డితో మాజీ ఎంపీ, వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డికి ఆత్మీయ అనుబంధం ఉంది. భాస్కర్‌రెడ్డి మరణవార్తతో తీవ్ర విషాదంలో అనంత వెంకటరామిరెడ్డి మునిగిపోయారు. సన్నిహితుడుని కోల్పోయిన నేపథ్యంలో అనంత వెంకట్రామిరెడ్డి కన్నీటి మరింతమయ్యారు. ఇటీవల అనంతపురంలో జరిగిన వై విశ్వేశ్వర్ రెడ్డి కుమారుడి వివాహం సందర్భంగా అనంత వెంకటరామిరెడ్డి తో పాటు సీనియర్ జర్నలిస్టులు, ప్రజాభూమి ఎడిటర్, ఆంధ్రభూమి మాజీ బ్యూరో ఇన్చార్జి కేపీ కుమార్, ఆంధ్రభూమి అనంతపురం మాజీ బ్యూరో ఇన్చార్జ్ రామచంద్రారెడ్డి, కదలిక ఎడిటర్, వైయస్ రాజశేఖర్ రెడ్డి సన్నిహితులు ఇమామ్ తదితరులు కలిసి ఫోటో తీయించుకుని ఆత్మీయులతో ఎంతో ప్రేమగా తమ జ్ఞాపకాలను పంచుకున్నారు. తోపుదుర్తి భాస్కర్ రెడ్డి ఆకస్మిక మరణ వార్త జిల్లా నేతలను, వివిధ పార్టీలో ఉన్న సన్నిహితులను, ఆత్మీయులను దిగ్భ్రాంతికి గురి చేసింది. మాజీ సీఎం, వైఎస్ఆర్సిపి అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి తమ సంతాపాన్ని తోపుదుర్తి భాస్కర్ రెడ్డి కుటుంబానికి తెలియజేశారు. పార్టీకి ఆయన చేసిన సేవలు మరోలేనివని, వారి కుటుంబానికి భగవంతుడు ధైర్యాన్ని ప్రసాదించాలని ప్రార్థించారు. మేరకు వైయస్ జగన్ సంతాప ప్రకటన విడుదల చేశారు.

## నేపాల్ నుంచి సురక్షితంగా అనంతపురం చేరుకున్న దంపతులు

### ఈ నెల 4న దైవ దర్శనం కోసం నేపాల్ వెళ్లిన దంపతులు మల్లికార్జున, శశికళ దంపతులు

**ప్రజాభూమి, అనంతపురము**



నేపాల్లో జరిగిన అల్లర్లలో చిక్కుకుపోయిన అనంతపురం జిల్లాకు చెందిన దంపతులు మల్లికార్జున, శశికళ దంపతులు సురక్షితంగా ఇంటికి చేరుకున్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో నేపాల్ లో తెలుగువారి రక్షణ కోసం నిరంతరం పర్యవేక్షించిన మంత్రి నారా లోకేష్ చొరవతో ఈ దంపతులు కూడా సురక్షితంగా స్వగృహానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా శుక్రవారం వారి ఇంటికి వెళ్లి ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, పార్టీ జిల్లా అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్ తదితరులు వారిని పరామర్శించారు. వారికి ఎమ్మెల్యే దగ్గుపాటి మిఠాయిలు తినిపించి యోగక్షేమాలు కనుక్కున్నారు. అనంతరం మంత్రి లోకేష్ చిత్రపటానికి దగ్గుపాటి, బాధితులు ఉమ్మడిగా పాలభిషేకం చేశారు. మంత్రి లోకేష్ కు ఎప్పటికీ రుణపడి ఉంటామని బాధితులు ఆనందభాష్పాలు కార్చారు. విపత్తుల సమయంలో బాధితులకు అండగా ఉండేది **చంద్రబాబు మాత్రమే..: ఎమ్మెల్యే దగ్గుపాటి**

విపత్తుల సమయంలో ప్రజల కండగా ఉండేది చంద్రబాబు మాత్రమే అని ఎమ్మెల్యే దగ్గుపాటి అన్నారు. నలుగురు మంత్రులతో నిరంతరం పర్యవేక్షించారనీ, నేపాల్ నుంచి సురక్షితంగా అందర్నీ తీసుకొచ్చారని, వీరికి రక్షించేందుకు అనంతపురం సభకు మంత్రి లోకేష్ హాజరు కాలేదని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

## యూరియా వాడకంపై రైతులకు అవగాహన

**ప్రజాభూమి, పుట్లూరు**



పుట్లూరు మండలంలోని శనగల గూడూరు మరియు తక్కలపల్లి రైతు సేవాకేంద్రం నందు యూరియా వాడకంపై రైతులకు శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన సహాయ వ్యవసాయ సంచాలకులు, ఎఫ్ సి ఓ, సి. హేమావతి మాట్లాడుతూ రైతులకు యూరియాను వ్యవసాయ శాఖ సూచన మోతాదులో వాడినట్లయితే పెట్టుబడి తగ్గింపుతో పాటు నేల కలుషితం కాకుండా కాపాడుకోవచ్చని తెలిపారు. సాంప్రదాయ యూరియా బదులు నానో యూరియాను వాడినట్లయితే ఖర్చు తక్కువతో పాటు ఎక్కువ రోజులు యూరియా బలం మొక్కలకు ఉంటుందని అర లీటర్ యూరియాతో ఎకరం వరకు వాడుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఆర్. కాత్యాయని, వ్యవసాయ విస్తీర్ణ అధికారి పి.చిన్ననాగిరెడ్డి, గ్రామ వ్యవసాయ అధికారులు రాజ్యలక్ష్మి, సావిత్రి ఎంపీఈఓ మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## దళిత రణభేరి కరపత్రాల విడుదల

**ప్రజాభూమి, హిందూపురం టౌన్**



హిందూపురం నియోజకవర్గం బీఎస్పీ కార్యాలయంలో శుక్రవారం దళిత రణభేరి కర పత్రాలను ఆ పార్టీ నాయకులు విడుదల చేశారు. రాష్ట్రంలో దళితులపై దాడులను నిరసిస్తూ ఈ నెల 24న దళితుల రణభేరి కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాఖ అధ్యక్షులు బందెల గౌతం కుమార్ అధ్యక్షతన దళిత రణభేరి ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఈ సందర్భంగా బిఎస్పీ రాష్ట్ర కార్యదర్శి శ్రీరాములు, బిఎస్పీ జిల్లా అధ్యక్షులు కొల్లకుంట నాగరాజు కరపత్రాలను విడుదల చేసి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. వైసిపి, టిడిపి పార్టీల ప్రభుత్వాలలో దళితులపై ఎన్నో దాడులు, దౌర్జన్యాలు, అన్యాయాలు, అక్రమాలు జరిగినా ఈ ప్రభుత్వాలు దళితుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయే తప్ప దళితుల హక్కులు కూడా మానవ హక్కులు లేనని భావించనందుకు నిరసనగా ఏర్పాటు చేసిన దళితుల రణభేరి కార్యక్రమానికి పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఎస్పి నాయకులు పెన్నయ్య, దాసరి ఈశ్వరయ్య, సుబ్బరాయప్ప, నరసింహప్ప, వెంకటేష్, నారాయణప్ప, రామప్ప, రామాంజనప్ప, ఆదినారాయణ, తిప్పయ్య, మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## పరిగి బస్టాండ్ లో మరుగుదొడ్లు ప్రారంభం

**ప్రజాభూమి, హిందూపురం టౌన్**



హిందూపురం పట్టణంలో పరిగి బస్టాండ్ లో బి.ఓ.టి. కింద కాంట్రాక్టర్ అయూబ్ సొంత నిధులతో నిర్మించిన పే అండ్ యూజ్ టాయిలెట్స్ (మరుగుదొడ్లు)ను శుక్రవారం మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పరిగి బస్టాండ్, మార్కెట్ వినియోగదారులు ఎన్నో పనులు, వ్యాపారాలపైన, ప్రయాణికులు రాకపోకలు సాగిస్తుంటారని తెలిపారు. ఈ మరుగుదొడ్లు ఆయా వర్గాలకు ఎంతో అనుకూలంగా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు సతీష్ కుమార్, రాఘవేంద్ర, ఇర్షాద్ అహమ్మద్, టీడీపీ నాయకులు సుమో సీనా, దుర్గా నవీన్, డైమండ్ బాబా, అన్వర్, కాంట్రాక్టర్లు అయూబ్, తౌసిఫ్, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

## 33 మినీ అంగన్వాడీలకు పదోన్నతులు



**ప్రజాభూమి, ముదిగుబ్బ**

ముదిగుబ్బ మండలంలో 44 మినీ అంగన్వాడీ సెంటర్లు ఉండగా 33 మినీ అంగన్వాడీ వర్కర్లకు ప్రభుత్వం పదోన్నతి కల్పించింది. దీంతో వారి సంఘం శుక్రవారం కూటమి నాయకుడు తుమ్మల మనోహర్ ఆధ్వర్యంలో ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ సంబరాలు నిర్వహించుకున్నారు. గత ప్రభుత్వంలో 42 రోజులు ఆందోళనలు నిర్వహిస్తూ పోరాడినా ఫలితం దక్కలేదని చంద్రబాబు ఇచ్చిన హామీ మేరకు పలు డిమాండ్లను నెరవేర్చారని హర్షం వ్యక్తం చేస్తూ అంగన్వాడీల సంఘం నాయకురాలు రజియా పేర్కొన్నారు. డ్వాక్రా మహిళలకు అంగన్వాడి వర్కర్లకు టిడిపి ఎప్పుడు ప్రత్యేక గౌరవము ఇవ్వడం జరుగుతూ ఉంటుందని ఈ క్రమంలోనే వారి విజ్ఞప్తి మేరకు ప్రభుత్వం పలు కోరికలను నెరవేర్చడం జరిగిందని తుమ్మల మనోహర్ అన్నారు. వీరికి పదోన్నతి తో పాటు రూ. 7 వేలున్న వేతనాన్ని రూ.11.500 కు పెంచుతూ మట్టి ఖర్చులకు రూ.15,000 వచ్చేలా కల్పిస్తూ గ్రాడ్యుటి ఒక లక్ష, వారి సెంటర్లకు ఒక ఆయాను కల్పించేలా ఆదేశాలు ఇవ్వడం ఆనందం అన్నారు. కార్యక్రమంలో టిడిపి మహిళా నాయకురాలు రాధమ్మ, కొలసాని చంద్ర, నారాయణస్వామి ఉన్నారు.

## ఆదివాసి ఎరుకుల సేవా సంఘం సత్యసాయి జిల్లా అధ్యక్షుడిగా సాకే వెంకటేష్ నియామకం



**ప్రజా భూమి ధర్మవరం ప్రతినిధి**

ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ ఎరుకుల సేవా సంఘం శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షునిగా మండల పరిధిలోని మల్కాపురం గ్రామానికి చెందిన సాకే వెంకటేష్ ను ఎన్నుకున్నట్లు గురువారం ఆయన తెలిపారు.రాష్ట్ర అధ్యక్షులు దేవరకొండ శంకర్రావు మరియు రాష్ట్ర కమిటీల ఆదేశాల మేరకు తనను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ, ఆదివాసీల హక్కుల కోసం అలుపెరగని పోరాటం చేస్తానన్నారు. తనపై నమ్మకం ఉంచినందుకు రాష్ట్ర అధ్యక్షులు దేవరకొండ శంకర్రావుకు,రాష్ట్ర అసోసియేషన్ ప్రెసిడెంట్ సాకే ముసలయ్యకు కృతజ్ఞతలు తెలిపారు.

## సిద్ధవటం మండలానికి యూరియా సరఫరా - రైతులు ఆనందం



ప్రజా భూమి ఒంటిమిట్ట

వరి పంట సాగు చేస్తున్న రైతులకు యూరియా అందుబాటులోకి రావడంతో సిద్ధవటం మండలంలో రైతుల ముఖాల్లో చిరునవ్వులు పూశాయి. మండలానికి మొత్తం 19.8 మెట్రిక్ టన్నుల యూరియా మంజూరు చేయడంతో రైతులు ఆనందం వ్యక్తం చేశారు ఈ మేరకు సిద్ధవటం రైతు సేవా కేంద్రానికి 9.9 మెట్రిక్ టన్నులు, టక్కోలి రైతు సేవా కేంద్రానికి 9.9 మెట్రిక్ టన్నులు యూరియా సరఫరా చేయగా, డేగనవారిపల్లి, కాజీపల్లి, కడపాయపల్లె తదితర గ్రామాల రైతులు యూరియాను స్వీకరించారు మండల వ్యవసాయ అధికారి రమేష్ రెడ్డి మాట్లాడుతూ, "వరి పంటకు యూరియా కొరత లేదని, ప్రతి అర్హ రైతుకు భూమి పత్రము, ఆధార్ ఆధారంగా యూరియా అందించబడుతోంది" అని తెలిపారు. మండలంలో ఎక్కడా యూరియా కొరత లేదని స్పష్టం చేశారు ఈ సందర్భంగా కూటమినేత జగన్ మాట్లాడుతూ, "పక్క రాష్ట్రం తెలంగాణలో యూరియా కొరతపై రైతులు ఆందోళన చెందుతుండగా, ఏపీలో సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో రైతులకు సరిపడా యూరియా అందిస్తున్నారని" తెలిపారు స్థానిక ఎస్ఐ మహమ్మద్ రఫీ పర్యవేక్షణలో బందోబస్తు ఏర్పాటు చేసి యూరియా పంపిణీ కార్యక్రమం శాంతియుతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో టిడిపి నేత పాలకొండయ్య, కూటమి నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో శ్రీచక్ర సహిత మహాలక్ష్మి అమ్మవారికి విశేష పూజలు

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల పట్టణంలోని నూతన ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో గల శ్రీ చక్ర సహిత మహాలక్ష్మి ఆలయం లో శుక్రవారం పురస్కరించుకొని అమ్మ వారికి విశేష పూజ కార్యక్రమాలు ఆలయ ప్రధాన అర్చకు ల ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్ర మాల్లో భాగంగా శుక్రవారం పురస్క రించుకొని తెల్లవారు జామున నుండి అమ్మ వారికి పూజారి పంచా మృతాభిషేకం, సహ స్రనామార్చన, లలిత సహస్రనామం, గాయత్రి మంత్రో చ్ఛరణం కుంకుమార్చన తదితర పూజా కార్యక్రమాల అనంతరం అమ్మవారు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు తూగుట్ల రామచంద్రారెడ్డి, తూగుట్ల మధు సూధన్ రెడ్డి లు మాట్లాడుతూ ఎంతో మహిమగల శ్రీ చక్ర సహిత మహాలక్ష్మి అమ్మవారి ఆలయానికి ప్రతి శుక్రవారం పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని తమ మొక్కులు చెల్లించుకోవడం జరుగు తోందన్నారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఏర్పాటుచేసిన తీర్థ ప్రసాదాలను భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలోఆలయనిర్వాహకులు భక్తులు పాల్గొన్నారు.

## నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకేజాబ్ మేళా




ప్రజాభూమి, పులివెందుల

పులివెందుల పట్టణంలోని రింగ్ రోడ్డు సమీపంలో ఉన్న నేషనల్ అకాడమి ఆఫ్ కన్స్ట్రక్షన్ లో శుక్రవారం జాబ్ మేళా కార్యక్రమాన్ని నిర్వహించా రు. ఈ కార్యక్రమంలో ముఖ్య అథిదిగా న్యాక్ అసిస్టెంట్ డైరెక్టర్ యం. రాకేష్ పాల్గొని ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి నెలలో జాబ్ మేళా జిల్లాలోని నియోజక వర్గాలలో నిర్వహిం చడం జరుగుతుందన్నారు. మీ విద్యార్హతలకు అనుగుణంగా ఈ జాబ్ మేళాకు హాజరై మీకు నచ్చిన ఉద్యోగంలో స్థిరపడాలని తెలిపారు. నిరుద్యోగ యువతి యువకులకు ప్రభుత్వం జాబ్ మేళాల ద్వారా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తుందని అందరూ సద్వినియోగం చేసుకోవలని తెలిపారు. 10 కంపెనీలు పాల్గొన్నాయని దాదాపు 500 నియామకాలు ఉన్నాయి కావున, ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ జాబ్ మేళాలో ఆదిత్య బిర్లా గార్మెంట్స్, శ్రీ రామ్ లైఫ్ ఇన్సూరెన్స్, సంయు గ్లాస్, పుష్కల్, యంగ్ ఇండియా, ఏ ఐ ఎల్ డిక్షన్,చానల్ ప్లే , కంపెనీలు పాలుగొన్నాయి. ఈ జాబ్ మేళా కు 226 మంది నిరుద్యోగ యువత పాల్గొనగా 114 మంది సెలెక్ట్ అయ్యారని తెలిపారు.

## మంచినీటి సమస్యను పరిష్కరించిన పోరుమామిళ్ల మేజర్ సర్పంచ్ సుధాకర్

ప్రజా భూమి పోరుమామిళ్ల :

పోరుమామిళ్ల పట్టణంలోని పూల బజార్ లో గత కొద్దిరోజులుగా మంచినీటి సమస్యతో ఇబ్బంది పడుతున్నాం అని ఆవీధి వాసులు పోరుమామిళ్ల మేజర్ సర్పంచ్ యనమల సుధాకర్ దృష్టికి తీసుకురాగా ఆయన వెంటనే స్పందించి మండల గ్రాంట్స్ లో దాదాపు నాలుగు లక్షల రూపాయలు నిధులతో కొత్త బోరు మోటర్ వేయించి మంచినీటి సమస్యను పరిష్కరించినందుకు ప్రజలు సర్పంచ్ సుధాకర్ కి కృతజ్ఞతలు తెలియజేశారు.



## రెడ్ల సమస్యలను పట్టించుకోని ప్రభుత్వం-రెడ్డి కార్పొరేషన్ ఎక్కడ

### రాష్ట్ర అధ్యక్షులు యర్రపురెడ్డి సురేంద్రరెడ్డి



ప్రజాభూమి, పులివెందుల

రెడ్ల సమస్యలను కూటమి ప్రభుత్వం పట్టించుకోలే దని, రాష్ట్రంలో 60 లక్షల పైగా రెడ్లు ఉన్నారని, ఇతర కులాల వారికి కార్పొరేషన్లు ఏర్పాటు చేసి చైర్మన్ లను నియమించడం జరిగిందని, రెడ్డి కార్పొరేషన్ ఎందుకు ఏర్పాటు చేయలేదని ఆర్ సి డి ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు సురేంద్రరెడ్డి అన్నారు. శుక్రవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రెడ్ల కార్పొరేషన్ ఏర్పాటు ప్రభుత్వం చేయకపోవడం,ఇది ప్రభుత్వంలోని వివక్షతకు స్పష్టమైన ఉదాహరణ అన్నారు. రెడ్డి వెల్ఫేర్ కార్పొరేషన్‌కు తక్షణమే ఏర్పాటుచేసి చైర్మన్‌ను నియమించాలి ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్పొరేషన్‌ఏర్పాటు చేసి రెండువేల కోట్ల రూపాయల నిధులను వెంటనే కేటాయించాలి అన్నారు. ఆ నిధుల వల్ల రెడ్డి కమ్యూనిటీకి అనేక లాభాలు కలుగుతాయి అన్నారు. రైతులకు పంటల కు సహాయం, సాగు సదుపాయాలు, పాడి పరిశ్రమ లోన్లు, ఆర్థిక బలోపేతం, విద్యార్థులకు స్కాలర్షిప్లు, ఉన్నత విద్య కోసం సహాయం, విదేశీ విద్యావకాశా లు,చిన్న కుటీర పరిశ్రమలకు రుణాలు, ఉపాధి అవకాశాలు, వ్యాపార ప్రోత్సాహం కలుగుతుంద న్నారు. ఈ నిధులు కేటాయిస్తే రెడ్డి కమ్యూనిటీ ఆర్థిక అభివృద్ధితో పాటు రాష్ట్ర ప్రగతికి కూడా మేలు జరుగుతుంది అన్నారు. సెప్టెంబర్ 20 నుండి 25 వరకు రాష్ట్రవ్యాప్తంగా మండల, డివిజన్, జిల్లా స్థాయిలో ప్రభుత్వ అధికారులకు వినతిపత్రా ల అందజేత కార్యక్రమం ను ఆర్సిడిఎస్ ఆధ్వర్యం లో నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.

## శ్రీ చైతన్య హైస్కూల్లో రాష్ట్రస్థాయి వ్యాసరచన పోటీలు

ప్రజాభూమి, వేంపల్లె



శ్రీ సత్యసాయి సేవా సంస్థల ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి వ్యాసరచన పోటీలు శ్రీ చైతన్య హైస్కూల్ ప్రాంగణంలో విజయవంతంగా నిర్వహించబడ్డాయి. ఈ పోటీల్లో 8వ తరగతి నుండి 10వ తరగతి వరకు విద్యార్థులు పాల్గొన్నారు. మండల స్థాయి, జిల్లా స్థాయి అనంతరం రాష్ట్ర స్థాయిలో విజేతలను ఎంపిక చేసే విధానం అమలులో ఉంది. శుక్రవారం జరిగిన పోటీల్లో "కర్తవ్యమే దైవము" (తెలుగు), (ఇంగ్లీష్) అంశాలపై విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించారు. 90 నిమిషాల పాటు జరిగిన ఈ వ్యాసరచనలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని శ్రీ సత్యసాయి సేవా సంస్థల ప్రతినిధులు కె. సాయినాథ్, గోవర్ధన్ కుమార్, కె. శివకిరణ్, పద్మావతి, ముని కుమారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేకంగా చైతన్య హైస్కూల్ చైర్మన్ బి. చక్రపాణి రెడ్డి పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు. జిల్లా స్థాయిలో విజేతలకు మొదటి, రెండవ, మూడవ బహుమతులు ప్రదానం చేయబడతాయి. రాష్ట్ర స్థాయిలో గెలిచిన విద్యార్థులకు నవంబర్ లో గోల్డ్ మెడల్ మరియు ప్రశంసా పత్రాలు అందజేయబడతాయి.

## రోడ్డుకు ఇరువైపులా కంపచెట్లు తొలగింపు

### కౌన్సిలర్ మూలి మహేష్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన గ్రామ ప్రజలు

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని 32 వ వార్డు బ్రాహ్మణపల్లి గ్రామంలో ప్రధాన రహదారి కి రోడ్డు ఇరువైపులా శుక్రవారం మున్సిపాలిటీ సిబ్బం ది జెసిబి సహాయంతో కంప చెట్లను తొలగింప చేశారు. ఈ కంపచెట్లు తొలగించే కార్యక్రమాన్ని కౌన్సిలర్ మూలి మహేశ్వర్ రెడ్డి దగ్గర ఉండి పనిని చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ బ్రాహ్మణపల్లి వెళ్లే ప్రధాన రహదారిలో రోడ్డుకు ఇరువైపులా కంప చెట్లు ఏపుగా పెరిగి పూర్తిగా దారికి అడ్డంగా ఉండడం వలన వాహనదారులకు, పాదచారులకు పలు ప్రమాదాలకు నిలయంగా మారాయణి, అంతేకాకుండా రాత్రి సమయాలలో విషపురుగులు సంచరిస్తున్నాయని ఈ విషయాల ను మున్సిపల్ కమిషనర్ కు వివరించగా ఆయన తక్షణమే స్పందించి జెసిబి మా గ్రామానికి పంపించ డం జరిగిందన్నారు. దీంతో రహదారికిప్రక్కన ఉన్నటువంటి కంప చెట్లను తొలగించడం జరిగింద న్నారు. ఇందుకు గ్రామస్తులు కౌన్సిలర్ కు, మున్సిపల్ సిబ్బందికి అభినందనలు తెలిపారు.

## నేత్రదానంతో అంధరహిత సమాజం నిర్మిద్దాం

### జిల్లా అంధత్వ నివారణ సంస్థ అధికారిణి డాక్టర్ మాధవిలత

ప్రజాభూమి, పులివెందుల



నేత్రదానం తో అంధ రహిత సమాజం నిర్మిద్దాం అని జిల్లా అంధత్వ నివారణ సంస్థ అధికారిణి డాక్టర్ మాధవిలత పేర్కొన్నారు. 40 వ నేత్రదాన పక్షోత్సవాలు సందర్భంగా పులివెందుల స్నేహిత అమృత హస్తం సేవాసమితి నేత్ర సేకరణ కేంద్రం అధ్యక్షులు రాజు ఆధ్వర్యంలో కడప జిల్లా కేంద్రం లోని జిల్లా అంధత్వ నివారణ సంస్థ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన కార్యక్రమం లో జిల్లా అంధత్వ నివారణ సంస్థ అధికారిణి డాక్టర్ మాధవి లత, స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షు లు రాజు, ఆర్గాన్ డొనేషన్ అన్నమయ్య జిల్లా చైర్మన్ కొత్త సుదర్శన్ ల చేతులమీదుగా కడప, అన్నమయ్య జిల్లాల లో నేత్రదానం చేసిన నేత్రదా త కుటుంబ సభ్యులకు నేత్ర దాత అమర్ రహే జ్ఞాపికలు శుక్రవారంఅందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ మాధవి లత మాట్లాడుతూ మనిషి మరణా నంతరం మట్టిలో కలిసి పోయే నేత్రాలు దానం చేసి అంధత్వం తో బాధ పడుతున్న అంధులకు చూపు ఇచ్చి ఈ ప్రపంచాన్ని చూసే బృహత్కార్యం నేత్రదానం అని, ఈ పుణ్యకార్యాన్ని మనందరం నేత్రదానం చేసేందుకు అవగాహన కలిగి, కల్పించి అంధ రహిత సమాజ నిర్మిద్దాం అని ఆమె పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమం లో నేత్రదానం చేసిన నేత్రదాత కుటుంబ సభ్యులు,హర్ష కుమార్, స్నేహిత అమృత హస్తం సేవాసమితి కోశాధికారి అనీల్,సభ్యులు జయరాం రెడ్డి పాల్గొన్నారు.

## నేపాల్ లోని ఖాట్మండులో చిక్కుకున్న 45 మందిని వెంటనే స్వదేశానికి తీసుకురావాలి మాజీ ప్రభుత్వ సలహాదారుడు నాగార్జున రెడ్డి

ప్రజాభూమి పోరుమామిళ్ల :



నేపాల్ లోని ఖాట్మండులో చిక్కుకున్న 45 మందిని వెంటనే. స్వదేశానికి తీసుకురావాలని మాజీ ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జున్ రెడ్డి కోరారు. నేపాల్లో జరుగుతున్న అల్లలలో మన రాయలసీమ వాసులు 45 మంది టూరిస్టులుగా అక్కడికి చిక్కుకుపోవడం ఖాట్మండులో వాళ్లు క్రిస్టల్ హొటల్లో ఉన్నారు . గత నాలుగు రోజులుగా భయంతో భయకంపితులై ప్రాణాలు అరిచేతుల పట్టుకొని జీవిస్తున్నారు వారిని వెంటనే స్వదేశానికి వచ్చే విధంగా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకొని మన తెలుగువారిని కాపాడవలసిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం పైన కేంద్ర ప్రభుత్వం పైన ఉన్నదని అన్నారు. వారి కుటుంబ సభ్యులు గత నాలుగు రోజుల నుంచి ఆందోళన నకు గురవుతున్నారని కానీ కేంద్ర ప్రభుత్వం కానీ రాష్ట్ర ప్రభుత్వం కానీ ఎటువంటి చర్యలు తీసుకోలేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు అక్కడి ఆందోళనకారులు మన కర్నూల్ వాసులపై దాడులు చేసి లూటీలు చేశారని. వీరున హొటల్ దగ్గరికి కూడా ఆందోళనకారులు వస్తారని భయపడుతున్నారని. పోలీసులు కానీ మిలటరీ కానీ ఎటువంటి రక్షణ కల్పించడం లేదు కావున వారిని సురక్షితంగా ఇండియాకు తీసుకువచ్చే బాధ్యత ప్రభుత్వానిదే అని దానికి తగిన ఏర్పాట్లు భారత ప్రభుత్వం ఏర్పాటు చేయాలని. పోరుమామిళ్ల గ్రామానికి చెందిన సీనియర్ పాత్రికేయులు. పి. గురివి రెడ్డి, వారి శ్రీమతి పద్మావతి ప్రొద్దుటూరు చెందిన ఇద్దరు వ్యక్తులు ఉన్నారని మిగతావారు కర్నూలు . నంద్యాల జిల్లాలకు చెందిన వారిని కావున వారి కుటుంబ సభ్యులకు మనో ధైర్యాన్ని కలిగించే విధంగా వారిని వెంటనే స్వదేశానికి తీసుకువచ్చే విధంగా ప్రయత్నం చేయాలని నాగార్జున్ రెడ్డి కోరారు.

## డిగ్రీ కళాశాల అధ్యాపకునికీ డాక్టరేట్- సహచర అధ్యాపకులు హర్షం

ప్రజాభూమి, వేంపల్లె



స్థానిక వైఎస్ఆర్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాల గ్రంథాలయ అధ్యాపకుడు పి.మాధవరావుకీ గౌరవ డాక్టరేట్ లభించింది. గత మూడు దశాబ్దాల కాలం నుంచి గ్రంథాలయ శాఖలో అధ్యాపకునిగా పనిచేస్తున్న ఆయన శ్రీవెంకటేశ్వర యూనివర్సిటీకీ చెందిన డా.కె సురేంద్రబాబు పర్యవేక్షణలో పరిశోధన ప్రారంభించారు. అలాగే దేశ, రాష్ట్రస్థాయి సమావేశాల్లో అనేక పరిశోధనా పత్రాలు సమర్పించారు. తమ కళాశాలలో పనిచేస్తున్న మాధవరావుకు డాక్టరేట్ లభించడం పట్ల ప్రిన్సిపాల్ నాగేంద్ర, సహచర అధ్యాపకులు హర్షం వ్యక్తంచేశారు.

## మున్సిపాలిటీ పరిధిలో ప్రజలకు నీటి కొరత లేకుండా చేయడమే లక్ష్యం

### వేస్తున్నబోర్ ను పరిశీలించిన వైయస్ మనోహర్ రెడ్డి,మునిసిపల్ ఛైర్మెన్ వరప్రసాద్



ప్రజాభూమి, పులివెందుల

పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలకు తాగునీటి కష్టాలు తీర్చేందుకు 15 వ ఆర్థిక సంఘం నిధులతో స్థానిక నాలుగు రోడ్ల కూడలి సమీపంలో ఉన్న పాత జూనియర్ హైస్కూల్ దగ్గర శుక్రవారం బోర్ వేసే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమా న్ని మునిసిపల్ ఇంచార్జి వైఎస్ మనోహర్ రెడ్డి , చైర్మెన్ వరప్రసాద్, వార్డ్ కౌన్సిలర్ పార్నపల్లి కిషోర్ లు అక్కడికి వెళ్లి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూరానున్న రోజుల్లో మున్సిపాలి టీ పరిధిలో ఎక్కడా కూడా త్రాగునీటి సమస్య లేకుండా చర్యలు తీసుకుంటామని వారు తెలిపా రు. ప్రజల అవసరాల మేరకు 15 వ ఆర్థిక సంఘం నిధులు వినియోగిస్తామని వారు తెలిపారు. ఇంకా అవసరమైతే ఇంకొన్ని ఏరియాలలో కూడా బోర్లు వేస్తామన్నారు.

## నేడు విద్యుత్ సరఫరా లో అంతరాయం

ప్రజాభూమి, పులివెందుల

నేడు పులివెందుల మండలం రూరల్ పరిధిలోని కొన్ని గ్రామాలలో విద్యుత్ సరఫరాలోఅంతరాయం కలగనుందని పులివెందుల రూరల్ ఏఈ రమేష్ ఒక ప్రకటనలో తెలియజేశారు శనివారం ఉదయం 8 గంటల నుండి 12 గంటల వరకు 3/11 కేవీ ఉలి మెళ్ళ సబ్ స్టేషన్ నుండి ఉలిమెళ్ల ఫీడర్, 33/11 కెవి నల్లపురెడ్డిపల్లి సబ్ స్టేషన్ నుండి నాగమ్మ కుంట ఫీడర్ 33/11 కేవీ,కదిరి రోడ్డు సబ్టేషన్ నుండి కనంపల్లి ఫీడర్ 33/11 కేవి, పెద్దరంగాపురం సబ్ స్టేషన్ నుండి ఆర్ తుమ్మల పల్లి ఫీడర్ పరిధిలో చెట్లు కొట్టు కార్యక్రమం వున్నందున ఈ సమయములో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని కావున వినియోగదారులు రైతులు విద్యుత్ అధికారులకు సహకరించాలని ఆయన కోరారు.

## మార్కెట్ యార్డ్ లో త్రాగునీటి వసతుల కోసం పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి 2,000 లీటర్ల ట్యాంక్ విరాళం

ప్రజాభూమి, పులివెందుల




పులివెందుల మార్కెట్ యార్డులో రైతులు,వ్యాపార స్తులు , ప్రజలకు త్రాగునీటి అవసరాలు ఎదుర్కొనే సమస్యను దృష్టిలో పెట్టుకొని, పులివెందుల మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్, సింహాద్రిపురం మాజీ జడ్పీటిసి సభ్యుడు,టీడీపీ సీనియర్ నేత పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి 2,000 లీటర్ల ట్యాంక్ ని విరాళంగా అందజేశారు. ఈ ట్యాంక్ ద్వారా మార్కెట్ యార్డ్ లో పనిచేస్తున్న రైతులు, వ్యాపార స్తులకు త్రాగునీటి సౌకర్యం అందడంతో వారి రోజువారీ కార్యకలాపాలు సౌకర్యవంతంగా కొనసాగుతాయని భావిస్తున్నామన్నారు. పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ, త్రాగునీటి సమస్యను పులివెందుల మార్కెట్ యార్డ్ లో గుర్తించి దీనిని పరిష్కరించేందుకు ఈ సహాయాన్ని అందించినట్లు, భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవలను అందిస్తామ ని ప్రజల సంక్షేమానికి కృషి చేస్తానన్నారు. మార్కెట్ యార్డ్ అధికారులు, రైతులు, వ్యాపారస్తులు ఆయన చేసిన సేవకు హృదయపూర్వక కృతజ్ఞత లు తెలియజేశారు.

## ఒంటిమిట్ట టౌన్ లో పారిశుద్ధ్యంపై ఎంపీడీవో సుజాతమ్మ పర్యవేక్షణ

ప్రజా భూమి ఒంటిమిట్ట:




ఆంధ్ర భద్రాద్రిగా ప్రసిద్ధి చెందిన ఏకశిలా నగరం ఒంటిమిట్టలో పారిశుద్ధ్య పనుల పట్ల అధికారుల చొరవ కొనసాగుతోంది. శుక్రవారం నాడు ఒంటిమిట్ట మండల ఎంపీడీవో జెట్టి సుజాత టౌన్ లోని శానిటైజేషన్ మరియు ఇతర పారిశుద్ధ్య చర్యలపై నేరుగా పర్యవేక్షణ చేశారు ఉదయం 8 గంటల నుండే ఎంపీడీవో సుజాతమ్మ, పంచాయతీ కార్యదర్శి సుధాకర్, గ్రీన్ అంబాసిడర్లతో కలిసి హరిజనవాడ, అరుంధతివాడ, మాడవీధి, దిగ వీధి, దేవాలయ వీధులలో శానిటైజర్ పనులను ప్రారంభించారు. వర్షాల కారణంగా పెరిగిన దోమల సమస్యను ఎదుర్కొనడమే లక్ష్యంగా ఈ శానిటైజేషన్ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆమె తెలిపారు. మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధులు వ్యాప్తి చెందకుండా ఉండేందుకు నివారణ చర్యల్లో భాగంగా ఈ చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు ఈ సందర్భంగా కోదండరామ కాలనీలో మెడికల్ క్యాంప్ నిర్వహించగా, చెంచుగారిపల్లిలో ఓవర్‌హెడ్ వాటర్ ట్యాంక్ శుభ్రపరిచారు. డ్రై డే ఫ్రైడే కార్యక్రమాన్ని కూడా ప్రజల భాగస్వామ్యంతో విజయవంతంగా నిర్వహించారు ఎంపీడీవో సుజాతమ్మ మాట్లాడుతూ, "ప్రతి వారానికీ డ్రై డే పాటిస్తూ ప్రజల్లో అవగాహన పెంచాలి. మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంది" అని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సుధాకర్, గ్రీన్ అంబాసిడర్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. ప్రజల నుండి మంచి స్పందన వచ్చినందున ఇటువంటి కార్యక్రమాలను మరింత విస్తృతంగా చేపట్టాలని అధికారులు భావిస్తున్నారు.

## అక్షరాస్యత అన్నిటికన్నా విలువైంది- ప్రిన్సిపాల్ నాగేంద్ర

ప్రజాభూమి, వేంపల్లె

ప్రపంచ సంపదలన్నింటి కంటే అక్షరాస్యత ఎంతో విలువైందని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.నాగేంద్ర అన్నారు. శుక్రవారం కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో అంతర్జాతీయ అక్షరాస్యత వారోత్సవ ముంగిపు వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ అధికారి డా. ఓబుల్ రెడ్డి మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా డిజిటల్ అక్షరాస్యతతో సంపూర్ణత సాధించేలా ప్రయత్నించాలని విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం వ్యాసరచన, వక్తృత్వ పోటీల్లో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డా. నాగలక్ష్మీదేవి, కిరణ్మయి, డా. రామకృష్ణ, తేజేంద్ర, వినోద్ కుమార్, ప్రసాద్ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.





ప్రజాభూమి

తిరుపతి,చిత్తూరు 8

శనివారం 13, సెప్టెంబర్ 2025


# కోట పంచాయతీ అభివృద్ధి పై నల్లపరెడ్డి వినోద్ కుమార్ రెడ్డి పరుగులు

**● కోట పంచాయతీ పరిధిలో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం ● ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ సహకారంతో కోట పంచాయతీని మరింత అభివృద్ధి చేస్తా : నల్లపరెడ్డి వినోద్ కుమార్ రెడ్డి..**





ప్రజాభూమి ప్రతినిధి – కోట

తిరుపతి జిల్లా కోట మండలం కోట గ్రామ పంచాయతీ పరిధిలోని పలు అభివృద్ధి పనుల వైపు తెలుగుదేశం పార్టీ నాయకులు నల్లపరెడ్డి వినోద్ కుమార్ రెడ్డి పరుగులు తీస్తున్నారు. అభివృద్ధి పనులలో భాగంగా శ్యామసుందరపురం కాలనీలోని అరుంధతి వాడలో త్రాగునీటి సమస్య ఎక్కువగా ఉందని స్థానికులు తమ దృష్టికి తీసుకు వెళ్లడంతో వెంటనే స్పందించిన నల్లపరెడ్డి వినోద్ కుమార్ రెడ్డి శుక్రవారం జెసిబి సహాయంతో 300 మీటర్ల నూతన త్రాగునీటి పైప్ లైన్ వేసేందుకు భూమి పూజ చేసి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా నల్లపరెడ్డి వినోద్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ..కోట గ్రామ పంచాయతీ పరిధిలో శ్యామసుందరపురం, ఎన్.సి.ఆర్ నగర్, దళితవాడలలో ప్రజల సౌకర్యార్థం సైడ్ డ్రైన్లు, త్రాగునీటి పైప్ లైన్లు వంటి అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ సహకారంతో ముందుకు వెళ్ళటం జరుగుతుందని తెలిపారు. గ్రామాలలో ఎటువంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకొస్తే సంబంధిత అధికారులతో మాట్లాడి వెంటనే సమస్య పరిష్కారానికి కృషి చేస్తారని ఈ సందర్భంగా నల్లపరెడ్డి వినోద్ కుమార్ రెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఇండ్ల.వెంకటరమణమ్మ, ఉప సర్పంచ్ గాది.భాస్కర్, పంచాయతీ సిబ్బంది వెంకయ్య, స్థానిక నాయకులు గూడపాకల సుబ్బారావు, ఊటికంటి హనుమంత రెడ్డి, షేక్ ఇస్మాయిల్, స్థానికులు మంద.వెంకటేశ్వర్లు, మా భాష, స్థానిక యువత పాల్గొన్నారు...

# శ్రీవారి సన్నిధిలో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలమ్మ



ప్రజాభూమిప్రతినిధి – తిరుమల

కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ శుక్రవారం ఉదయం తిరుమల శ్రీవెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. స్వామివారి దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేద పండితులు వేదాశీర్వచనం అందించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి ఆమె కుటుంబ సభ్యులకు టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్, అడిషనల్ ఈ ఓ వెంకయ్య చౌదరి శ్రీవారి చిత్రపటం, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి నిర్మాల సీతారామాన్ వెంట సూళ్లూరుపేట ఆర్డీవో కిరణ్మయి తదితర అధికారులు ఉన్నారు.

## రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతకు ఘన సన్మానం - తలపా.దామోదరం రెడ్డి



ప్రజాభూమి ప్రతినిధి – తొట్టంబేడు

మండల కేంద్రంలోని దిగువ సాంబయ్యపాలెం ఫౌండేషన్ స్కూల్లో సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయునిగా పని చేయు కయ్యురు.బాలసుబ్రమణ్యంకి రాష్ట్ర ప్రభుత్వం ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు ఇచ్చిన నేపథ్యంలో శ్రీకాళహస్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తలపా.దామోదరం రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగినది. తలపా.దామోదరం రెడ్డి మాట్లాడుతూ..బాల సుబ్రహ్మణ్యం ఉపాధ్యాయులు గాన కవిగా, రచయితగా, మిమిక్రీ కళాకారులుగా, విద్యార్థులకు చేరువై సరళీకృతమైనటువంటి పద్ధతిలో విద్యను అందించడంలో వారు ఎనలేని కృషి చేస్తున్నారని వారిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు సురేంద్ర రెడ్డి, శ్రీకాళహస్తి పట్టణ యువజన అధ్యక్షులు ఆంటోనీ, బాలాజీ, అరుణ్, మహేష్, చిరంజీవి, అల్లావుద్దీన్, జోసెఫ్ తదితరులు పాల్గొన్నారు...

## కైలాస దామంకు రెండు లక్షల 16 రూపాయలు చెక్కు అందజేసిన విశ్రాంతి ఉద్యోగుల సంఘం

**విశ్రాంతి ఉద్యోగుల సంఘంకు ధన్యవాదాలు తెలిపిన ఎమ్మెల్యే పులివర్తి నాని - కైలాస దామం కమిటీసభ్యులు**



ప్రజాభూమి ప్రతినిధి – చంద్రగిరి

చంద్రగిరి పట్టణంలో నిర్మిస్తున్న కైలాస దామంకు విశ్రాంతి ఉద్యోగుల సంఘంవారు ముందుకు వచ్చి కైలాస దామం నిర్మాణం, అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. కైలాస దామం అభివృద్ధికి ఉడత బత్తిగా 2 లక్షల 16 రూపాయల చెక్కును కమిటీ చైర్మన్ రమేష్ రెడ్డికి అందజేశారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే పులివర్తి నాని విశ్రాంతి ఉద్యోగుల సంఘంకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కైలాస దామం కమిటీ సభ్యులు, విశ్రాంతి ఉద్యోగుల సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు...

## నానో ఎరువుల పై అవగాహన సదస్సు

**వ్యవసాయ అధికారి కే,షణ్ముగం**



ప్రజాభూమి ప్రతినిధి – బుచ్చినాయుడు కండ్రిగ

తిరుపతి జిల్లా బుచ్చినాయుడు కండ్రిగ మండలంలోని కనమనంబెడు గ్రామంలో శుక్రవారం నాడు రైతులకు నానో ఏరియా, నానో డీఏపీ మరియు బయో ఫెర్టిలైజర్స్ వాడకం పై అవగాహన సదస్సు నిర్వహిం చారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ అధికారి కే.షణ్ముగం మాట్లాడుతూ..నానో ఎరువులు తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు అందిస్తాయని నేల సారాన్ని కాపాడటంలో మరియు పర్యావరణానికి మేలు చేయడంలో కీలక పాత్ర పోషిస్తాయని రైతులకు వివరించారు. బయో ఫెర్టిలైజర్స్ వాడకం వల్ల పంటల ఆరోగ్యం మెరుగుపడుతూ ఉత్పత్తి నాణ్యత పెరుగుతుందని తెలిపారు. రైతులు ఈ సదస్సులో ఉత్సాహంగా పాల్గొని నూతన సాంకేతికతలను ఆచరణలో పెట్టాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని రైతులు వ్యవసాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు...

## మండల స్థాయి ఎస్జిఎఫ్ పోటీలలో టైని టాట్స్ విద్యార్థుల ప్రతిభా






ప్రజాభూమిప్రతినిధి – సూళ్లూరుపేటరూరల్

సూళ్లూరుపేట మండలం కోటపోలూరు ప్రభుత్వ పాఠశాలలో ఇటీవల జరిగిన మండల స్థాయి ఎస్జిఎఫ్ క్రీడా పోటీలలో టైని టాట్స్ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరచి అగ్ర స్థానాలు సాధించారు. ఎనిమిది వందల మీటర్ల పరుగు పందెంలో వేగం, సహనం, పట్టుదల ప్రదర్శించి మొదటి స్థానాన్ని కైవసం చేసుకోవడం మాత్రమే కాకుండా బ్యాడ్మింటన్ విభాగంలో కూడా ప్రత్యర్థులను ఓడించి విజేతలుగా నిలిచారు. రెండు విభాగాల్లోనూ టైని టాట్స్ విద్యార్థులు గెలుపొందడం పాఠశాలకు గర్వకారణమైంది. ఈ విజయాల వెనుక విద్యార్థుల కృషి, ఉపాధ్యాయుల శిక్షణ, పాఠశాల నిర్వాహకుల ప్రోత్సాహం ప్రధాన కారణమని అందరూ అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా పాఠశాల కరస్పాండెంట్ ధనుంజయ రెడ్డి, పీఈటీలైన జోహార్, సురేష్ లు క్రీడలలో పిల్లలకు ప్రత్యేక శ్రద్ధ చూపుతూ వారిని శిక్షణ ఇచ్చారు. ఫలితంగా విద్యార్థులు మండల స్థాయిలో మొదటి స్థానాలు సాధించి తమ ప్రతిభను నిరూపించారు. విద్యార్థుల ఈ విజయం పాఠశాల కృషికి నిదర్శనమని ఉపాధ్యాయులు తెలిపారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లల విజయాలపై సంతోషం వ్యక్తం చేస్తూ, క్రీడల ద్వారా పిల్లల శారీరక మరియు మానసిక వికాసం జరుగుతుందని, భవిష్యత్తులో పెద్ద స్థాయిలో పేరు ప్రఖ్యాతులు సంపాదించగలరని విశ్వాసం వ్యక్తం చేశారు.

# బాలికల పట్ల అసభ్య ప్రవర్తన చేస్తే కఠిన చర్యలు తప్పవు

**నాయుడుపేట సీఐ బాబీ**



ప్రజాభూమి ప్రతినిధి – నాయుడుపేట

తిరుపతి జిల్లా నాయుడుపేట టౌన్ సీఐ బాబీ సమాజంలో పెరుగుతున్న అసభ్యకర ప్రవర్తనల పై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. బాలికల పట్ల ఎలాంటి అసభ్య చేష్టలు, వేధింపులు జరిగినా వాటిని ఏ మాత్రం సహించము. అటువంటి వ్యక్తుల పై చట్టపరమైన కఠిన చర్యలు తప్పవు అని గట్టిగా హెచ్చరించారు. సీఐ బాబీ మాట్లాడుతూ..ఆడపిల్లలు ఇంటి గౌరవం, సమాజపు భవిష్యత్తు వాళ్లను రక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత. కానీ ఎవ్వరైనా వారిని అవమానపరచే ప్రయత్నం చేస్తే అది నేరం మాత్రమే కాకుండా సమాజానికి మచ్చ. ఎవరైనా అలా ప్రవర్తిస్తే వారిని వదిలిపెట్టం. న్యాయపరమైన కఠిన శిక్షలు ఎదుర్కోవాల్సిందే అని స్పష్టం చేశారు.

**బాలికలకు సీఐ బాబీ సందేశం**

భయపడకండి. ధైర్యంగా ముందుకు రండి. ఎవరైనా అసభ్యంగా ప్రవర్తిస్తే వెంటనే 100 నంబరుకు కాల్ చేయండి. ప్రతి యువతి సురక్షితంగా, గౌరవంగా జీవించేది మా ప్రధాన లక్ష్యం.

**తల్లిదండ్రులకు విజ్ఞప్తి**

తమ కుమార్తెలకు అవగాహన కల్పించాలి వారిలో ధైర్యం పెంచాలి భయపడకుండా సత్యాన్ని చెప్పగల ధైర్యం ఇవ్వాలని సీఐ కోరారు.

**సమాజానికి పిలుపు**

ఒక ఆడపిల్లను కాపాడటం అంటే సమాజాన్ని కాపాడినట్టే. మనమందరం కలిసే ఈ దుష్ప్రవర్తనలను అరికట్టగలము. యువతులు భయపడకుండా చదువు, ఉద్యోగం, జీవితంలో ముందుకు సాగడానికి సహకరించండి అని బాబీ పిలుపునిచ్చారు. నాయుడుపేటలో బాలికల భద్రతకు పోలీసులు ఇప్పటికే ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్టు ఆయన వెల్లడించారు. పాఠశాలలు, కళాశాలలు, బస్ స్టాండ్లు, మార్కెట్లు వంటి పబ్లిక్ ప్రదేశాల్లో పర్యవేక్షణ కఠినతరం చేసినట్టు తెలిపారు. నాయుడుపేట టౌన్‌లో ఎవరు బాలికలను వేధించడానికి ప్రయత్నించినా వారిని వదిలిపెట్టం. చట్టపరమైన కఠిన శిక్షలు తప్పవు. ఇది ప్రతి ఒక్కరికి స్పష్టమైన హెచ్చరిక అని సీఐ బాబీ గట్టి స్వరంతో చెప్పారు...

## మండల స్థాయిలో పాఠశాలల విద్యార్థులకు క్రీడా పోటీలు

**వ్యాయామఉపాధ్యాయులు పిడి.హరిబాబు**




ప్రజా భూమి ప్రతినిధి – ఓజిలి

తిరుపతి జిల్లా ఓజిలి మండలం మండల స్థాయిలో పాఠశాల అభ్యర్థులకు 69వ పాఠశాల ఆటలు, 14,17 బాల, బాలికలు క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు శుక్రవారం వ్యాయామ ఉపాధ్యాయులు పిడి.హరిబాబు తెలిపారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఓజిలి హైస్కూల్లో ఈ నెల 16, 17వ తేదీ లలో అతలిటిక్స్ మరియు కబడ్డీ, వాలీబాల్, ఖోఖో, బాడ్మింటన్, యోగా, చెస్ ఈ క్రీడా పోటీలు ఓజిలి మండలంలోని అన్నీ ప్రభుత్వ మరియు ప్రయివేట్ పాఠశాల విద్యార్థులకు నిర్వహించడం జరుగుతుందని. పాఠశాల ఆటలలో విభాగాలు చేయాలని మండల విద్యాశాఖ ధికారిణి శైలజా, మండల విద్యాశాఖ అధికారి చంద్రశేఖర్ ఆదేశాల మేరకు నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ క్రీడలు మండల స్థాయిలో టోర్నమెంట్ ఎంపికలు జరుగుతాయి అన్నారు. ఎంపిక కాబడిన విద్యార్థిని విద్యార్థులు డివిజన స్థాయిలో ఆడుతారని ఆయన పేర్కొన్నారు. ఖోఖో, కబడ్డీ, వాలీబాల్, అథ్లెటిక్స్, చెస్, యోగ బ్యాట్మెంటన్ ఈ క్రీడలకు వయో పరిమితి యు–14 ఇయర్స్ 01- 01- 2012 తర్వాత జన్మించి ఉండాలి 6వ తరగతి నుంచి 9వ తరగతి లోపు చదువుతూ ఉండాలని తెలియజేశారు. యు ఎ17 ఇయర్స్ 01–01–2009 తరువాత జన్మించి ఉండాలని తెలియజేశారు. 6వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ మొదటి ఇయర్ లోపు ఉండాలని ఆయన పేర్కొన్నారు. ఈ క్రీడలకు సంబంధించి మండల కోఆర్డినేటర్ ఆబోతుల హరిబాబు వ్యాయామ ఉపాధ్యాయులు.పిడి 9618487664 సంప్రదించవలసినదిగా ఆయన తెలియజేశారు...

## తిరుచానూరు సచివాలయ సిబ్బంది తేజస్వి సేవలు ప్రశంసనీయం



ప్రజాభూమిప్రతినిధి – తిరుపతిరూరల్

తిరుచానూరు గ్రామ సచివాలయంలో డిజిటల్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న జి. తేజస్వి తన కృషితో గ్రామ ప్రజల మన్ననలు పొందుతున్నారు. ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటూ, సమస్యలు విన్న వెంటనే పరిష్కార మార్గాలు చూపడంలో ఆయన ముందుంటారు అని సచివాలయ పరిధిలోని ప్రజలు తెలుపుతున్నారంటే తన పనితనం ఎలా ఉందో తెలుస్తుంది. తన విధులను నిబద్ధతతో నిర్వర్తించడం, వినయంగా మాట్లాడటం, పనులను సమయానికి పూర్తి చేయడం వంటివి తేజస్వికి ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చిపెట్టాయి. ప్రజలతో సాన్నిహిత్యంగా మెలుగుతూ, సచివాలయానికి వచ్చే ప్రతి ఒక్కరికి సరైన మార్గదర్శనం చేయడం వల్ల ఆయనపై ప్రజల్లో విశ్వాసం పెరిగింది. తేజస్వి చూపుతున్న ఈ నిబద్ధత, సేవాభావం వల్ల సచివాలయం పట్ల ప్రజల్లో విశ్వాసం మరింత బలపడిందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

## 14న గూడలి గ్రామంలో ఉచిత వైద్య శిబిరం

**కోట పట్టణంలోని జనతా క్లినిక్ 3వ వార్షికోత్సవం సందర్భంగా ఉచిత వైద్యశిబిరం ఏర్పాటు**

ప్రజాభూమి ప్రతినిధి – కోట


తిరుపతి జిల్లా కోట మండలం గూడలి గ్రామంలోని కోట – నాయుడుపేట రోడ్డు మార్గం ప్రక్కనే ఉన్న శ్రీ అభయాం జనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో 14 తేదీన కోట పట్టణంలోని జనతా క్లినిక్ సౌజన్యంతో ఉదయం 9.30 గం.నుండి 12.30 వరకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించబడుతుందని నిర్వా హకులు పల్లోలు రాజనాల, ఆములూరు నాగార్జునలు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. జనతా క్లినిక్ 3వ వార్షికో త్సవం సందర్భంగా ఈ ఉచిత వైద్యశి బిరం ఏర్పాటు చేసినట్టు వారు చెప్పా రు. ఆదివారం ఉదయం 9.30 గం. నుండి 12.30 వరకు ఉచిత వైద్య శిబిరం జరుగుతుందన్నారు. డాక్టర్ ఉమేర, డాక్టర్ జగదీష్, జనతా క్లినిక్, కోట, డాక్టర్ విక్రమ్ రెడ్డి అపోలో నెల్లూరు హాస్పిటల్, హాజరై స్త్రీ సంబంధిత వ్యాధులు, రక్తహీనత, కీళ్ళ నొప్పులు, మోకాలి నొప్పి, నడుము నొప్పి, బిపి, రక్తహీనత, గ్యాస్ ట్రబుల్, కీళ్లు, ఎముకలు, నరముల సంబంధిత వ్యాధి, మొదలగు అన్ని వ్యాధులకు పరీక్షించబడును. షుగర్, బీపీ, ఈసీజీ పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు ఇవ్వబడును. పూర్తి వివరాలకు 9642414572, 9642414592 నెంబర్లను సంప్రదించాలని సూచించారు. అవకాశాన్ని చుట్టు పక్క గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు...

## వైద్యాధికారిని నిర్లక్ష్యం పట్టణ ప్రజలుకు అందని వైద్యం




ప్రజా భూమి ప్రతినిధి నాయుడుపేట టౌన్

తిరుపతి జిల్లా నాయుడుపేటలోని ప్రాథ మిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేసి ప్రజల కు మంచి వైద్యం అందించాలని ఉద్దేశం తో రాష్ట్ర ప్రభుత్వం ఆధునిక బిల్డింగులు మరియు మంచి సౌకర్యాలు కలిగిన అధునాతమైన పరికరాలను ఏర్పాటు చేశారు. హెల్త్ సెంటర్కు సంబంధించి 6 మంది సిబ్బందిని ఏర్పాటు చేయడం జరిగింది. మెడికల్ ఆఫీసర్, 1, స్టాఫ్ నర్స్ 2 ఫార్మసిస్టు 1 ల్యాబ్ టెక్నీషియన్ 1 స్వీపర్ 1 ఈ హెల్త్ సెంటర్లో ప్రతిరోజు ఎక్కువ సంఖ్యలో అనారోగ్యంతో బాధపడుతున్న వారు వచ్చి గంటలు కొద్దిగా వేచి ఉంటారు హెల్త్ సెంటర్ సంబంధించిన వైద్యాధికారిని సమయానికి రాక అనేకమంది అనారోగ్యంతో వచ్చినవారు వెనుతిరిగి ప్రైవేట్ హాస్పిటల్స్ కు వెళ్తున్నట్లు పట్టణ ప్రజలు ఆవేదన చెందుతున్నారు. వైద్యాధికారిని ఆమె ఎప్పుడు వస్తుందో ఎప్పుడు వెళుతుందో తెలియదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అందులో పని చేస్తున్న సిబ్బంది కూడా వారికి ఇష్టం వచ్చినప్పుడు వస్తారు లేదంటే రారు. కానీ వీరికి అందరికీ ఆబ్సెంట్ అనేది ఉండదు. వారంలో ఒక్కరోజు కూడా సిబ్బంది అంత సమయానికి వచ్చిన రోజులు లేవని ప్రజలు వారి బాధను వ్యక్తపరుస్తున్నారు. ఇకనైనా సంబంధించిన పై అధికారులు స్పందించి ఈ హెల్త్ సెంటర్ పై నిఘా ఉంచాలని పట్టణ ప్రజలు మరియు గ్రామ ప్రజలు వేడుకుంటున్నారు.



## గుండెపోటుతో వెంకట కృష్ణయ్య మృతి



ప్రజాభూమి ప్రతినిధి – వాకాడు

తిరుపతి జిల్లా వాకాడు మండలం నెల్లిపూడి రెడ్డి గారి దిబ్బ గ్రామానికి చెందిన కరవళ్ల వెంకట కృష్ణయ్య గుండెపోటుతో మృతి చెందాడు. వెంకటకృష్ణయ్య అనారోగ్యంతో గురువారం తిరుపతి ఆసుపత్రిలో చికిత్స జరుగుతుండగా గుండెపోటు రావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతి చెందిన వెంకటకృష్ణయ్యకు భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఆ ఇంటికి పెద్ద దిక్కైన వెంకట కృష్ణయ్య రోజు వారి కూలి పనులు చేసుకుని కుటుంబాన్ని పోషించుకునేవాడు. వెంకట కృష్ణయ్య మృతి చెందడంతో ఆ కుటుంబం కన్నీరు మున్నీరయింది. దీన స్థితిలో నుండి కుటుంబ సభ్యులను ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు. ఆ కుటుంబం శోకసముద్రంలో మునిగిపోయింది...

## ఆర్టీసీ బస్సులో బడికి వెళ్లి తిరిగి ఇంటికి రావాలంటే నరకమే

ప్రజాభూమి ప్రతినిధి – నాగలాపురం



నాగలాపురం మండల పరిధిలోని గ్రామాల నుంచి విద్యార్థులు బడికి రావాలన్నా, బడి నుంచి ఇంటికి వెళ్లాలన్న నరకయాతన పడుతున్నారు. ప్రతి రోజు టి.పి.కోట కన్నావరం, సత్యవేడు మండలం ఆంబాక్కం నుంచి కొన్ని వందల మంది పిల్లలు నాగలాపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ఐటిఐ, జూనియర్, డిగ్రీ కళాశాలలకు వచ్చి చదువుకుంటున్నారు. కూటమి ప్రభుత్వం మహిళలకు బస్సులో ఉచిత ప్రయాణం ప్రకటించినప్పటి నుంచి పాఠశాలకు వెళ్లే పిల్లలు ప్రతి రోజు నిలబడి ప్రయాణించాల్సిన పరిస్థితి నెలకొంది. దీంతో విద్యార్థులు గత్యంతర లేక ఆ బస్సులోనే వెళ్ళాల్సిన దుస్తితి నెలకొంది. ముఖ్యంగా టి.పి.కోట–కన్నావరం రోడ్డు పూర్తిగా దెబ్బ తినడం వలన బస్సు ఆ గుంతల్లో కుదుపులకు విధ్యార్థులు అవస్థలు పడుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని విద్యార్థులు కోరుతున్నారు.

# మహిళా సాధికారత పై జాతీయ సదస్సును విజయవంతం చేద్దాం

- జాతీయ సదస్సుకు స్టేట్ నోడల్ అధికారులను కేటాయింపు
- అధికారులు సంప్రదాయ దుస్తులతో విధులకు హాజరు కావాలి
- లైజన్ అధికారులు విధులను పగడ్బందీగా నిర్వర్తించాలి
- 14, 15 తేదీలలో జాతీయ సదస్సు






ప్రజాభూమి ప్రతినిధి – తిరుపతి కలెక్టరేట్: మహిళా సాధికారత పై పార్లమెంటు, శాసనసభ కమిటీల జాతీయ సదస్సును విజయవంతం చేద్దామని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ తెలిపారు. మొట్ట మొదటిసారి తిరుపతి జిల్లాలో 14, 15 తేదీలలో జరగనున్న మహిళా సాధికారతపై పార్లమెంటు మరియు శాసనసభ కమిటీల జాతీయ సదస్సు నిర్వహిస్తున్న నేపథ్యంలో దేశం గర్వించదగ్గ స్థాయిలో కలిసికట్టుగా నిర్వహించేందుకు జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా, జిల్లా రెవెన్యూ అధికారి జి. నరసింహులుతో కలిసి జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫెరెన్స్ హాలు నందు కాన్ఫెరెన్స్ ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ సమీక్ష సమావేశం నిర్వహించి నోడల్ అధికారులకు, లైజన్ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 14,15 వ తేదీలలో తిరుపతి రాహుల్ కన్వెన్షన్ సెంటర్ నందు మహిళా సాధికారతపై పార్లమెంటు మరియు శాసనసభ కమిటీల జాతీయ సదస్సు మన రాష్ట్రం, మన జిల్లా నందు మొట్ట మొదటి సారిగా నిర్వహిస్తున్నామని, దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుండి మహిళా ప్రతినిధులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొననున్నారని, రాహుల్ కన్వెన్షన్ హాల్ నందు సీటింగ్, స్టేజ్, ఏర్పాట్లు క్రమ పద్ధతిగా ఉండేలా లోక్ సభ సెక్రటరీ టీం ద్వారా పగడ్బందీగా నిర్వహించేలా ఆదేశించియున్నారని తెలిపారు. చందిగిరికోట వద్ద అతిథులకు ఆతిథ్యం ఇస్తామని, ఇప్పటికే కొంత మంది అతిథులు వచ్చారని రేపు ఉదయానికి అందరూ రాబోతున్నారని, నోడల్ అధికారులను నియమించడమే కాకుండా ప్రతి రాష్ట్రానికి సూపర్వైసింగ్ నోడల్ అధికారులను నియమించడం జరిగిందన్నారు. అతిథులు వచ్చినప్పటి నుండి తిరిగివెళ్లేంతవరకు విధులు తూచాతప్పకుండా పాటించాలన్నారు. 14 వ తేదీన రాష్ట్రముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రానున్నారని, సంబంధిత శాఖ అధికారులు సమన్వయం చేసుకొని ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. ఈ సదస్సుకు రాష్ట్ర గవర్నర్, లోక్ సభ స్పీకర్, అసెంబ్లీ స్పీకర్, డిప్యూటీ స్పీకర్, రాష్ట్ర మంత్రులు, జిల్లా ఇన్చార్జి మంత్రి వర్యులు, సీనియర్ ఐ ఏ ఎస్ అధికారులు, వివిధ ప్రముఖులు రానున్నారని తెలిపారు. లైజన్ అధికారులు ఎయిర్పోర్ట్ నుండి అతిథులను స్వాగతించి వారు బస ఉండు చోటు వరకు జాగ్రత్తగా చేరుకునేలా అనుసరించాలన్నారు. పోలీసు శాఖ నుండి బందోబస్త్ ఏర్పాట్లు చూసుకోవాలన్నారు. అతిథులకు తిరుమల, తిరుపతి, శ్రీకాళహస్తి దర్శనాలకు ఏర్పాట్లను సంబంధిత అధికారులు చూసుకోవాలన్నారు. రాహుల్ కన్వెన్షన్ హాల్ వద్ద వైద్య అధికారులను ఏర్పాటు చేయాలని, హోటళ్ల వద్ద అంబులెన్స్ లు, వైద్య సిబ్బంది అందుబాటులో ఉండేలా చూడాలని తెలిపారు. విధులు కేటాయించిన సిబ్బంది తప్పనిసరిగా సంప్రదాయ దుస్తులు ధరించి విధులు నిర్వహించాలన్నారు. తిరుపతి జిల్లా యంత్రాంగం సమన్వయంతో కృషి చేసి ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం చేద్దామన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ కాళహస్తి ఆర్డీఓ భానుప్రకాష్ రెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లు, దేవేందర్ రెడ్డి, రోజ్ మాండ్, జిల్లా అధికారులు, నోడల్ అధికారులు, లైజన్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కోట పట్టణంలో ప్రమాదకరంగా కల్వర్టు - మరమ్మత్తులు చేయాలని వినతి





ప్రజాభూమి ప్రతినిధి – కోట

తిరుపతి జిల్లా కోట మండలం కోట పట్టణంలోని కోటమ్మ బైపాస్ రోడ్డు మార్గంలో కాలువ పై నిర్మించిన కల్వర్టు అత్యంత ప్రమాదకరంగా మారింది. ప్రయాణికుల భద్రత గూర్చి ఏమాత్రం ఆలోచించకుండా నిర్మించే సమయంలోనే ఇరు వైపులా రక్షణ గోడలు నిర్మించకుండానే కల్వర్టు పూర్తి చేసి వాడుకలోకి తెచ్చారు. దీంతో నాటి నుండి ప్రమాదాలకు కేరాఫ్ గా నిలిచింది. ఈ మార్గంలో ప్రయాణించేటప్పుడు ఎదురుగా భారీ వాహనాలొస్తే ఇక మూడినట్టే. ఇలా ఏళ్ళు గడిచాయి..కాలక్రమంలో కోట పట్టణంలో ట్రాఫిక్ సమస్య తీవ్రమైనప్పుడు ఈ మార్గం గుండా వాహనాలు మళ్లిస్తుంటారు. మట్టి, ఇసుక, గ్రావెల్ భారీ లోడ్ లతో వెళ్లే టిప్పర్లు, లారీలు, ప్రైవేటు స్కూల్ బస్సులు ఇటు నుండే నిత్యం రాకపోకలు సాగిస్తుంటాయి. ఇటీవల కాలంలో కాలువ నీటి ప్రవాహానికి కల్వర్టు కింద భాగంలోని మట్టి మొత్తం ఒరిగిపోయింది. భారీ లోడ్ వాహనాలు భరించే సామర్థ్యం కోల్పోవడంతో ప్రమాదాలకు కేంద్రబిందువుగా మారింది. కల్వర్టు కింది భాగంలోని మట్టి ఒరిగిన పరిస్థితిని భారీ వాహనాల డ్రైవర్లు గుర్తించే అవకాశం ఏమాత్రం లేకపోవడంతో ఎదురుగా వాహనాలు వచ్చేటపుడు అంచుల వైపు నుండి ప్రయాణం సాగిస్తున్నారు. పెద్ద ప్రమాదం జరిగే లోపే ప్రజా ప్రతినిధులు, అధికారులు స్పందించి కల్వర్టు పునరుద్ధరణకు ప్రతిపాదనలు పంపాల్సిన అవసరం ఉంది...

# బాధితులను ఆదుకోవడమే లక్ష్యంగా పని చేస్తా

**- బాధితులకు రూ.2.56 లక్షలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ**



ప్రజాభూమి ప్రతినిధి – సత్యవేడు ఆర్సి ఇంచార్జి: బాధితులను ఆదుకోవడమే లక్ష్యంగా పని చేస్తానని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం తెలిపారు. శుక్రవారం నారాయణవనంలో బాదితులు పి.పరంధాం కు రూ.62,983లు, ఎస్.భక్తవత్సలం కు రూ.1,00,791లు, డి.కృష్ణయ్య కు రూ.60,712లు, వి.మోహన్ కు రూ.31,500లు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే కోనేటి ఆది మూలం చేతులు మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బాదితులు వివిధ రకాల ఆనారోగ్య సమస్యలతో బాధపడుతూ సాయం కోసం తనను ఆశ్రయించారన్నారు. వెంటనే స్పందించి బాదితుల ఆసుపత్రి ఖర్చులకు సంబందించిన బిల్లులతో సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు చేయాలని దరఖాస్తు చేశామన్నారు. తక్షణం స్పందించి ముఖ్యమంత్రి కార్యాలయం తన సిఫార్సును పరిశీలించి నలుగురు బాధితులకు రూ.2.56 లక్షలు మంజూరు చేసిందని ఎమ్మెల్యే వివరించారు. తాను కోరిన వెంటనే బాధితులను ఆదుకున్న ముఖ్యమంత్రి కార్యాలయానికి, సీఎం శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమల కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాధితులతో పాటు కూటమి పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# తిరుమలలో శ్రీవారి సేవకుల సేవలు అమోఘం

### - కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్



ప్రజాభూమిప్రతినిధి – తిరుమల

తిరుమలలోని వివిధ ప్రాంతాల్లో భక్తులకు శ్రీవారి సేవకులు అందిస్తున్న సేవలు అమోఘమని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ కొనియాడారు. తిరుమలలోని మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్న ప్రసాద కేంద్రంలో శుక్రవారం ఆమె అన్న ప్రసాదం స్వీకరించారు. ముందుగా అన్న ప్రసాద కేంద్రం వద్దకు చేరుకున్న ఆమెకు టీటీడీ బోర్డు సభ్యులు సుచిత్ర ఎల్లా, భాను ప్రకాష్ రెడ్డి, అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి స్వాగతం పలికారు. అనంతరం ఆమె భోజనశాల వద్దకు చేరుకుని శ్రీవారి సేవకులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా భక్తులకు స్వయంగా అన్న ప్రసాదాలను వడ్డించారు. అన్న ప్రసాదం స్వీకరించిన అనంతరం ఆమె టీటీడీ ఫీడ్ బ్యాక్ పుస్తకంలో తన అభిప్రాయాన్ని లిఖితపూర్వకంగా తెలియజేశారు. ఇతర భక్తులతో కలిసి అన్న ప్రసాదం స్వీకరించడం హృదయానికి హత్తుకుందని పేర్కొన్నారు. అనంతరం ఆమె భక్తులతో ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈవోలు రాజేంద్ర, భాస్కర్, వీజీవో సురేంద్ర, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## సెప్టెంబరు 22 నుంచి అక్టోబరు 2వ వరకు తిరుచానూరు పద్మావతి అమ్మవారి నవరాత్రి ఉత్సవాలు



ప్రజాభూమిప్రతినిధి – తిరుపతి

తిరుచానూరులోని శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో సెప్టెంబరు 22 నుంచి అక్టోబరు 2వ తేదీ వరకు నవరాత్రి ఉత్సవాలు జరుగనున్నాయి. ఈ సందర్భంగా ప్రతిరోజూ మధ్యాహ్నం 3 నుండి 4.30 గంటల వరకు ఆలయంలోని శ్రీకృష్ణస్వామి ముఖ మండపంలో శ్రీ పద్మావతి అమ్మవారి ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం వేడుకగా నిర్వహిస్తారు. ఇందులో భాగంగా పాలు, పెరుగు, తేనె, చందనం, కొబ్బరినీళ్లు, ఇతర పండ్ల రసాలతో విశేషంగా అభిషేకం చేస్తారు. అదేవిధంగా సాయంత్రం ఊంజల్‌సేవ నిర్వహిస్తారు. అక్టోబరు 2వ తేదీ విజయదశమినాడు శ్రీపద్మావతి అమ్మవారు రాత్రి 7.45 గంటలకు విశేషమైన గజ వాహనంపై ఊరేగి భక్తులకు దర్శనమిస్తారు.

**ఆర్జిత సేవలు రద్దు :** నవరాత్రి ఉత్సవాల కారణంగా ఈ 10 రోజుల పాటు కల్యాణోత్సవంను రద్దు చేయడమైనది. అదేవిధంగా, సెప్టెంబరు 26న లక్ష్మీపూజ సేవలు రద్దయ్యాయి.

## సత్యవేడు సింగిల్ విండో చైర్మన్‌గా పి.మోహన్

### -ముగ్గురు సభ్యులతో కమిటీ నియామకం



ప్రజాభూమి ప్రతినిధి – సత్యవేడు ఆర్సి ఇంచార్జి: సత్యవేడు వ్యవసాయ పరపతి సంఘం (సింగల్ విండో) చైర్పర్సన్ గ వెంకటరాజుల కండ్రిగ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ పి.మోహన్ నియమితులయ్యారు. సత్యవేడు సింగిల్ విండోకు ముగ్గురు సభ్యులతో కమిటీ ఏర్పాటు చేస్తూ గురువారం రాత్రి ప్రభుత్వం ఉత్తరంలో జారీ చేసింది. ఇందులో భాగంగా చైర్పర్సన్‌గా మోహన్, సభ్యులుగా రేపల్లెవాడ గ్రామానికి చెందిన చక్రపాణి రెడ్డి, రాజగోపాలపురం గ్రామానికి చెందిన సుబ్రహ్మణ్యం రాజు ఉన్నారు. వ్యవసాయ పరపతి సంఘానికి ఎన్నికలు జరిగేంత వరకు ముగ్గురు సభ్యుల కమిటీ కొనసాగుతుందని ఉత్తర్వులో పేర్కొన్నారు. ఈ సందర్భంగా పి.మోహన్ మాట్లాడుతూ ఈ పదవితో మరింత బాధ్యతలు రావడం జరిగినది, కావున రైతులకు ప్రయోజనం చేకూర్చే విధంగా పని చేస్తానన్నారు.

# అంబేద్కర్ నగర్ ట్రాఫిక్ అంతరాయం

- రైల్వే అండర్ బ్రిడ్జి రోడ్లపై చేరిన మురికి
- ప్రజలు త్రివ్ర ఇబందులు పడుతున్నారు
- స్పందించని అధికారులు



ప్రజాభూమి ప్రతినిధి – గూడూరు టౌన్

తిరుపతి జిల్లా గూడూరు నియోజకవర్గం గూడూరు టౌన్ నందు అంబేద్కర్ నగర్ రైల్వే బ్రిడ్జి అండర్ వద్ద డ్రైనేజ్ నీరు రోడ్డు పైకి రావడంతో స్థానికులు వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డు పక్కన మరుగు నీరు నిల్వ ఉండి దుర్వాసన వస్తుండటంతో పాటు ఆరోగ్య సమస్యలకు దారితీస్తోంది. ప్రతి రోజు వందలాది వాహనాలు మరియు ముఖ్యంగా లారీలు ట్రక్కులు ఈ దారులో ప్రయాణిస్తుంటాయి. రహదారి దెబ్బతిన్న కారణంగా వాహనాలు సులభంగా నడవడం లేదు. రెండు చక్రాల వాహనదారులకు ఇది మరింత ప్రమాదకరంగా మారింది. మేము పలుమార్లు అధికారులకు సంప్రదించిన సమస్య పరిష్కారం కాలేదు. వర్షాకాలంలో పరిస్థితి ఇంకా దారుణంగా ఉంటుంది అని గూడూరు టౌన్ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మున్సిపల్ అధికారులు రైల్వే శాఖ తక్షణమే చర్యలు తీసుకొని డ్రైనేజ్ శుభ్రపరిచి రహదారి శుభ్రం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు. లేకపోతే రానున్న వర్షా కాలంలో ట్రాఫిక్ జామ్ నీరు నిల్వ సమస్యలు మరింత పెరిగే అవకాశం ఉందని గూడూరు టౌన్ ప్రజలు అంటున్నారు...

## ఎన్.బి.కె.ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో ముగిసిన ఆర్మీ శిక్షణ



ప్రజాభూమి ప్రతినిధి – కోట

తిరుపతి జిల్లా కోట మండల విద్యానగర్ లోని ఎన్.బి.కె.ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం ప్రారంభమైన ఆర్మీ శిక్షణా తరగతులు ముగిసినట్లు ఆర్మీ అధికారి కాల్నెల్ అరుణ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిక్షణ ద్వారా ఆర్మీలో పని చేస్తున్న జవాన్లకు ఎన్సిసి ఆఫీసర్లుగా పని చేయడానికి అవసరమైన శిక్షణ కల్పించినట్లు తెలిపారు. ఆర్మీలో వివిధ హోదాలలో పని చేస్తున్నటువంటి మరియు వివిధ రాష్ట్రాలకు సంబంధించిన 35 మంది ఆఫీసర్లకు శిక్షణ పూర్తి చేసి వారిని ఎన్సిసి విద్యార్థులకు అత్యుత్తమ శిక్షణ ఇవ్వడానికి ఈ శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాన్ని ఈ కళాశాలలో నిర్వహించడానికి అనుమతి మరియు అన్ని సౌకర్యాలు కల్పించినటువంటి కళాశాల కరస్పాండెంట్ శ్రీ నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ఈ ముగింపు కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ వి.విజయ్ కుమార్ రెడ్డి పాల్గొని ఆర్మీ అధికారులకు ధ్రువ పత్రాలను అందించి అందరినీ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్మీ అధికారి కల్నల్ అరుణ్ కుమార్, కళాశాల డైరెక్టర్ డాక్టర్ వి విజయ్ కుమార్ రెడ్డి, ఎన్సిసి అధికారి గోవిందు మాధవయ్య మరియు ఆర్మీ జవాన్లు పాల్గొన్నారు...

## నాగలాపురం సింగిల్ విండో చైర్మన్గా ఎస్.సుబ్రహ్మణ్యం రాజు



ప్రజాభూమి ప్రతినిధి– నాగలాపురం

నాగలాపురం మండల సింగిల్ విండో చైర్మన్ గా బీర కుప్పం గ్రామానికి చెందిన ఎస్.సుబ్రహ్మ ణ్యం రాజును పార్టీ అధిష్టానం నియమించింది. ఆయన పార్టీ స్థాపించినప్పటి నుంచి పార్టీలో కొనసాగుతూ అనేక ఎన్నికల్లో పార్టీ కార్యకర్తలు నాయకుల గెలుపుకు ఎనలేని కృషి చేశారు. ఆయన జిల్లా టిడిపి కార్య నిర్వాహక కార్యదర్శిగా, నాగలాపురం వైస్ ఎంపీపీ గా, మండల పీహెచ్సీ కమిటీ చైర్మన్గా పని చేశారు. ఆయన సతీమణి నిర్మలా సుబ్రహ్మణ్యం రాజు సర్పంచ్ గా, ఎంపీటీసీగా పదవులు అనుభవించారు. సుబ్రహ్మణ్యం రాజు తో పాటు వెల్లూరు గ్రామానికి చెందిన రాజశేఖర్ యాదవ్, నాగలాపురం గ్రామానికి చెందిన సీనియర్ టిడిపి నాయకుడు సుగ్రీవ రెడ్డిలను సభ్యులుగా నియమిస్తూ ఆదేశాలు జారీ చేశారు. సత్యవేడు నియోజకవర్గ టిడిపి పార్టీ ప్రోగ్రాం కోఆర్డినేటర్ శంకర్ రెడ్డి వీరికి పదవులు రావడానికి కృషి చేసినట్టు తెలిపారు. ఈ సింగిల్ విండో త్రిసభ్య కమిటీ నియామకం పట్ల మండల టిడిపి నాయకులు పలువురు అభినందనలు తెలిపారు.

## కృప వెలనేష్ సెంటర్ ను ప్రారంభించిన మండల పార్టీ అధ్యక్షులు గణపర్తి కిషోర్ నాయుడు

ప్రజా భూమి ప్రతినిధి – చిట్టమూరు

తిరుపతి జిల్లా చిట్టమూరు మండలం కొత్తగుంట సెంటర్ నందు నూతనంగా ఏర్పాటు చేసిన కృప వెలనేష్ సెంటర్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న మండల పార్టీ అధ్యక్షులు గణపర్తి కిషోర్ నాయుడు మరియు ఏఎంసి డైరెక్టర్ మారంరెడ్డి జనార్ధన్ రెడ్డి, తిరుపతి పార్లమెంటరి తెలుగు యువత ఉపాధ్యక్షులు, అరవపాలెం సర్పంచ్ నల్లారెడ్డి రాజేష్ రెడ్డి, టీఎంర్ సంస్థ అధినేత తంబీరెడ్డి మనోహర్ రెడ్డి మరియు చిట్టమూరు సర్పంచ్ మీదురు కోటయ్య మరియు వెలనేష్ సెంటర్ సభ్యులు పాల్గున్నారు...



## పాఠశాల విద్యార్థులకు మట్టి నమూనా సేకరణ మరియు పరీక్షలు ప్రాముఖ్యత పై అవగాహన




ప్రజాభూమి ప్రతినిధి – కోట

తిరుపతి జిల్లా కోట మండలం కోట రెసిడెన్షియల్ పాఠశాల నందు పీఎంఆర్కే వీవై పథకం కింద కోట ఎంజె పిఏపిబిసి డబ్ల్యు రెసిడెన్షియల్ పాఠశాల నందు స్కూల్ సాయిల్ హెల్త్ ప్రోగ్రామ్ క్రింద 8, 9 మరియు ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థులకు మట్టి నమూనాల సేకరణ పై అవగాహన శిక్షణ కార్యక్రమం భూసార పరీక్షా కేంద్రము తిరుపతి చెందిన వ్యవసాయ అధికారి పరమేశ్వరిచే నిర్వహించడం జరిగినది. ఈ శిక్షణ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు మట్టి నమూనాలు తీసే పద్ధతిని సిద్ధాంతపరంగా వివరించి మరియు ప్రయోగాత్మకంగా పాఠశాల విద్యార్థులకు చూపించడం జరిగింది. ఈ కార్యక్రమము నందు, భూసార పరీక్ష కేంద్రం వ్యవసాయ అధికారి సుధా, జిల్లా వనరుల కేంద్ర వ్యవసాయ అధికారి వేణుగోపాల్, పెరియవరం కె.వికె మృత్తికా శాస్త్రవేత్త డాక్టర్ రాజీవన, నెల్లూరు జిల్లా భూ సంరక్షణ సంచాలకులు బిఎస్ చక్రవర్తి, కోట మండల వ్యవసాయ అధికారి సుచేంద్ర ప్రసాద్, వ్యవసాయ గ్రామ వ్యవసాయ విస్తరణ అధికారి డి.సాయి కుమార్, ఏపిబిసి డబ్ల్యు రెసిడెన్షియల్ పాఠశాల సైన్స్ టీచర్ విజయ్ కుమార్, శాంతి, ఏపిబిసి డబ్ల్యు రెసిడెన్షియల్ పాఠశాల ప్రిన్సిపల్ సరిత రోసాలిన్, వీరు పాల్గొని నేల ఆరోగ్యం మరియు ప్రాముఖ్యత గురించి వివరించారు...

## చంద్రగిరి రూరల్ మండల పరిధిలో విద్యుత్ సరఫరాకు అంతరాయం

### - ఈ ఈ ఎం చిన్న రెడ్డప్ప

ప్రజాభూమిప్రతినిధి – చంద్రగిరి

చంద్రగిరి మండల రూరల్ పరిధిలో విద్యుత్ మరమత్తులు నిర్వహణ మెరుగుదలకు చర్యలు తీసుకుంటున్న సందర్భముగా విద్యుత్ సరఫరాలో తలెత్తే సమస్యల పరిష్కారం నిమిత్తం శనివారం చంద్రగిరి పట్టణంలో మినహా మిగిలిన పంచాయతీలలో ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు ఈ ఈ ఎం చిన్న రెడ్డప్ప తెలిపారు. వినియోగదారులు ఈ అసౌకర్యాన్ని గమనించి సహకరించాలని కోరారు.

## దళితవీర్ అవార్డ్ అందుకున్న నత్తం హరిబాబు



ప్రజాభూమిప్రతినిధి – శ్రీకాళహస్తి

శ్రీకాళహస్తి పట్టణానికి చెందిన సీనియర్ పాత్రికేయుడు, దళిత బహుజన ఫ్రంట్ రాయలసీమ కో–ఆర్డినేటర్ నత్తం హరిబాబు శుక్రవారం గుంటూరు లో దళితవీర్ అవార్డ్ అందుకున్నారు. బాబాసాహెబ్ డా .బి.ఆర్. అంబేద్కర్ భావజాలంతో దళిత జాతి జనులకు అండగా, అందుబాటులో వుంటూ మానవ హక్కుల పరిరక్షణకు అంకితభావంతో విశేష కృషి చేస్తునందుకు చుందూరు దళిత పల్లెవీరుడు కొమ్మెర్ల అనిల్ కుమార్ స్ఫూర్తితో "దళితవీర్ అవార్డ్– 2025 ను సెప్టెంబరు 10వ తేదీన గుంటూరులోని బ్రాడిపేట సిపిఎం కార్యాలయంలో నిర్వహించిన "దళిత పల్లెవీరుల మహోత్సవం" లో తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య , దళిత బహుజన ఫ్రంట్ వ్యవస్థాపక అధ్యక్షులు కొరివి వినయ్ కుమార్ మరియు మాజీ మంత్రి డొక్కామాణిక్య వరప్రసాద్ చేతుల మీదుగా అందుకున్నారు. ఈ కార్యక్రమంలో దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి మేళం భాగ్యారావు , గుంటూరు జిల్లా అధ్యక్షుడు భూపతి సునీల్ కుమార్ , డిపిఎఫ్ జాతీయ కార్యదర్శి పి. శంకర్ , కుల వివక్ష వ్యతిరేక పోరాట కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆంద్ర మాల్యాద్రి, వివిధ సంఘాలకు చెందిన పలువురు రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు .

# యాంకర్ హబ్ గా తిరుపతి – మంత్రి దుర్గేష్

- దుబాయ్ తరహాలో టూరిజంను అభివృద్ధి చేస్తున్నాము
- రీజినల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ లో పర్యాటక మంత్రి కందుల దుర్గేష్ వెల్లడి
- జాతీయ, అంతర్జాతీయ పర్యాటకుల గమ్యస్థానంగా తిరుపతిని తీర్చిదిద్దుతాం
- పర్యాటక పెట్టుబడిదారులకు మంత్రి దుర్గేష్ ఆహ్వానం
- గత ప్రభుత్వ హయాంలో పర్యాటక పెట్టుబడులు శూన్యం
- దాదాపు రూ.12,000 కోట్ల పెట్టుబడులు సాధించామని హర్షం
- అటవీ ప్రాంతంలో ఎకో టూరిజం అభివృద్ధికి కృషికి
- డెస్టినేషన్ వెడ్డింగ్లకు శ్రీకారం చుట్టేలా సదుపాయాలు
- దాదాపు 11,645 మంది యువతకు ఉపాధి అవకాశాలు



ప్రజాభూమి ప్రతినిధి – తిరుపతి కలెక్టరేట్: తిరుపతిని యాంకర్ హబ్ గా చేసి జాతీయ, అంతర్జాతీయ పర్యాటకుల గమ్యస్థానంగా తీర్చిదిద్దుతామని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. రాష్ట్రంలో పర్యాటక రంగాన్ని బలోపేతం చేయడం, ప్రైవేట్ పెట్టుబడులు ఆకర్షించడమే లక్ష్యంగా శుక్రవారం తిరుపతిలోని తాజ్ హోటల్ లో పర్యాటక మంత్రి కందుల దుర్గేష్ అధ్యక్షతన రీజనల్ టూరిజం ఇన్వెస్టర్స్ సమ్మిట్ జరిగింది. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ రాష్ట్రంలో జరుగుతున్న పర్యాటక రంగ అభివృద్ధి, పెట్టుబడులు పెట్టేందుకు ఉన్న అవకాశాలు, పర్యాటక రంగానికి పారిశ్రామిక హోదా కల్పన, నూతన పర్యాటక పాలసీ 2024–29, పర్యాటక భూ కేటాయింపుల విధానం తదితర పర్యాటక రంగానికి కూటమి ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహాన్ని, కేంద్ర ప్రభుత్వ సహకారాన్ని, పర్యాటకంగా తిరుపతిలో ఉన్న అవకాశాలను వివరించారు. అదే విధంగా మంత్రి దుర్గేష్ తో పాటు పర్యాటక శాఖ ఉన్నతాధికారులు అజయ్ జైన్, ఆమ్రపాలి కాటలు కొత్త పెట్టుబడుల ప్రతిపాదన, తిరుపతిని కొత్త ఎంఐసీఈ గమ్యస్థానంగా ప్రోత్సహించడం, కారవాన్ టూరిజం, హౌస్ బోట్లు, హోమ్ స్టే, అడ్వెంచర్ టూరిజం, ఎక్స్ పీరియన్స్ సెంటర్స్ తో టూర్ ప్యాకేజీల అనుసంధానం, టూరిజం కొత్త పాలసీపై సమ్మిట్ లో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. అనంతరం మంత్రి కందుల దుర్గేష్ ఇన్వెస్టర్స్ తో, హోమ్ స్టే ఆపరేటర్స్తో ప్రత్యేకంగా చర్చలు జరిపారు. పర్యాటక రంగ ఉన్నతాధికారులు, ఇతర అధికారుల పనితీరును మంత్రి కందుల దుర్గేష్ ప్రశంసించారు. పెట్టుబడిదారులకు సరైన మార్గదర్శకత్వం అందించేందుకు టూరిజం టీమ్ నిత్యం అందుబాటులో ఉంటుందని తెలిపారు. పర్యాటక రంగ అభివృద్ధికి సీఎం చంద్రబాబునా యుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లు తగిన ప్రోత్సాహం అందిస్తున్నట్లు మంత్రి దుర్గేష్ స్పష్టం చేశారు. ఏడాది కాలంలోనే దాదాపు రూ.12,000 కోట్లు పర్యాటక పెట్టుబడులు సాధించామంటే ఇన్వెస్టర్లలో ప్రభుత్వంపై ఉన్న విశ్వాసం స్పష్టమవుతోందని మంత్రి దుర్గేష్ అన్నారు. ఇది సామాన్యమైన విషయం కాదన్నారు. ఈ సందర్భంగా రాయలసీమను సస్యశ్యామలం చేసేందుకు పర్యాటక రంగంలో పెట్టుబడి పెట్టేందుకు పెట్టుబడులతో రండి అని పర్యాటక పెట్టుబడిదారులకు మంత్రి



దుర్గేష్ ఆహ్వానం పలికారు. కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసానిచ్చారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ రాయలసీమ ప్రాంతంలో టెంపుల్ టూరిజంకు ప్రఖ్యాతి గాంచిన తిరుపతి లాంటి పవిత్ర పుణ్యక్షేత్రంలో రీజినల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ నిర్వహించి ప్రసంగించడం సంతోషంగా ఉందన్నారు. ఇప్పటికే విశాఖపట్నం, విజయవాడలో ఈ తరహా రీజినల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ లు నిర్వహించి స్థానికంగా పర్యాటక రంగంలో ఉన్న అవకాశాలను వెల్లడించామన్నారు. తద్వారా ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలను పెట్టుబడులకు ఆహ్వానించామన్నారు. ఇప్పటికే కొన్ని కార్యక్రమాలకు శ్రీకారం చుట్టినట్లు గుర్తుచేశారు. రాయలసీమలో ప్రత్యేకించి తిరుపతిలో టెంపుల్ టూరిజంతో పాటు స్థానికంగా ఉన్న ప్రకృతి సౌందర్య ప్రాంతాలను, వాటర్ ఫాల్స్, టైగర్ రిజర్వ్, పర్యాటకులను ఆకర్షిస్తోన్న వివిధ పర్యాటక ప్రదేశాలను, పురాతన కట్టడాలు, చారిత్రాత్మక కోటలకు విస్తృత ప్రచారం కల్పించి మరింత అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని మంత్రి దుర్గేష్ అన్నారు. అంతేగాక వీటన్నింటిని కలిపి టూరిజం సర్క్యూట్ గా చేయాలన్నదే తమ ఉద్దేశమన్నారు. అందులో భాగంగా కార్యాచరణ ప్రణాళిక రూపొందిస్తామన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో విశాఖపట్టణం, అరకువ్యాలీ, రాజమహేంద్రవరం, అమరావతి, శ్రీశైలం, గండికోట, తిరుపతిలో యాంకర్ హబ్ ఏర్పాటు చేయాలని నిర్ణయించామన్నారు. పీపీపీ విధానంలో చేపట్టే పర్యాటక అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఒకరోజు తిరుపతి దర్శనానికి వచ్చే భక్తుడు యాత్రికుడుగా మారి రెండు మూడు రోజులు ఇక్కడే ఉండి సమీపంలోని ఇతర పర్యాటక ప్రాంతాలను సందర్శించేలా ప్రణాళిక రూపొందించామని మంత్రి దుర్గేష్ పేర్కొన్నారు. అందులో భాగంగా చంద్రగిరి పోర్ట్, శ్రీ వెంకటేశ్వర జువాలాజికల్ పార్క్, తలకోన జలపాతం, ఫ్లెమింగో ఫెస్టివల్ జరిగిన సూళ్లూరుపేట, నేలపట్టులోని పక్షుల విహార కేంద్రాలను కలుపుతూ టూరిజం సర్క్యూట్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. తద్వారా పర్యాటక పురోగతితో పాటు ఉపాధి అవకాశాలను బలోపేతం చేయాలన్నదే తమ లక్ష్యమన్నారు. స్థానిక పర్యాటకులతో పాటు ఇతర ప్రాంత పర్యాటకులను ఆకర్షించే అంశంపై దృష్టిసారించామన్నారు. గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో పర్యాటక రంగం కుంటుపడటంతో ఏపీ నుండి ఇతర ప్రాంతాలకు పర్యాటకులు వెళ్లేవారని, కూటమి ప్రభుత్వంలో ఇతర ప్రాంతాల నుండి పర్యాటకులు రాష్ట్రానికి వచ్చేలా చేస్తున్నామని మంత్రి దుర్గేష్ అన్నారు. ఈ క్రమంలో పర్యాటకుల వసతికి అవసరమైన స్టార్ హోటళ్లు, రిసార్ట్ లు, కాటేజీల నిర్మాణం చేపడుతున్నామన్నారు. తిరుపతిని వ్యూహాత్మక పర్యాటక ప్రదేశంగా ప్రభుత్వం భావిస్తుందన్నారు. తిరుపతి నుండి సమీప ప్రాంతాలను అభివృద్ధి చేసేందుకు పర్యాటక పెట్టుబడిదారులను ఆహ్వానించామన్నారు. అందులో భాగంగా స్టేట్ ఇన్వెస్ట్ మెంట్ ప్రమోషన్ బోర్డు (ఎస్ఐపీబీ) ద్వారా రూ.3482 కోట్ల విలువైన హాస్పిటాలిటీ ప్రాజెక్టులకు కేబినెట్ లో ఆమోదం లభించిందన్నారు. తద్వారా హోటళ్లలో 2698 రూమ్ లు ఏర్పాటుకు అవకాశం ఉందన్నారు. అంతేగాక దాదాపు 11,645 మంది యువతకు ఉపాధి అవకాశాలు లభించనున్నాయన్నారు. ఇప్పటిదాకా రాష్ట్ర పర్యాటక రంగంలో రూ.10,280 కోట్ల పర్యాటక పెట్టుబడులు వచ్చాయన్నారు. తద్వారా 1466 రూమ్ లు ఏర్పాటు కానున్నాయన్నారు. వీటన్నింటిని గ్రౌండింగ్ చేస్తున్నామన్నారు. తిరుపతి సమీపంలో అట్ మోస్ఫియర్, నోవాటెల్, మారియట్, ఒబెరాయ్, లెమన్ ట్రీ, మహేంద్ర తదితర సంస్థలు రిసార్ట్స్, హోటళ్లు నిర్మించేందుకు ఎంఓయూలు చేసుకున్నట్లు మంత్రి దుర్గేష్ తెలిపారు. దుబాయ్ తరహాలో మీటింగ్, ఇన్సెంటివ్స్, కాన్ఫరెన్సెస్, ఎగ్జిబిషన్స్ (మైస్) టూరిజంను అభివృద్ధి చేస్తున్నామన్నారు. తిరుపతిలో డెస్టినేషన్ వెడ్డింగ్ లు సైతం జరిగేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానంతో కలిసి పర్యాటకంగా కొన్ని కార్యక్రమాలు చేపట్టగలిగితే డెస్టినేషన్ వెడ్డింగ్ కు అవసరమైన కళ్యాణ మండపాలు, సదుపాయాలు కల్పించేందుకు అవకాశం ఉంటుందని భావిస్తున్నామన్నారు. సీఎం చంద్రబాబునాయుడు అన్నట్లుగా క్యారవాన్ టూరిజంకు విస్తృత స్పందన వస్తోందని మంత్రి దుర్గేష్ అన్నారు. ఏపీలో క్యారవాన్ టూరిజం ఏర్పాటు చేయనున్నామన్నారు. తద్వారా పర్యాటకులకు వసతి సౌకర్యం కలుగుతుందన్నారు. రాయలసీమలోని శేషాచలం అడవుల్లో అడ్వెంచర్ టూరిజం, వాటర్ స్పోర్ట్స్, ట్రెక్కింగ్ తదితర ప్రక్రియను ప్రవేశపెడితే బాగుంటుందని ఆలోచిస్తున్నామన్నారు. ఎర్రచందనం లభిస్తున్న ఈ ప్రాంతంలో ఎక్స్ పీరియన్స్ సెంటర్ ఏర్పాటుకు ప్రణాళిక చేస్తున్నామన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా తర్వాత అత్యధిక అడవులున్న ప్రాంతంగా పేరుగాంచిన తిరుపతి అటవీ ప్రాంతంలో ఎకో టూరిజం అభివృద్ధి చేస్తామన్నారు. అటవీ శాఖతో ఈ విషయమై సమన్వయం చేసుకుంటామన్నారు. పర్యాటక అభివృద్ధి చేపట్టేందుకు ఇబ్బందులు లేకుండా పర్యాటక, అటవీ, దేవాదాయ, ఇరిగేషన్ శాఖలు సమన్వయం చేసుకునేలా సీఎం చంద్రబాబునాయుడు కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు చేసినట్లు మంత్రి దుర్గేష్ గుర్తుచేశారు. రాష్ట్రంలో 10,000 హోమ్ స్టేలు తీసుకొచ్చేందుకు హోమ్ స్టే పాలసీని తదుపరి కేబినెట్ లో ఆమోదింపజేస్తామన్నారు. పాలసీ మేరకు రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సి ఉంటుందన్నారు. కేబినెట్ లో ఆమోదం పొందిన అనంతరం పోర్టల్ ను రూపొందిస్తామన్నారు. కోనసీమలో మండువా లోగిళ్లలో ఉండేందుకు పర్యాటకులు ఆసక్తి కనబరుస్తున్నారన్నారు. అదే తరహాలో తిరుపతిలో పాతకాలం నాటి ఇళ్లలో, పురాతన కట్టడాలలో హోమ్ స్టేలు ఏర్పాటు చేస్తామన్నారు. విదేశీ పర్యాటకులు హోమ్ స్టే లలో ఉండేందుకు ఎక్కువ ఆసక్తి చూపిస్తారని తెలిపారు. స్పష్టమైన ప్రతిపాదనలతో, ఆలోచనతో పర్యాటక అభివృద్ధి చేపట్టేందుకు ముందుకు వచ్చే ఇన్వెస్టర్లకు ప్రభుత్వం అవసరమైన భూమి, రాయితీలు, ప్రోత్సాహం అందిస్తుందని మంత్రి దుర్గేష్ హామీ ఇచ్చారు. సింగిల్ విండో విధానం ద్వారా అనుమతులు త్వరితగతిన జారీ చేస్తామన్నారు. ఇన్వెస్టర్లపై భారం పడకుండా తక్కువ ఖర్చయ్యేలా చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో హోమ్ స్టే, పర్యాటక పాలసీకి సంబంధించిన మార్గదర్శకాలను ఎండీ ఆమ్రపాలి కాట ఇన్వెస్టర్లకు వివరించారు. స్టాంప్ డ్యూటీ రీయింబర్స్ మెంట్, ల్యాండ్ కన్వర్షన్ చార్జీలు, క్వాలిటీ సర్టిఫికేషన్, పవర్ చార్జీలు, జీఎస్టీ తదితర అంశాలను వివరించారు. ప్రాంతీయ పర్యాటక పెట్టుబడిదారుల సమావేశంలో తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, సూళ్లూరుపేట ఎమ్మెల్యే విజయశ్రీ, టూరిజం స్పెషల్ చీఫ్ సెక్రటరీ అజయ్ జైన్, ఏపీటీడీసీ ఎండీ, ఏపీటీఏ సీఈవో ఆమ్రపాలి కాట,జిల్లా అధికార యంత్రాంగం, నరసింహ యాదవ్, సుగుణమ్మ, డా.పసుపులేటి హరిప్రసాద్, టూర్ ఆపరేటర్స్ అసోయేషన్ అధ్యక్షులు విజయ్ మోహన్, సీఐఐ దామోదర నాయుడు, ఔత్సాహిక ఇన్వెస్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## భూ కబ్జాదారుల నుండి ప్రభుత్వ భూమిని కాపాడండి

- రజకుల దోబీ ఘాట్ కు కేటాయించిన భూమిని కాపాడండి
- ఆక్రమించిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి

ప్రజాభూమి ప్రతినిధి – తిరుపతి:

తిరుపతి రూరల్ మండలం వేదాంతపురం గ్రామపంచాయతీ పరిధిలోని రజకుల దోబీఘాట్ ని భూ కబ్జాదారుల నుండి ప్రభుత్వం కాపాడాలని సిపిఎం డిమాండ్ చేస్తుంది. శుక్రవారం అధికార పార్టీ నాయకులు భుకబ్జాలకు యదేచ్ఛగా పాలపడుతున్నారు. రజకులకు సంబంధించిన దోబీ ఘాటును ఆక్రమించి ఇల్లు నిర్మిస్తున్న చంద్ర ముదిరాజు, మాజీ సర్పంచ్ చిరంజీవి రెడ్డిని తక్షణమే అరెస్టు చేసి రజకులకు కేటాయించిన దోబిగాట్ స్థలాన్ని కాపాడాలని భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు సిపిఎం తిరుపతి రూరల్ కమిటీ, రజక సంఘాల ఐక్యవేదిక నాయకులు డిమాండ్ చేస్తున్నారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు యస్.జయచంద్ర మాట్లాడుతూ తిరుపతి రూరల్ మండలం వేదాంతపురం పంచాయతీలో 214 సర్వే నెంబర్లు 56 సెంట్లు భూమిని రజకులకు 2006 సంవత్సర ప్రభుత్వం కేటాయించింది. గత 30 సంవత్సరాల నుంచి భూమిలోకి రానీకుండా అడ్డుకుంటున్నారు. దీని వలన అక్కడ పేదలైన రజకులు దోబీ ఘాట్ స్థలం దగ్గరికి వెళ్లినప్పుడల్లా వారిపైన అక్కడున్న పెత్తందారులు దాడులు చేయడం జరుగుతున్నది. అది కోర్టులో కూడా రజకులకు కేటాయించిన స్థలంలో బట్టలు ఉతికించడానికి జడ్జిమెంట్ ఇవ్వడం జరిగింది. అయినా అక్కడ ప్రభుత్వం గానీ అధికారులు కానీ ఎలాంటి నిర్మాణం దోబీ ఘాట్ లో చేపట్టలేదు. బీసీ కార్పొరేషన్ నుంచి లక్ష రూపాయలు నిధులు మరియు బోరు సహాయం కొరకు ప్రభుత్వం విడుదల చేసింది. అది కూడా ఖర్చు చేయకపోవడంతో వెనక్కి వెళ్లిపోవడం జరిగింది. అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా ఫలితం లేకుండా పోయింది. అధికారులు చుట్టూ చెప్పులు అరిగేలా తిరుగుతున్న కనీసం కనికరించిన పరిస్థితి లేదు. రూరల్ మండలంలో యదేచ్ఛగా అధికార పార్టీ నాయకులు భూకబ్జాలకు పాల్పడుతున్నారు. దానికి అధికార వర్గం చూసి చూడనట్లు వివరించడం దుర్మార్గం అన్నారు. రజక సంఘాల ఐక్యవేదిక నాయకులు గండికోట చిన్నబాబు మాట్లాడుతూ మాది బీసీల ప్రభుత్వం అని చెప్పుకునే కూటమి ప్రభుత్వం నాయకులు బీసీలకు అన్యాయం చేస్తుంటే చూసి చూడనట్లు వ్యవహరించడం దుర్మార్గం అన్నారు. తిరుపతి రూరల్ సిపిఎం కార్యదర్శి కే.సుమన్ మాట్లాడుతూ ఇప్పటికైనా ప్రభుత్వం జోక్యం చేసుకొని ఆక్రమించి ఇల్లు నిర్మించుకున్న వారిపై క్రిమినల్ కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని, దోబీ ఘాట్ రజకులకు కేటాయించని పక్షంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన ఉధృతం చేస్తామని ప్రభుత్వానికి హెచ్చరిస్తున్నాం. ప్రభుత్వం స్పందించకుండా పోతే దశలవారీగా ఆందోళన కార్యక్రమాలు చేపడతావని ప్రభుత్వానికి హెచ్చరిక చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు జి.శంకర్, మధు కుమార్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.




## యూరియా వాడకం గురించి రైతులలో అవగాహన

ప్రజాభూమి ప్రతినిధి – కోట

తిరుపతి జిల్లా కోట మండలం కోట బీసీ రెసిడెన్షియల్ స్కూల్ నందు విద్యార్థులతో మరియు రైతులతో యూరియా వాడకం గురించి అవగాహన కల్పించారు. రైతు సోదరులు యూరియాను ఎక్కువగా వాడడం వలన నేల యొక్క భౌతిక స్వభావము మరియు చీడ పీడలు ఎక్కువగా ఆశించడం జరుగుతుంది. దీనికి ప్రత్యామ్నాయంగా బయో ఫెర్టిలైజర్స్ నానో యూరియా మరియు నానో డీఏపీలను వాడి రైతులు ఖర్చు తగ్గించుకొని నేల ఆరోగ్యాన్ని కాపాడుకోవడమే కాకుండా మంచి దిగుబడులు సాధించవలసినదిగా రైతులకు మరియు విద్యార్థులకు అవగాహన కల్పించారు...



## రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనలో ఎలాంటి లోపాలకు తావివ్వరాదు

### - సెప్టెంబర్ 14 వ తేదీన తిరుపతి జాతీయ సదస్సు లో పాల్గొననున్న రాష్ట్ర ముఖ్య నారా చంద్రబాబు నాయుడు

ప్రజాభూమి ప్రతినిధి – తిరుపతి కలెక్టరేట్:

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సెప్టెంబర్ 14 వ తేదీన తిరుపతి "మహిళా సాధికారతపై పార్లమెంటు మరియు శాసనసభ కమిటీల జాతీయ సదస్సు" లో పాల్గొననున్న నేపథ్యంలో సీఎం పర్యటనలో చిన్నపాటి లోపాలకు కూడా తావివ్వరాదని తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రంలో (ముందస్తు భద్రత లైజన్) భాగంగా తిరుపతి కల్లెక్టరేట్ జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు, సంబంధిత అధికారులతో సిఎం పర్యటన భద్రత ఏర్పాట్లపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గౌ.రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన ఈ నెల సెప్టెంబర్ 14 న ఉదయం విజయవాడ నుండి హెలికాప్టర్ ద్వారా తిరుపతి తాజ్ హోటల్ సమీపంలోని హెలిప్యాడ్ చేరుకొని శ్రీ కన్వెన్షన్ హాల్ నందుజరుగు ప్రైవేట్ కార్యక్రమానికి హాజరౌతారు అనంతరం తిరుచానూరు బైపాస్ నందు గల రాహుల్ కన్వెన్షన్ హాల్ న జరుగు "మహిళా సాధికారతపై పార్లమెంటు మరియు శాసనసభ కమిటీల జాతీయ సదస్సు" ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొంటారన్నారు. కార్యక్రమ అనంతరం తిరుగుప్రయాణం కానున్నారన్నారు. వైద్య ఆరోగ్య శాఖ వారు స్పెషలిస్ట్ డాక్టర్లు ఏర్పాటు, అధునాతన లైఫ్ సపోర్ట్ అంబులెన్స్, పంచాయతీ శాఖ శానిటేషన్ పనులు, ఫైర్ సేఫ్టీ తదితరాల ఏర్పాటు పై విధులు కేటాయించబడిన అధికారులు ఎలాంటి అలసత్వం లేకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని సూచించారు. సమావేశం అనంతరం ముఖ్యమంత్రి పర్యటించు హెలిప్యాడ్, శ్రీ కన్వెన్షన్ హాల్, రాహుల్ కన్వెన్షన్ హాల్, ప్రదేశాలలో జిల్లా కలెక్టర్, ఎస్పి హర్షవర్ధన్ రాజు నగరపాలక కమీషనర్ శ్రీమతి నారపురెడ్డి మౌర్య సంబంధిత అధికారులతో కలిసి పర్యటించి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఏఎస్పీ రవి మనోహరాచారి, తిరుపతి ఆర్డీవో రామ్మోహన్, జిల్లా వైద్య శాఖాధికారి బాలకృష్ణ నాయక్, ఏపిఎస్పిడిసిఎల్ ఎస్ఈ సురేంద్ర నాయుడు, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి రమణయ్య, ఆర్ అండ్ బి అధికారులు, సంబంధిత జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# శ్రీకాళహస్తి ఆస్పత్రి రోడ్డుపై గుంతల బీభత్సం...

- వర్షం వస్తే నిలువ నీరు  దుర్గంధ వాసనతో ప్రజల నరకయాతన
- కాలేజీ విద్యార్థులు, రోగులు తీవ్ర ఇబ్బందులు
- ఆర్ అండ్ బి అధికారుల నిర్లక్ష్యం





ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్ : శ్రీకాళహస్తి పట్టణం నుంచి గవర్నమెంట్ ఏరియా హాస్పిటల్ వైపు వెళ్లే దారి తెలుగుదేశం పార్టీ ఆఫీస్ సర్కిల్ కూడలిలో రోడ్డు దుస్థితి తీవ్రమైంది. ఎన్నాళ్లుగానో మరమ్మతులు జరగక పోవడంతో రోడ్డు గుంతలతో నిండిపోయింది. వర్షాలు పడితే ఈ గుంతల్లో నీరు చేరి నిలువ నిలువగా నిలిచి పోతుంది.

**దోమలు – దుర్గంధం...**

ఈ నిల్వ నీరు కారణంగా గుంతల్లో దోమలు, పురుగులు పెరుగుతున్నాయి. దాంతో ప్రజలు దుర్గంధ వాసనను తట్టుకోలేకపోతున్నారు. స్థానికులు చెబుతున్నదేమిటంటే, గుంతల కారణంగా పక్కన నడవడం కూడా కష్టమై పోతోందని వాపోతున్నారు.

**వాహనదారులకు ప్రమాదం...**

ఈ మార్గంలో వాహనాల రాకపోకలు ఎక్కువగా ఉండటంతో పరిస్థితి మరింత ప్రమాదకరంగా మారింది. వాహనాలు గుంతల్లో దిగిపోవడంతో డ్రైవర్స్‌కు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ముఖ్యంగా కాలేజీలకు వెళ్ళే విద్యార్థులు ప్రతిరోజూ ఈ మార్గాన ప్రయాణించాల్సి రావడంతో తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు.


**విద్యార్థుల వేదన ఇలా...**

ఆస్పత్రి, కాలేజీలు ఈ రోడ్డే ఆధారపడుతున్నందున విద్యార్థులు, రోగులు, సాధారణ ప్రజలు గుంతల రోడ్డు కారణంగా చిత్తశుద్ధిగా వేదన చెందుతున్నారు. వర్షాకాలంలో పరిస్థితి మరింత దయనీయంగా మారిందని వారు చెబుతున్నారు.

**ఇంకనైనా స్పందించండి సారూ...!**

ఆర్ అండ్ బి అధికారులు నిత్యం ఈ మార్గంలో రాకపోకలు చూసినా స్పందించట్లేదని తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. కనీసం ఇప్పటికైనా అధికారులు మేల్కొని రోడ్డు గుంతలు మరమ్మతులు చేయాలని, ప్రజల ఇబ్బందులను తొలగించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## శ్రీకాళహస్తిలో పెట్రోల్ దొంగలు తస్మాత్ జాగ్రత్త



ప్రజాభూమిప్రతినిధి – శ్రీకాళహస్తిటౌన్

శ్రీకాళహస్తి మున్సిపల్ కార్యాలయం సమీపంలో కార్యాలయం గేటు వద్ద ఉన్నటువంటి పార్కింగ్ స్థలంలో నిత్యం శ్రీకాళహస్తి నుంచి శ్రీ సిటీ కి వెళ్తూ ఉద్యోగస్తులు ద్విచక్ర వాహనములు పార్కింగ్ చేసి ఆయా కంపెనీ బస్సుల్లో వెళ్తారు. శుక్రవారం అక్కడ జరిగిన సంఘటన ఒక 15 సంవత్సరాల కలిగిన ఇద్దరు బాలురు అక్కడ పార్క్ చేసి ఉన్న వాహనాల్లో నుంచి పెట్రోల్ నీ దొంగతనం చేసి తీసుకొని పోతుంటే స్థానికులు చూసి వాళ్ళని పట్టుకోవడానికి ప్రయత్నించారు. అయితే వాళ్ళ అక్కడి నుంచి పారిపోవడంతో వాళ్లు పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఇలా ఉద్యోగరీత బతుకుదెరువు కొరకు కంపెనీలకు వెళ్లే ద్విచక్ర వాహనాల నుండి పెట్రోల్ దొంగతనం చేస్తున్న వారిపై నిఘా ఉంచి పోలీసులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరారు.

## స్కిట్ కళాశాల జేఎన్టీయూలో విలీనం

**-భవన పనులు నాణ్యతతో పూర్తి చేసి, నిర్ణీత సమయంలో తరగతులు ప్రారంభం -ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి**



ప్రజాభూమి – శ్రీకాళహస్తి టౌన్ : శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం అనుబంధ కళాశాలగా కొనసాగిన స్కిట్ కళాశాల శుక్రవారం అధికారికంగా జేఎన్టీయూలో విలీనం అయింది. ఈ సందర్భంగా జేఎన్టీయూ వైస్‌చాన్సలర్ స్వయంగా కళాశాలను పరిశీలించి, తరగతులు ప్రారంభం కావడానికి అవసరమైన ఏర్పాట్లను సమీక్షించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ ఇప్పటికే నిర్మాణంలో ఉన్న భవనాలను సకాలంలో నాణ్యతతో పూర్తి చేసి, నిర్ణీత సమయానికే తరగతులు ప్రారంభం అయ్యేలా చర్యలు తీసుకుంటాం. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తుంది అని తెలిపారు. స్కిట్ కళాశాల జేఎన్టీయూలో విలీనం కావడంతో శ్రీకాళహస్తి ప్రాంతంలో ఉన్న విద్యార్థులకు మెరుగైన విద్యా సౌకర్యాలు, నాణ్యమైన బోధన అందుబాటులోకి రానున్నాయని విద్యార్థులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## డక్కిలి ఉపాధి పనులలో అవినీతి

**- విధులనుండి మేట్ రాజశేఖర్ ను తొలగించిన ఏపీడీ అధికారి**



ప్రజభూమిప్రతినిధి – డక్కిలి

తిరుపతి జిల్లా డక్కిలి మండలం సదరు పంచాయతీ నందు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులలో బోగస్ మాస్టర్లు వేసి లక్షలాది రూపాయలు అవినీతికి పాల్పడుతున్న అంశాలపై డక్కిలి మండల వైఎస్ఆర్సిపి యువ నాయకుడు మాదిరెడ్డి మునిరామ్ రెడ్డి మండిపడ్డారు. గ్రామీణ ఉపాధి హామీ పనులుపై ఒక ఏడాదిలో రెండుసార్లు అవినీతి అక్రమాలు బయట పెట్టడం జరిగిందని పేద ప్రజల కోసం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉపాధి హామీ పనులను బడుగు బలహీన వర్గాలకు ఉపాధి పనులకు వేతనం కల్పించకుండా ఎలక్ట్రానిక్ షాపులు,ఫాన్సీ షాపులు కూరగాయల వ్యాపారవేతలకు నిధులు కట్టబెడుతున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం డక్కిలి పంచాయతీలో ఉపాధి హామీ పనులలో జరిగిన అవినీతి విచారణలో భాగంగా గూడూర్ డివిజనల్ ఉపాధి హామీ అధికారి డక్కిలి వచ్చి విచారణ చేపట్టి,పూర్తి వివరాలు తెలుసుకుని నరసనాయుడు పల్లి గ్రామానికి చెందిన ఎన్,రాజశేఖర్( మేట్) ఈ అవినీతికి పాల్పడ్డాడని, అతడిని విధుల నుండి వెంటనే తొలగించడం జరిగిందని, తదుపరి ఇలాంటి అవినీతిని జరగకుండా ఉన్నతాధికారులు దృష్టికి తీసుకెళ్లి చర్యలు చేపడతామని ఆయన తెలియజేశారు.

## శ్రీకాళహస్తి ఆర్టీసీ డిపో నూతన డీఎం రేవతికి ఘన స్వాగతం

**- తిరుమల డిపోకి బదిలీ అయిన మునిచంద్రకు వీడ్కోలు**




ప్రజాభూమి – శ్రీకాళహస్తి టౌన్ : శ్రీకాళహస్తి ఏపీఎస్ ఆర్టీసీ డిపో డీఎం మునిచంద్ర తిరుమల డిపోకి బదిలీ కావడంతో, మదనపల్లి డిపో నుండి కొత్త డీఎంగా వచ్చిన ఎం.రేవతికి శుక్రవారం ఘన స్వాగతం లభించింది. యూనియన్ నాయకులు, కార్మికులు, గ్యారేజ్ సిబ్బంది సభ్యుల సమక్షంలో రేవతికి ఘన గా సత్కరించారు. ఈ సందర్భంగా యూనియన్ ప్రతినిధులు మాట్లాడుతూ కొత్త డీఎం ఆధ్వర్యంలో డిపో మరింత అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.


# శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాల ప్రత్యేక కథనం 2025

**• అద్భుతాల నిలయం శ్రీవారి ఆలయం • భక్తులను విశేషంగా ఆకట్టుకుంటున్నపురాతన మండపాలు, శిల్పాలు**











ప్రజాభూమిప్రతినిధి – తిరుమల

తిరుమల శేషాచలగిరుల్లో వెలసిన శ్రీవేంకటేశ్వర స్వామివారి ఆలయం క్రీ.పూ.12వ శతాబ్దంలో 2.2 ఎకరాల విస్తీర్ణంలో 415 అడుగుల పొడవు, 263 అడుగుల వెడల్పుతో నిర్మితమైంది. శ్రీవారి ఆలయంలో మొత్తం మూడు ప్రాకారాలున్నాయి. ఆలయం గోడలు వెయ్యేళ్ల క్రితం నాటివిగా శాసనాల ద్వారా తెలుస్తోంది. ఆలయంలో ఆభరణాలు, పవిత్రమైన వస్త్రాలు, తాజా పూలమాలలు, చందనం తదితరాలను భద్రపరుచుకోవడానికి వేర్వేరుగా గదులున్నాయి. వీటితోపాటు లడ్డూ ప్రసాదం తయారీకి పోటు, శ్రీవారి నైవేద్యం తయారీకి ప్రత్యేక వంటగదులున్నాయి. శ్రీవారి ఆలయం అభివృద్ధికి ఎన్నో రాజవంశాలకు చెందిన రాజులు, రాణులు, సేనాధిపతులు, ఇంకెందరో భక్తులు ఇతోధికంగా విరాళాలు అందించి సహకరించారు. అద్భుత నిర్మాణమైన శ్రీవారి ఆలయంలో పలు ఉప ఆలయాలు, మండపాలు కొలువుదీరాయి. తిరుమల శ్రీవారి ఆలయంలోని మండపాలను ఆనాటి చక్రవర్తులు, రాజులు అద్భుతమైన శిల్ప కళా నైపుణ్యంతో నిర్మించారు. ఇందులో మహాద్వారం, కృష్ణరాయమండపం, రంగనాయక మండపం, తిరుమలరాయ మండపం, అద్దాల మండపం –ఆఐనా మహల్, ధ్వజస్తంభ మండపం, కళ్యాణ మండపం తదితరాలు ఉన్నాయి. ఇక్కడ ఉన్న పైకప్పు, స్థంభాలపై కృష్ణస్వామివారు, లక్ష్మీ నరసింహస్వామి, వరాహస్వామి, శ్రీ వేంకటేశ్వరస్వామి తదితర దేవతా మూర్తులు, లక్ష్మీదేవి అమ్మవారి వివిధ రూపాలు, జంతువులు, లతలు, పుష్పాలతో కూడిన శిల్పాలతో నిర్మించారు. ప్రధాన గోపురం లేదా మహాద్వారమును 13వ శతాబ్ధంలో నిర్మించినట్లు ఆలయంలోని శాసనాల ద్వారా తెలుస్తోంది. ఇక్కడే కుడిగోడపై అనంతాళ్వారులు ఉపయోగించిన గునపం వ్రేలాడదీయబడి ఉంటుంది.

**కృష్ణరాయమండపం**

మహాద్వారానికి ఆనుకొని లోపలి వైపు 16 స్థంభాలపై ముసలిపై ఉన్న సింహం, దానిపై కుర్చుని స్వారి చేస్తున్న వీరుల శిల్పాలతో కూడిన ఎత్తైన మండపమే కృష్ణరాయమండపం. ఈ మండపంలో కుడివైపున తిరుమల దేవి, చిన్నాదేవిలతో కూడిన శ్రీకృష్ణదేవరాయల నిలువెత్తు రాగి ప్రతిమలు, ఎడమవైపు చంద్రగిరి రాజైన వెంకటపతి రాయల రాగిప్రతిమ, ఆ పక్కన విజయనగర ప్రభువైన అచ్యుతరాయలు, ఆయన రాణి వరదాజి అమ్మాణ్ణి వీరి నిలువెత్తు నల్లరాతి ప్రతిమలు నమస్కార భంగిమలో ఉన్నాయి.

**రంగనాయక మండపం**

శ్రీవారి ఆలయంలోని రంగనాయకుల మండపాన్ని శ్రీరంగనాథ యాదవ రాయలు క్రీ.శ 1310 –1320 మధ్య కాలంలో నిర్మించారు. ఈ మండమంలో వివిద రకాల శిల్పాలతో సుందరంగా మండప నిర్మాణం జరిగింది. క్రీ.శ 1320 – 1360 మధ్య కాలంలో శ్రీరంగంలోని శ్రీరంగనాథుని ఉత్సవమూర్తులు ఈ మండపంలో భద్రపరిచారు. అందువల్లే దీన్ని రంగనాయక మండపమని పిలుస్తున్నారు.

**తిరుమలరాయ మండపం**

రంగనాయక మండపాన్ని అనుకుని పడమర వైపునకు ఉన్న ఎత్తయిన స్తంభాల మండపమే ఊంజల్‌మండపం లేదా తిరుమలరాయ మండపం అంటారు. ఈ మండపంలోని వేదిక భాగాన్ని క్రీ.శ. 1473లో సాళువ నరసింహరాయలు నిర్మించగా, క్రీ.శ.16వ శతాబ్ధంలో సభాప్రాంగణ మండపాన్ని ఆరవీటి తిరుమలరాయలు నిర్మించాడు. ఇందులోని స్థంభాలపై శ్రీ వైష్ణవ, పశు–పక్షాదుల శిల్పాలు ఉన్నాయి. ఈ మండపంలో రాజా తోడరమల్, అతని తల్లి మాతా మోహనా దేవి, భార్య పిటా బీబీ లోహ విగ్రహలు ఉన్నాయి. బ్రహ్మోత్సవ సమయంలో ధ్వజారోహణం నాడు శ్రీవారు ఈ మండపంలోనికి వేంచేసి పూజలందుకుంటారు.

**అద్దాల మండపం – ఆఐనా మహల్**

కృష్ణరాయ మండపానికి ఉత్తరం దిక్కున ఉన్నదే అద్దాల మండపం లేదా ఆఐనా మహల్ అంటారు. దీనిని 36 స్థంభాలతో అద్భుతంగా నిర్మిచారు. ఇందులో మందిరం, అంతరాళం, గర్భగృహం ఉన్నాయి. ఇక్కడ ప్రతి రోజు స్వామివారికి డోలోత్సవం నిర్వహిస్తారు.

**ధ్వజస్తంభ మండపం**

రెండవ గోపురమైన వెండి వాకిలిని తాకుతూ ధ్వజస్తంభ మండపాన్ని క్రీ.శ 1470లో విజయనగర చక్రవర్తి సాళువ నరసింహరాయులు నిర్మించారు. 10 రాతి స్థంభాలతో నిర్మిచిన మండపంలో బంగారు ధ్వజస్తంభం, బలిపీఠం ఉంటాయి. ఈ స్థంభాలపై వివిద దేవతామూర్తుల శిల్పాలు, ఇంకా సృష్ఠికి సంబంధించిన స్త్రీ, పురుషుల సంబంధాలను తెలిపే అనేక శిల్పాలు పొందుపరిచారు. ప్రతి ఏటా బ్రహ్మోత్సవంలో తొలిరోజు ఈ ధ్వజస్తంభంపై గరుడకేతనం ఎగురవేస్తారు. దీన్నే ధ్వజారోహణం అంటారు. ధ్వజస్తంభానికి తూర్పు దిక్కున అనుకొని ఉన్న ఎతైన పీఠమే బలిపీఠం. శ్రీవారి ఆలయంలో నివేదన అనంతరం అర్చకులు బలిని ఆయా దిక్కుల్లో ఉన్న దేవతలకు మంత్రపూర్వకంగా సమర్పిస్తారు.

**వసంత మండపం**

తిరుమల శ్రీవారి ఆలయానికి మహాప్రదక్షిణ మార్గంలో నైరుతిమూలలో వసంత మండపం ఉంది.

**కళ్యాణ మండపం**

శ్రీవారి గర్భాలయానికి దక్షిణంవైపు క్రీ.శ. 1586లో శ్రీ అవసరం చెన్నప్ప అనే నాయకుడు కల్యాణ మండపాన్ని నిర్మించారు. 80 అడుగుల పొడుగు, 30 అడుగుల వెడల్పుతో 27 స్థంబాలతో నిర్మించారు. ఇందులో మధ్య భాగంలో నాలుగు చిన్న స్తంభాలు ఉన్న గ్రానైట్ వేదిక ఉన్నది. పూర్వకాలంలో ఈ కల్యాణ వేదికపై శ్రీ మలయప్పస్వామి వారికి, శ్రీదేవి భూదేవిలకు కల్యాణోత్సవం నిర్వహించేవారు.

**తిరుమామణి మండపం**

బంగారు వాకిలికి గరుడ సన్నిధికి మధ్యగల ప్రదేశం. సుప్రభాత సేవలో భక్తులు ఇక్కడి నుండే శ్రీవారి సేవలో పాల్గొంటారు.

**స్నవన మండపం**

బంగారువాకిలి దాటి లోపలికి వెళ్లిన వెంటనే ఉండేదే 'స్నపనమండపం'. క్రీ.శ.614లో పల్లవరాణి సామవై ఈ మండపాన్ని నిర్మించి, భోగ శ్రీనివాసమూర్తి వెండి విగ్రహాన్ని సమర్పించింది. ఈ స్నపనమండపాన్నే తిరువిలాన్ కోయిల్ అంటారు. ఆనందనిలయం జీర్ణోద్ధరణ సమయంలో ఈ మండపం నిర్మించబడిందని చెబుతారు.

**రాములవారి మేడ**

స్నపనమండపం దాటగానే కుడివైపు ఎత్తుగా కనిపించేదే "రాములవారిమేడ". తమిళంలో మేడు అంటే ఎత్తయిన ప్రదేశం అని అర్థం. ఇక్కడ రాములవారి పరివారమైన అంగద, హనుమంత, సుగ్రీవుల విగ్రహాలున్నాయి. ప్రస్తుతం ఆనందనిలయంలో ఉన్న శ్రీ సీతారామలక్ష్మణుల విగ్రహాలు ఇక్కడ ఉండేవని, అందువల్లే ఇది రాములవారి మేడ అని పిలువబడుతోంది అని కూడా అంటారు.

**శయనమండపం**

రాములవారి మేడ దాటి లోపల ప్రవేశించిన వెంటనే ఉన్న గదే శయనమండపం. శ్రీవేంకటేశ్వరస్వామివారు వెలసిన గర్భాలయానికి ముందున్న అంతరాళమే శయనమండపం. ప్రతిరోజూ ఏకాంత సేవ ఈ మండపంలో వెండి గొలుసులతో వేలాడదీసిన బంగారు పట్టె మంచంమీద శ్రీ భోగ శ్రీనివాసమూర్తి శయనిస్తారు.

**కుల శేఖరపడి**

శయనమండపానికి, శ్రీవారి గర్భాలయానికి మధ్యన రాతితో నిర్మించిన ద్వారబంధం ఉంది. అదే కులశేఖరపడి. పడి అనగా మెట్టు, గడప అని అర్థం.

**గర్భాలయం**

కులశేఖరపడి అనే బంగారు గడపను దాటితే ఉన్నదే శ్రీవారి గర్భాలయం. శ్రీవేంకటేశ్వర స్వామి వారు స్వయంభువుగా సాలగ్రామ శిలామూర్తిగా ఆవిర్భవించి ఉన్నచోటే గర్భాలయం. దీనినే "ఆనంద నిలయం" అంటారు. ఈ ఆనంద నిలయంపై ఒక బంగారు గోపురం నిర్మించబడింది. దీనినే ఆనందనిలయ విమానం అంటారు.

**శ్రీ వేంకటేశ్వరస్వామి (మూలవిరాట్టు)**

గర్భాలయంలో స్వయంవ్యక్తమూర్తిగా నిలిచివున్న దివ్యమూర్తి శ్రీ వేంకటేశ్వరస్వామి. నిలబబడి వున్నందున ఈ ఆర్చామూర్తిని "స్థానకమూర్తి." అంటారు. అంతేగాక స్థిరంగా ఉన్నందువల్ల "ధ్రువమూర్తి" అని, "ధ్రువబేరం" అని కూడా అంటారు.

# కరాటీ శారీరక ఆరోగ్యానికి స్వీయరక్షణకు అత్యంత అవసరం

**- శ్రీచైతన్య ప్రిన్సిపాల్ జమీల్ బాషా**



ప్రజాభూమిప్రతినిధి – చంద్రగిరి

కరాటి శారీరక, ఆరోగ్యానికి, స్వీయరక్షణకు అత్యంత అవసరమని శ్రీచైతన్య పాఠశాల ప్రిన్సిపాల్ జమీల్ బాషా తెలిపారు. కొరకుప్పంలో లో జరిగిన ఆల్ ఇండియా కరాటి టోర్నమెంట్ లో పాల్గొని వివిధ పథకాలు సాధించిన తమ పాఠశాల విద్యార్థులను ఆయన అభినందించారు. ఆల్ ఇండియా కరాటీ టోర్నమెంట్ లో శ్రీ చైతన్య విద్యార్థులకు పథకాలు పంటపండింది. స్థానిక చంద్రగిరిలో ఉన్న శ్రీ చైతన్య పాఠశాల ఆల్ ఇండియా కరాటే టోర్నమెంట్ లో పాల్గొని వివిధ పతకాలను సాధించారు. పాఠశాలకు చెందిన జ్యోత్స్న (6వ తరగతి) ప్రథమ స్థానం, పుష్కల్ సాయి (4వ తరగతి), శ్రీష్మణ్ రెడ్డి (6వ తరగతి) ద్వితీయ స్థానం, ఎస్ వి జశ్విత (3వ తరగతి), ఇషాంత్ రెడ్డి (6వ తరగతి), చేతనాంజన (6వ తరగతీ) అభిషయ్ (7వ తరగతి) తృతీయ స్థానాలను సాధించి పతకాలను కైవసం చేసుకున్నారు. వీరికి ప్రముఖ సినీ నటుడు రియాజ్ ఖాన్ చేతులమీదుగా మెడల్స్, సర్టిఫికేట్స్, ట్రోఫీని అందించడం జరిగింది. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ప్రిన్స్ పాల్ జమీల్ భాషా, ఎజిఎమ్ సురేష్ విద్యార్థులను అభినందించి కరాటి శారీరక ఆరోగ్యానికి, స్వీయరక్షణకు అత్యంత అవసమని దీనిపట్ల ప్రతిఒక్కరు అవగాహనతో ఉండాలని సూచించారు. ఎజిఎమ్ సురేష్ పతకాలను సాధించిన విద్యార్థులను అభినందిస్తూ ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో డీన్ నారాయణస్వామి, ప్రైమరీ ఇంచార్జ్లు జ్యోతి, మీన, ప్రీ ప్రైమరీ ఇంచార్జ్ రత్న, కరాటి మాస్టర్ బాలాజి, ఉపాధ్యాయబృందం విద్యార్థులు పాల్గొన్నారు. ఆల్ ఇండియా కరాటీ టోర్నమెంట్ లో నారాయణ విద్యార్థులకు పతకాలు: శ్రీనివాసమంగాపురం, కాలూర్ క్రాస్ లోని నారాయణ పాఠశాల కోరకుప్పంలో జరిగిన ఆల్ ఇండియా కరాటీ టోర్నమెంట్లో పాల్గొని వివిధ పతకాలను సాధించారు. పాఠశాలకు చెందిన వి. జీవన్ సాయి, ఎమ్. ఉద్దీప్, ఎస్. కౌశిక్ సాయి, బి. సాయి మిథున్ రెడ్డి, ఎన్.వి.సి ప్రణీత్, సి. మహేష్ వర్మ విజయం సాధించారు. వీరికి ప్రముఖ సినీనటుడు రియాజ్ఖాన్ చేతుల మీదుగా మెడల్స్, సర్టిఫికెట్స్, ట్రోఫీని అందించారు. ఈ సందర్భంగా విజేతలను ప్రిన్స్ పాల్ లాలాధర్, శ్రీనివాసులు, ఎజిఎం శ్రీనివాస్, డిజిఎమ్ కొండలరావు, కరాటీ మాస్టర్ బాలాజి అభినందించారు .



# ప్రజాభూమి

## తూర్పుగోదావరి 8

శనివారం , 13 సెప్టెంబర్, 2025


## తూర్పుగోదావరి జిల్లా హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ గా పదవి చేపట్టనున్న నాతి బుజ్జి



ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం

గండేపల్లి మండల ఎంపీడీవోగా పనిచేసిన తరువాత, ఏలూరు జిల్లా నీటి యాజమాన్య సంస్థ ( డిడబ్ల్యూఎంఏ )లో డిఎల్డిఓగా పదోన్నతి పొందిన నాతి బుజ్జి తిరిగి తూర్పు గోదావరి జిల్లాలో హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ పదవిని స్వీకరించనున్నారు. ఈ నియామకం డిప్యూటేషన్ ఆధారంగా జరగగా, హౌసింగ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎమ్. శివ ప్రసాద్ ఆ మేరకు ఉత్తర్వులు జారీ చెయ్యడం జరిగింది.

## అద్వికక 25 టెక్ ఫెస్ట్ బ్రోచర్ ఆవిష్కరించిన వీసీ



ప్రజా భూమి ప్రతినిధి రాజానగరం

ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ఆధ్వర్యంలో ఇంజనీర్స్ డే ను పురస్కరిం చుకొని సెప్టెంబర్ 15 తేదీన "అద్విక 25" టెక్ ఫెస్ట్ ను నిర్వహిస్తున్నామని వీసీ ఆచార్య ఎస్ ప్రసన్నశ్రీ తెలిపారు. విశ్వవిద్యాలయంలో శుక్రవారం "అద్విక–25" టెక్ ఫెస్ట్ కు సంబంధించిన బ్రోచర్ ను వీసీ ఆవిష్కరించి వివరాలను వెల్లడించారు. యూనివర్సిటి కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ఆధ్వర్యంలో ఇంజనీర్స్ డే రోజు అద్విక–25 నిర్వహిస్తున్నారని అన్నారు. అద్విక 25 టెక్ ఫెస్ట్ కు కన్వీనర్ గా ప్రిన్సిపాల్ డా.పి.వెంకటేశ్వరరావు వ్యవహరిస్తున్నారని అన్నారు. అడ్వైజరీ కమిటీ మెంబర్స్ గా పి.సురేష్ వర్మ, వి.పెర్సిస్, బి.కెజియారాణి, డి.లతా మరియు ఆర్గనైజింగ్ కమిటీ మెంబర్స్ గా డా.జి. కీర్తి మరిట, బి సుధా కిరణ్, డా.డి. శ్రీనివాసరావు, కె. శ్రీ హర్ష రెడ్డి, సిహెచ్ శ్రీ వర్మ మరియు స్టూడెంట్ కోఆర్డినేటర్స్ కార్యక్రమాలను నిర్వహిస్తారని చెప్పారు. దీనిలో భాగంగా శక్రవారం మధ్యాహ్నం యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజ్ విద్యార్థులకు పేపర్ ప్రేజెంటేషన్స్, పోస్టర్ ప్రేజెంటేషన్స్, టెక్ క్విజ్, ప్రాజెక్ట్ ఎక్స్పో, షర్ట్ ఫిల్మ్ మేకింగ్, స్కిల్ హౌస్ వంటి సాంకేతిక పోటీలను నిర్వహించారు. దీనిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అద్విక వేదికపై బహుమతులు ప్రదానం చేయనున్నారు.

## రావులపాలెం ప్రభుత్వ డిగ్రీ కళాశాల మాజీ చైర్మన్ మృతికి సంతాపం తెలిపిన సిబ్బంది



ప్రజాభూమి కొత్తపేట ప్రతినిధి.

రావులపాలెం – ప్రభుత్వ జూనియర్ కళాశాల డిగ్రీ కళాశాల మాజీ అధ్యక్షులు నల్లా విం లిల్లా సూర్యనారాయణ రెడ్డి మృతి చెందిన సందర్భంగా శుక్రవారం ప్రభుత్వ జూనియర్ కళాశాల రావులపాలెం నందు సంతాప సభ నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ కళాశాల అభివృద్ధికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. కళాశాల ప్రస్తుత చైర్మన్ పోతంశెట్టి కనికిరెడ్డి మాట్లాడుతూ ఎంతోమంది విద్యార్థుల ఉన్నత చదువులకు లక్షలాది రూపాయలను ధన సహాయం చేశారని గుర్తుచేశారు. కళాశాల కామర్స్ లెక్చరర్ జీవి రమణ మాట్లాడుతూ ఇలాంటి ఉన్నత వ్యక్తిత్వం కలిగిన వ్యక్తులు కళాశాల అభివృద్ధి కమిటీకి చైర్మన్ గా ఉండటం చాలా గర్వించదగిన విషయం అని కొనియాడారు. కళాశాల లైబ్రరీయన్ టి రాకేష్ మాట్లాడుతూ కళాశాలలో విద్యార్థులకు అవసరమైన సైకిల్ షెడ్డు లాంటి నిర్మాణాలు ఎన్నో చేశారని సందర్భంగా ఆయనను స్మరించుకోన్నారు. అనంతరం ఆయన పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని రెండు నిమిషాలు మౌన పాటించారు. ప్రస్తుత మకమిటీ సభ్యులు , కళాశాల ప్రిన్సిపాల్ ఎస్ వి సూర్యనారాయణ రెడ్డి, కళాశాల సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.


## ఇతర దేశాల నుండి వచ్చే పక్షుల సంరక్షణకు చర్యలు చేపడతాం రాజానగరం నియోజకవర్గ ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ

ప్రజా భూమి ప్రతినిధి రాజానగరం

రాజానగరం నియోజకవర్గం, రాజా నగరం మండలం పుణ్యక్షేత్రం గ్రామంలో సందడి చేసే విదేశీ పక్షులను సంరక్షణకు, వీటిని చూడ్డానికి వచ్చే సందర్శకులకు సదుపాయాలతో పర్యాటక ఆకర్షణ కేంద్రంగా అభివృద్ధి చేస్తామని రాజానగరం శాసనసభ్యుడు బత్తుల బలరామకృష్ణ తెలిపారు. శుక్రవారం పుణ్యక్షేత్రం గ్రామంలో అటవీశాఖ అధికారులు, ఇతర శాఖల అధికారులతో జరిగిన సమీక్షా సమావేశంలో పక్షుల సంరక్షణ కేంద్రం ఏర్పాట్లపై చర్చించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ మాట్లాడుతూ, నాలుగు కోట్ల రూపాయలతో పుణ్యక్షేత్రం పక్షుల సంరక్షణ కేంద్రాన్ని అభివృద్ధి చేస్తామని తెలిపారు. విదేశాల నుంచి వలసవచ్చే పక్షులను స్థానికులు తమ ఇంటి ఆడపడుచుల్లా ప్రేమగా చూసుకుంటున్నారని అన్నారు. దాదాపు 125 సంవత్సరాలుగా ఈ పక్షులు పుణ్యక్షేత్రం గ్రామానికి వస్తున్నాయని, గ్రామంలోని పెద్ద చెట్లపై గూళ్ళు కట్టి సుమారు ఆరు నెలలపాటు ఇక్కడే నివసిస్తూ గ్రామస్తులకు ఆహ్లాదాన్ని పంచుతాయని వివరించారు. పుణ్యక్షేత్రం ఊర చెరువును అభివృద్ధి చేసి, సందర్శకుల కోసం వాచ్ టవర్లు, చిల్డ్రన్ ప్లే జోన్లు, పక్షుల ఆవాసాల కోసం ప్రత్యేక నిర్మాణాలు, ఇతర సదుపాయాలు ఏర్పాటు చేసి ఈ ప్రాంతాన్ని ఎకో టూరిజం కేంద్రంగా తీర్చిదిద్దుతామని ఆయన తెలిపారు. ఈ పక్షుల సంరక్షణ కేంద్రం కేవలం టూరిస్ట్లకే కాకుండా విద్యార్థులు, పరిశోధకులు, పక్షి ప్రేమికులకు కూడా ఉపయోగపడే విధంగా అభివృద్ధి చేస్తామని స్పష్టం చేశారు. ఈ సమీక్షా సమావేశంలో రాజమండ్రి జిల్లా అటవీ అధికారి వి. ప్రభాకరరావు, రాజమండ్రి ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ డేవిడ్ రాజు, డిప్యూటీ రేంజర్ పద్మావతి దేవి, ఎమ్మార్వో జి.ఏ.ఎల్.ఎస్. దేవి, ఎంపిడివో ఝాన్సీ, ఈవోపిఆర్డీ, విద్యుత్ శాఖ అధికారులు, వెటర్నరీ వైద్యులు, ఆర్డబ్ల్యు ఎస్ అధికారులు, ఫిషరీస్ శాఖ అధికారులు, ఆరోగ్య శాఖ అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





## గొల్లపాలెం - కుయ్యేరు రోడ్డు పనులు వెంటనే ప్రారంభించాలి

### జేఏసీ ఆధ్వర్యంలో ఆందోళన ర్యాలీ




ప్రజాభూమి,కాజులూరు.

కాకినాడ జిల్లా కాజులూరు మండలం గొల్లపాలెం టు కుయ్యేరు రోడ్డు వెంటనే నిర్మాణం చేపట్టాలని కాజులూరు జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు . ఈమేరకు శుక్రవారం మండల కేంద్రమైన కాజులూరులో రహదారికి సంబంధించి ఏర్పాటు చేసిన జేఏసీ ఆధ్వర్యంలో పలువురు నాయకులు రహదారి నిర్మాణపనులు ఆగిపోవడంతో సమావేశమై చర్చించారు. ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ గత పది సంవత్సరం నుండి రోడ్డు పాడైపోయి శిథిలావస్థకు చేరుకున్న రహదారి గత ప్రభుత్వం రోడ్డు నిర్మాణం చేపట్టినా పూర్తి కాలేదని మెయిన్ రోడ్ లో ఉన్న రెండు వంతెనలు పాడైపోయి ఉన్నప్పటికీ వంతెన నిర్మాణాలు చేపట్టకపోవడం వల్ల ఎప్పుడు కూలి పోతాయో అన్న భయాందోళన పరిస్థితి నెలకొందని అన్నారు. అంద్రంగి డ్రైయిన్ కి వేసిన కరకట్టు వల్ల మురుగు వచ్చేటప్పుడు కరకట్టు వరద నీరు దిగలేని కారణంగా పైన పంట పొలాలన్నీ పాడైపోతున్నాయని అన్నారు. అలాగే మండలంలో ఉన్న లింకు రోడ్లు మొత్తం శిథిలావస్థకు చేరి పాడైపోయాయని వెంటనే ఈ నిర్మాణాలు చేపట్టాలని ఈసందర్భంగా డిమాండ్ చేశారు. గత జులై 27వ తేదీన ఏపీ కౌలు రైతు సంఘం ఆధ్వర్యంలో రాస్తారోకో చేసినప్పటికీ మంత్రి సుభాష్ ఆగస్టు 5వ తేదీ నుంచి రోడ్డు పనులు ముమ్మరంగా సాగుతాయని చెప్పి నేటికీ నెల దాటి కావస్తున్న ఎక్కడ రోడ్డు పనులు మొదలు పెట్టలేదని నాయకులు ఈసందర్భంగా ఆరోపించారు .ఇప్పటివరకు ఎదురుచూసి రోడ్డు నిర్మాణం చేపట్టకపోవడంతో ఈనెల 17వ తేదీన కాజులూరు కృష్ణుడు గుడి వద్ద వంటావార్పు కార్యక్రమంతో పాటు రాస్తా రోకో చేయడం జరుగుతుందని జెఏసి నాయకులు ఈమేరకు గురువారం నిర్ణయించారని పేర్కొన్నారు .ఇప్పటికైనా ఈ ప్రభుత్వం నిర్మాణాలు చేపట్టాలని కోరారు . అనంతరం జేఏసీ నాయకులు ఆధ్వర్యంలో కాజులూరులో ప్రధాని రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు మాధవరపు నానాజీ ,మాజీ జెడ్పిటిసి యాళ్ళ సూర్య ప్రకాష్, ఏపీ కౌలు రైతుల సంఘం జిల్లా కార్యదర్శి వళ్ళు రాజబాబు, కదలి రాంపండు ,సలాది నానాజీ , దంగేటి అరుణ కుమార్ ,పైడికొండల వీరభద్రరావు, మాజీ ఎంపిటిసి మాత నూకారావు ,యాళ్ళ నరసింహమూర్తి ,షాజహాన్ , తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్ర స్థాయి ఆర్చరీ పోటీలకు శీల విద్యార్థుల ఎంపిక











ప్రజాభూమి,కాజులూరు.

రాష్ట్ర స్థాయి ఆర్చరీ పోటిలకు శీల జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన నలుగురు విద్యార్థులు ఎంపికయ్యారు. ఈమేరకు విషయాన్ని హైస్కూల్ , ప్రధాన ఉపాధ్యాయులు ఎన్ ఎల్ ఎన్ మూర్తి,పిఇటి ఎన్ విఆర్ మూర్తి తెలిపారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జిల్లా ఆర్చరి క్రీడలో ఎంపికలు స్పోర్ట్స్ అథారిటీ కాకినాడ నందు గురువారం నిర్వహించారు. ఈపోటిల్లో శీల హైస్కూల్కు చెందిన 12 విద్యార్థులు పాల్గొనగా ఎంపికలలో శీల విద్యార్థులు విశేష ప్రతిభను కనబరచి అండర్ 17 బాలుర విభాగంలో కాకి పవన్ వెంకట బాలాజీ,అండర్ 17 బాలికల విభాగంలో బండారు హారిక,అండర్ 14 బాలుర విభాగంలో కునపురెడ్డి మధువీర్ గోచరన్, అండర్ 14 బాలికల విభాగంలో సకిలే కీర్తన, మొత్తం నాలుగురు విద్యార్థులు రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు ఎన్ ఎల్ ఎన్ మూర్తి పేర్కొన్నారు. దీంతో తమ ప్రతిభను కనబరిచి ఎంపికైన విద్యార్థులను, ఫీజికల్ డైరెక్టర్ టి ఎన్ వి ఆర్ మూర్తి ని ప్రధానోపాధ్యాయులు, ఎస్ యమ్ సి చైర్మన్ యమ్ దుర్గా శ్రీ, ఉపాధ్యాయ బృందం, గ్రామ పెద్దలు ఈసందర్భంగా అభినందించారు.

## కూటమి హయంలో పల్లెల్లో అభివృద్ధి పరుగులు

**రావులపాలెం అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం.**

**రూ.1.42 కోట్ల నిధులతో నిర్మించిన సీసీ రహదారులు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు, అదనపు తరగతి గదులను ప్రారంభించిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.**






ప్రజాభూమి కొత్తపేట ప్రతినిధి.

రావులపాలెం – కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో అభివృద్ధి పరుగులు పెడుతుందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలే ఇందుకు నిదర్శనమని ఆయన వ్యాఖ్యానించారు. జగన్ హయంలో పల్లెల్లో కనీస అవసరాలైన రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం కూడా జరగలేదన్నారు. శుక్రవారం రావులపాలెం మండలంలోని పలు గ్రామాల్లో రావులపాలెం, రావులపాడు, లక్ష్మీ పోలవరం గ్రామాల్లో ఆయన నూతనంగా నిర్మించిన పలు సీసీ రహదారులు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు, అదనపు తరగతి గదులు తదితర అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. రావులపాలెం పంచాయతీ ఏరియాలో విక్టరీ రెస్టారెంట్ వరకు గ్రామపంచాయతీ 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.10లక్షలతో నిర్మించిన అండర్ గ్రౌండ్ డ్రైన్, సీసీ రహదారిని ప్రారంభించారు. రావులపాలెంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో బాగంగా రూ.40 లక్షల నిధులతో ఆర్ అండ్ బి రోడ్డు నుంచి కొవ్వూరి వేణుగోపాలరెడ్డి ఇంటి వరకు, రాఘవేంద్ర ఆసుపత్రి రహదారితో పాటు, శ్రీరామ్ ఫిజియోథెరపీ ఆసుపత్రి రోడ్డు, ఆర్ అండ్ బి రోడ్డు నుంచి ఉల్లిపాయల షాపు వీధి వరకు నిర్మించిన పలు సీసీ రోడ్లను ఆయన ప్రారంభించారు. రావులపాలెం పంచాయతీ షాపింగ్ కాంప్లెక్స్ నుంచి విజయ సప్లై కంపెనీ వరకు గ్రామపంచాయతీ 15 ఆర్థిక సంఘం నిధులు రూ.12.70 లక్షలతో నిర్మించిన సిసి రహదారి, అండర్ గ్రౌండ్ డ్రైనేజీలను ప్రారంభించారు. గ్రామపంచాయతీ 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.9 లక్షలతో నిమ్మకాయల వారి వీధి నుంచి రవి కిరణ్ ఆసుపత్రి ప్రక్క వీధి వరకు నిర్మించిన సిసి రోడ్డు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీలను ప్రారంభించారు. గ్రామ పంచాయతీ 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.11.70 లక్షలతో జక్కంపూడి వారి వీధి నందు నిర్మించిన సిసి రహదారి అండర్ గ్రౌండ్ డ్రైనేజీలను ఆయన ప్రారంభించారు. రావులపాడు జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో రూ.18.49 లక్షలతో నిర్మించిన అదనపు తరగతి గదులను ప్రారంభించారు. రావులపాడులో రూ. 3 లక్షలతో రెనోవేషన్ చేసిన ప్రధాన కాలువపై కాలిబాట వంతెనను ఆయన ప్రారంభించారు. లక్ష్మీ పోలవరం గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో రూ.37 లక్షలతో బండారు సత్యానందరావు కాలనీ, చిర్ల జగ్గిరెడ్డి కాలనీ నందు నిర్మించిన సిసి రోడ్లు అండర్ గ్రౌండ్ డ్రైనేజీలను ఆయన ప్రారంభించారు. రావులపాడు జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో ఆకుల రామకృష్ణ, కె వి సత్యనారాయణ రెడ్డి, గుత్తుల రాంబాబు, పాలూరి సత్యానందం, కొప్పిశెట్టి ప్రసాద్, అంబటి కిషోర్, కొవ్వూరి అచ్చిరెడ్డి, సర్పంచ్ లు, ఎంపీటీసీలు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజాసమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

### ప్రజా దర్బార్ కార్యక్రమంలో బండారు సత్యానందరావు.



ప్రజాభూమి కొత్తపేట ప్రతినిధి.

రావులపాలెం – ప్రజల నుంచి అందే వినతులు, ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించడానికి కృషి చేయాలని అధికారులను ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఆదేశించారు. ప్రజల ఆశలకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని ఎమ్మెల్యే వ్యాఖ్యానించారు. వారి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళు న్నామన్నారు. శుక్రవారం రావులపాలెం క్యాంపు కార్యాలయంలో జరిగిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో ఆయన పాల్గొని, ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. సమస్యల పరిష్కారానికై అధికారులతో మాట్లాడి త్వరగా పరిష్కరించాలన్నారు.

## మంత్రి లోకేష్ కృషి అభినందనీయం

### :రాష్ట్ర నాటక ఆకాడమీ డైరెక్టర్ పెంకి అన్నపూర్ణ



ప్రజాభూమి,రామచంద్రపురం

నేపాల్ లో ఆపదలో ఉన్న తెలుగు ప్రజలకు అండగా నిలవడంలో మంత్రి నారా లోకేష్ కీలక పాత్ర పోషించారని, కార్మిక శాఖ్య మంత్రి వాశంశెట్టి సుబాష్ , రాష్ట్ర నాటక ఆకాడమీ డైరెక్టర్ పెంకి అన్నపూర్ణ సాంబశివరావు అన్నారు. ఈమేరకు వీరు శుక్రవారం స్థానిక విలేకరులతో మాట్లాడారు. అనంతపురంలో స్త్రీ శక్తి కార్యక్రమాన్ని సైతం రద్దు చేసుకొని తెలుగు ప్రజ రాష్ట్రానికి తీసు కొచ్చేందుకు లోకిష్ కృషి అమోఘమని ఈసందర్భంగా కొని యాడరు.

## రమణయ్యపేట జె.అన్నవరం ఆర్ అండ్ బి రహదారి నిర్మిస్తారా.... నిర్మించరా

### నడి రోడ్డును నిర్మించాలంటూ నడిరోడ్డుపై రాస్తారోకో వంటావార్పు




ప్రజాభూమి ప్రతినిధి ఏలేశ్వరం

ప్రత్తిపాడు నియోజకవర్గం అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం పరిధిలోని ఏలేశ్వరం మండలంలో గల రమణయ్యపేట నుండి గౌంటివానిపాలెం జె. అన్నవరం వరకు గల 11 కిలోమీటర్ల ఏజెన్సీ గిరిజన గ్రామాలు అన్నింటికీ ఏలేశ్వరం చేర్చే ఏకైక ఆర్ అండ్ బి రహదారి ని వైయస్సార్ ప్రభుత్వం తోపాటు నూతనంగా వచ్చిన కూటమి ప్రభుత్వం కూడా నిర్లక్ష్య వైఖరితో వ్యవహరించడంతో ఆదివాసి గిరిజన సంఘం నాయకులు లోదొడ్డి సర్పంచ్ లోత రామారావు ఆధ్వర్యంలో ఈ ఆర్ అండ్ బి రహదారిపై వంటావార్పు కార్యక్రమాన్ని శుక్రవారం సుమారు 200 మంది పైగా గిరిజన యువతతో చేపట్టారు. ఈ ఆర్ అండ్ బి రహదారి పూర్తిగా చిద్రం అయిపోయి, పెద్ద పెద్ద గోతులతో నిండిపోయి నరకానికి ద్వారములా తయారై, సుమారు దశాబ్ద కాలం గడిచినప్పటికీ, ఈ రోడ్డు పునర్ నిర్మాణం చేపట్టకపోవడంతో అనేక మంది సామాజిక బాధ్యతతో ధర్నాలు రాస్తారోకోలు చేసినప్పటికీ ఉపయోగం ఉండకపోవడం శోచనీయమని లోతా రామారావు ఆవేదన వ్యక్తం చేశారు. దీనితో ఆదివాసి గిరిజన సంఘం నాయకులు లోదొడ్డి సర్పంచ్ లోతా రామారావు, ఎస్. ఎఫ్ ఐ, సిపిఎం ఆధ్వర్యంలో, అడ్డతీగల మండలం, గౌంటువానీ పాలెం గ్రామం వద్ద, రోడ్డుపై టెంట్ వేసి, వంట వార్పు కార్యక్రమం చేపట్టి రోడ్డుపై నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఏలేశ్వరం నుండి జే. అన్నవరం మధ్య రహదారి ఎన్నో ఏళ్ల నుండి అధ్వానంగా ఉండడం వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారంటూవారు అగ్రహం వ్యక్తం చేశారు.

ఏలేశ్వరం మండలం పరిధిలో గల రమణయ్యపేట గిరిజన ప్రాంతం నుండి జే. అన్నవరం వరకు గల 11 కిలోమీటర్ల ఆర్ అండ్ బి శాఖకు చెందిన రహదారి నిర్మాణానికి, ఎన్నో ఏళ్ల నుండి గిరిజనులు పడుతున్నక కష్టాలు కష్టాలు గాని మిగిలిపోయాయి అని వారు ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు.

ఎన్నికలలో ఓట్ల కోసం వచ్చిన ప్రతి రాజకీయ నాయకుడిని గిరిజనులు నిలదీయడం, రోడ్డు పునర్నిర్మాణం చేస్తామని నాయకులు హామీ ఇవ్వడం తప్ప, నిర్మించే నాథుడు లేడు అంటూ వారు తీవ్రంగా విమర్శించారు. అల్లూరి సీతారామరాజు జిల్లాకు చెందిన రంపచోడవరం నియోజకవర్గం పరిధిలోని అడ్డతీగల, రాజవొమ్మంగి , వై రామవరం , కొయ్యూరు కేడీపేట మండలాల గిరిజన గ్రామాలకు ఇదే ప్రధాన రహదారిగా ఉన్న ఈ రోడ్డు పెద్దపెద్ద గుంతలు పడి, పూర్తిగా చిద్రమయిపోయి ఉండడంతో, ఆటోలో ప్రయాణిస్తున్న గర్భిణీ స్త్రీలు డెలివరీ అయిన సందర్భాలెన్నో ఉన్నాయన్నారు. ఎన్నికల ముందు రమణయ్యపేట నుండి జె. అన్నవరం వరకు గల రోడ్డు ను నిర్మిస్తానని, చెప్పిన హామీలు గుర్తుంచుకొని ప్రత్తిపాడు రంపచోడవరం ఎమ్మెల్యేలు జ్ఞాపకం చేసుకోవాలని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు. ఇప్పటికైనా పాలకులు తామ ప్రజలకు ఇచ్చిన హామీలను గుద్దెరిగి నెరవేర్చాలని గిరిజన ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారని తెలిపారు. ఇది ఇలా ఉండగా శుక్రవారం ఏలేరు జలాశయం లో పది లక్షల చేప పిల్లలను విడుదల చేసేందుకు వచ్చిన ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభలు స్థానిక విలేకరులు రమణయ్యపేట జే అన్నవరం మధ్య ఉన్న 11 కిలోమీటర్ల ఆర్ అండ్ బి రహదారి నిర్మాణం పై ప్రశ్నించగా ప్రస్తుతం ఉన్న కాంట్రాక్టర్ కి రహదారుల పనుల నిర్మాణం కోసం ఇటీవల ఐదు కోట్ల రూపాయలు మంజూరు చేసి ఇచ్చామని అయినా ఆ పనిని పూర్తి చేయకుండా తచ్చర్యం చేస్తున్న నేపథ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి ఫిర్యాదు చేయగా ఆర్ అండ్ బి శాఖ ఈఎన్ సి కాంట్రాక్టర్ కి 15 రోజుల్లోగా పనిని పూర్తి చేయకపోతే ఆయన్ని బ్లాక్ లిస్టులో పెట్టి మరోసారి ఆ రహదారికి టెండర్లు పిలిచి మరో వ్యక్తితో ఈ రహదారి నిర్మాణం చేపట్టడం జరుగుతుందని నోటీసులు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ 15 రోజుల్లో ఆ కాంట్రాక్టర్ పనులు చేపట్టకపోతే వెనువెంటనే ఈ రహదారి నిర్మాణానికి టెండర్లు పిలిచి వేగంగా పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటున్నట్లు ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ వివరణ ఇచ్చారు.




Printed and Published and owned by A.RAMAMOHANREDDY, Printed at Mohaneeswar Publications, H.No. 12/3/135, 5TH CROSS, SAINAGAR, ANANTAPURAMU-515001, Andhra Pradesh.and Published from H.No. 12/3/135, 5TH CROSS, SAINAGAR, ANANTAPURAMU-515001, Andhra Pradesh. Editor : K.PURUSHOTHAMA KUMAR.RNI NO:APTEL/2023/90641, Cell :9110780469/ 9502116677